సాహిత్య గత నాటి రోజుల్లో వెలుగు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ : fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 204 పేజీలు : 10+4 వెల : 6.50



రెండు రోజుల్లో నన్ను అరెస్టు చేస్తారు: ట్రంప్ 5లో

మైనంపల్లి స్థానంలో మరో అభ్యర్థికోసం అన్వేషణ 7లో


## జాబిల్లి దక్షిణ ధ్రువాన్ని చంద్రయాన్ ముద్దాడే వేళ..

## సాయంత్రం 6.04 గంటలకు ముహూర్తం

**అగ్ర దేశాలకు సాధ్యం కాని అద్భుతం..**

సక్సెస్ సాధిస్తే అమెరికా, రష్యా, చైనా తర్వాత మనమే

**ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్న నాసా, ఈసా, ప్రపంచ అంతరిక్ష పరిశోధన సంస్థలు**



# అదిగదిగదిగో.. మన చందమామ!

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 22 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో అగ్రరాజ్యాలకు ధీటుగా భారత శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 పరిశోధనలకు శ్రీకారంచుట్టే సమయం వచ్చేసింది. ఇప్పటికి ఎవరూ టచ్ చేయని జాబిల్లి దక్షిణ ధ్రువంపై భారత శాస్త్ర వేత్తలు ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం బుధవారం సాయంత్రం 6.04 గంటలకు సాఫ్ట్ ల్యాండింగ్ కానుంది. ఈ క్షణంకోసం 140 కోట్ల మంది భారతీయులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రపంచం లోని నాసా, ఈసా వంటి కొమ్ములు తిరిగిన అంతరిక్ష పరిశోధన సంస్థలు కూడా ఇటువైపు దృష్టి మళ్లించాయి. ఇటీవలే రష్యా ప్రయోగించిన లూనా-25 ఉపగ్రహం చంద్రునిపై కుప్పకూలడంతో

≫2



## ఎన్నికల సంఘం నేషనల్ ఐకాన్‌గా టెండూల్కర్

### ఓటింగ్‌పై అవగాహనకు ప్రచారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను ఎన్నికల సంఘం నేషనల్ ఐకాన్‌గా నియమించింది. ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం పెంచే దిశగా సచిన్ టెండూల్కర్ అవగాహన కల్పిస్తారని, ఎన్నికల ప్రక్రియపై సచిన్ సమగ్ర అవ గాహన కల్పిస్తారని ఎన్నికల సంఘంప్ర కటించింది. ఇందుకు సంబంధించి ఎన్ని కల సంఘం, టెండూల్కర్‌లమధ్య అవగా హన ఏర్పడింది. మూడేళ్ల పాటు ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. ఓట ర్లలో చైతన్యం, అవగాహన పెంచేందుకు వీలుగా సచిన్‌కృషిచేస్తారని ఎన్నికల సంఘం ప్రకటించింది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్ల

≫2



## 'గులాబీ'లో భగ్గుమన్న 'అసమ్మతి'

### కార్యకర్తల ముందు కన్నీటి పర్యంతమైన రాజయ్య

### కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న రేఖా నాయక్

### బిఆర్‌ఎస్‌కు తుమ్మల టాటా?, ఖమ్మంలో అనుచరులతో భేటీ

### బిఆర్‌ఎస్ అసంతృప్తులతో టచ్‌లో ఉన్న కాంగ్రెస్, బిజెపి అగ్రనేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు22:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం ముందస్తుగానే టిక్కెట్లు ఖరారు చేసిన బిఆర్‌ఎస్‌కు అసంతృప్తులు తప్పడం లేదు. అసమ్మతి సెగలు భగ్గుమంటున్నాయి. ఈసారి టిక్కెట్లు కోల్పోయిన సిట్టింగ్ ఎమ్మెల్యేలు కొందరు తీవ్ర మనస్థాపానికి గురై ఆందోళనలు వ్యక్తం చేస్తుండగా, కొందరు మాత్రం సిఎం కెసిఆర్ ఆదేశాలను పాటిస్తామని ఆందోళనలు విరమించుకున్నారు. సిట్టింగ్‌ల స్థానంలో సీనియర్ నేతలు ఈసారి తమకు టిక్కెట్లు వస్తాయని ఆశపడ్డారు. వారికి దక్కలేదు. దీంతో వారు కూడా నిరాశకు గురై ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకుని కాంగ్రెస్ లేదా బిజెపి వైపు వెళ్లేందుకు పావులు కదుపుతున్నారు. కాగా, ఈసారి అత్యధిక శాతం టిక్కెట్లు సిట్టింగ్‌లకే ఇవ్వడంతో వారి అనుచరులు సంబురాలు చేసుకుంటున్నా, అందులో కొందరి అభ్యర్థిత్వాలు బలంగా లేవని, వారిపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత ఉందని ఈ సమస్యను తీర్చేది ఎలా అని ప్రశ్నలు వస్తున్నాయి. టిక్కెట్ కోల్పోయిన సిట్టింగ్‌లను, టిక్కెట్లు ఆశించి భంగపడ్డ సీనియర్ నేతల అలకలను చల్లార్చేందుకు బిఆర్‌ఎస్ అధిష్ఠానం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ట్రబుల్ షూటర్‌గా పేరు ఉన్న హరీశ్‌రావుతో పాటు త్రిసభ్య కమిటీని నియమించి అలకబూనిన నేతలను బుజ్జగించే పనిలో అధిష్టానం పడింది. మరోవైపు విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కూడా తన వంతుగా అలకబూనిన నేతలకు ఫోన్లు చేసి బుజ్జగిస్తున్నారు. ట్విట్టర్ ద్వారా వారికి హామీలు ఇస్తున్నారు. కానీ, బిఆర్‌ఎస్‌లో టిక్కెట్లు రానీ కొందరు నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కన్నీటి పర్యంతమయ్యారు. ప్రజల్లో ఉండటమే తనకిష్టమంటూ బోరున విలపించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఘన్‌పూర్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు టిక్కెట్ నిరాకరించి... అభ్యర్థిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి బిఆర్‌ఎస్ అవకాశం కల్పించింది. సోమవారం హైదరాబాద్‌లో ఉన్న రాజయ్య నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. వచ్చీ రాగానే కార్యకర్తలను చూసి రాజయ్య భావోద్వేగానికి గురైయ్యారు. తమ నేత భావోద్వేగాన్ని చూసి ఆయన అనుచరులు సైతం పలువురు కంట తడిపెట్టారు. ఇప్పుడున్న స్థాయికి తగ్గకుండా తనకు మంచి అవకాశం కల్పిస్తానని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని రాజయ్య తెలిపారు. అధినాయకుడు మాటే శిరోధార్యమని కెసిఆర్ నాయకత్వంలో సైనికుల్లాగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇంకా కొన్ని పనులున్నాయని అవి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అక్టోబర్ 16న జరిగే సింహగర్జనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం రోజున సిఎం కెసిఆర్ ప్రకటించిన బిఆర్‌ఎస్ అభ్యర్థుల జాబితాలో తనకు చోటు దక్కకపోవటంపై నిరాశకు గురైన ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ మేరకు పార్టీ మారాలని

≫2



## 'బ్రిక్స్' సమావేశాలకు ప్రధాని మోడీ

**జోహాన్స్‌బర్గ్, ఆగస్టు 22:** దక్షిణాదిప్రపంచం సమస్యలను చర్చించుకుని పరిష్కరించుకునేందుకు బ్రిక్స్ అనువైన వేదిక అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఐదుదేశాల సమ్మిళిత కూటమి బ్రిక్స్ 15వ సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రధాని దక్షిణాఫ్రికాలోని జోహాన్స్ బర్గ్‌కు చేరుకున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు 2019 నుంచి ఏకైక కూటమిగా పని చేస్తున్నాయి. భవిష్యత్తులో పరస్పర సహకారంకు అనువైన రంగాలను కూడా గుర్తించడంతోపాటు సంస్థాగత అభివృద్ధిపైనా సమీక్షించుకునేందుకు ఈసమావేశం దోహదంచేస్తుందన్నారు. దక్షిణాది ప్రపంచం ఎదుర్కొంటున్న మొత్తం

≫2

## కాంగ్రెస్ టికెట్ కోసం బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే రేఖానాయక్ దరఖాస్తు

**హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** భారత రాష్ట్రసమితికి చెందిన ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ఆ పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. గాంధీభవన్‌లో రేఖానాయక్ పిఏ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని దరఖాస్తు అందజేశారు. సోమవారం బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ ఆ పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటించారు. ఖానాపూర్ టికెట్‌ను భూక్యా జాన్సన్ కు బిఆర్‌ఎస్ టికెట్ కేటాయించింది. ఈ సందర్భంగా రేఖానాయక్ భర్త టిజివో జిల్లా అధ్యక్షుడు అజ్మీరా శ్యాంనాయక్ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. త్వరలో రేఖానాయక్ కూడా హస్తం పార్టీలో చేరే అవకాశం వుంది. నియోజకవర్గ ప్రజలు తనతో వున్నారని రేఖానాయక్ మీడియాతో ఖానాపూర్‌లో మాట్లాడుతూ అన్నారు. తన జీవితం ప్రజలకు అంకితం చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని ఆమె తెలిపారు. ఎవరు మోసం చేసినా భగవంతుడు మోసం చేయడనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. ఖానాపూర్ నుంచి పోటీలో వుంటానని ఆమె తెలిపారు.

## సెప్టెంబర్ మొదటి వారంలో కాంగ్రెస్ జాబితా

### గెలుపు గుర్రాల కోసం అన్వేషణ.. జోరుగా సాగుతున్న దరఖాస్తులు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణలో మూడు కోట్ల ఆరు లక్షల మంది ఓటర్లు ఉన్నారని ఎన్నికల సంఘం ప్రకటించడం మరోవైపు అధికార పార్టీ బిఆర్‌ఎస్ 115 అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయడంతో శాసనసభ ఎన్నికల వేడి తెలంగాణలో మరింత వేగంగా రాజుకొంది. కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాల ప్రకటనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నది.సెప్టెంబర్ మొదటి వారంలో కాంగ్రెస్ తన జాబితాను ఖరారు చేసి విడుదల చేసే అవకాశం వుంది. బిఆర్‌ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ప్రకటించడంతో వారిపై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీ గెలుపుకు దోహదపడుతుందని టిపిసిసి అంచనా వేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలను కునే ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నది. ఈనెల 25 వరకు ఔత్సాహిక అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనేందుకు గడవు విధించారు. ఇప్పటికే 250కు పైగా దరఖాస్తులు వచ్చాయి. బిఆర్‌ఎస్‌లో టికెట్లు రాని వారు కూడా గాంధీ భవన్ మెట్లు ఎక్కి దరఖాస్తు చేసుకుంటున్నారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే రేఖా నాయక్ భర్త కాంగ్రెస్‌లో చేరినారు. ఆమె పిఎ మంగళవారం దరఖాస్తు చేసి టికెట్టుకావాలని కాంగ్రెస్ అధిష్ఠానంను కోరింది. ఇలా దరఖాస్తు చేసుకున్న వారిలో గెలుపొందే వారిని నిర్ణయించి నియోజకవర్గాల వారిగా జాబితాను రూపొందిస్తారు. అధికార పార్టీ అభ్యర్థులకు దీటుగా అభ్యర్థులను ఎంపిక చేయడానికి ఆ జాబితాను కేరళకు చెందిన కరుణాకరణ్ నేతృత్వంలోని స్క్రీనింగ్ కమిటీ నివేదించాల్సి వుంటుంది. వారు కూడా మెరుగైన అభ్యర్థుల జాబితాను కేంద్ర ఎన్నికల కమిటీకి పంపుతారు అందులో ఏదైనా సమస్యలు వుంటే సిడబ్ల్యుసికి నివేదిస్తారు. అధిష్టానం నిర్ణయం మేరకు జాబితాను ప్రకటిస్తారు. ఓటమి భయంతో కెసిఆర్ రెండు చోట్ల పోటీ చేస్తున్నారని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలని పిసిసి భావిస్తున్నది. మైనార్టీ నాయకుడిపై కెసిఆర్ పోటీ కూడా వివాదాస్త్రంగా మలుచుకోవాలని కాంగ్రెస్ చూస్తున్నది. ఐతే మెజార్టీ ఓటరు మనోభావాలు కూడా సున్నితంగావుంటాయని దీనిపై కాంగ్రెస్ క్షేత్రస్థాయి కార్యకర్తల్లో భిన్న స్వరాలు

≫2

## 'మిత్రధర్మం' పాటించని కెసిఆర్



హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో తమ్మినేని, కూనంనేని, చాడా తదితరులు

### కమ్యూనిస్టులు లేకుంటే మునుగోడులో గెలిచేవారా?

### కామ్రేడ్ల సత్తా చూపిస్తాం

### సిపిఐ, సిపిఎం కలిసే పోటీ: తమ్మినేని, కూనంనేని

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసే పోటీ చేస్తాయని ఆ పార్టీల నేతలు స్పష్టం చేశారు. భారత్ రాష్ట్ర సమితి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి మిత్రధర్మం పాటించలేదని.. కమ్యూనిస్టులు లేకపోతే మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచేవారా? అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రశ్నించారు. బీఆర్‌ఎస్‌తో పొత్తు చెడిపోవడంపై తాము వ్యక్తిగతంగా మాట్లాడబోమని.. కానీ విధానపరంగా సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేయబోయే 115 మంది బీఆర్‌ఎస్ అభ్యర్థుల లిస్టును ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సోమవార ప్రకటించిన నేపథ్యంలో సీపీఐ, సీపీఎంతో పొత్తులేదని స్పష్టమైన నేపథ్యంలో సీపీఐ, సీపీఎం ముఖ్య నాయకులు సోమవారం సమావేశమయ్యారు. సీపీఐ, సీపీఎం రాష్ట్ర నాయకులు సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. సీపీఎం తరఫున రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, చెరుపల్లి సీతారాములు, జాన్ వెస్లీ, పోతినేని సుదర్శన్ పాల్గొనగా.. సీపీఐ నుంచి రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ, పల్లావెంకట్‌రెడ్డి, తక్కళ్లపలి రవీందర్‌రావు తదితరుల పాల్గొన్నారు. అనంతరం ఇరు పార్టీల నేతలు మీడియాతో మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికలో మద్దతు ఇవ్వాలని సీఎం కేసీఆర్ తమను కోరారని కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం తెలిపారు. బీజేపీ దూకుడును నిలువరించాలన్నదే అప్పటి తమ విధానమని.. ప్రత్యేక పరిస్థితుల్లో తాము బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇచ్చామని తమ్మినేని తెలిపారు. ఆ సందర్భంగా జరిగిన ఎన్నికల

≫2



మంటల్లో దగ్ధమవుతున్న బస్సు

## బస్సుకు మంటలు

### మర్కుక్‌లో బైక్‌ను ఢీకొన్న బస్సు ఒకరు మృతి

2లో

## గ్యాంగ్ రేప్ ఘటనపై తీవ్రస్థాయి నిరసనలు

### 48 గంటల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని సిఎస్, డిజిపికి గవర్నర్ ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు22:** హైదరాబాద్ మీర్‌పేట్‌లోని మైనర్ బాలికపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటనపై గవర్నర్ తమిళిసై సౌందరాజన్ ఆరా తీశారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తమిళిసై.. 48 గంటల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డిజిపి,రాచకొండ పోలీస్ కమిషనర్ సీపీ చౌహాన్‌కు గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా శాఖ ప్రతినిదులు తక్షణమే బాధితురాలి నివాసానికి వెళ్లి ఆమె కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు

≫2

## 'కోనేరు'లో వాడిన 'కమలం'!

### కారెక్కిన 'చిన్ని'.. బిజెపికి గుడ్‌బై

### అదేదారిలో మరికొందరు 'గులాబీ' తీర్థం



**కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెక్కలు రాలిన పక్షిలా కమలం పార్టీ తయారైంది. అమిత్‌షా రాకముందు జిల్లా బీజేపీ అధ్యక్షుడు పార్టీ మార్పు బీజేపీ పార్టీ సంస్థాగతంగా బలం లేకున్నా నాయకుల్లో మాత్రం వర్గపోరు ఉండటంతోనే ఆయన పార్టీ మారినట్లు తెలుస్తోంది. త్వరలోనే జిల్లాలో మరికొందరు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. నాయకుల వర్గ పోరుతో వారి కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అమీత్‌షా సభకు ముందు బీజేపీకి షాక్ తగిలింది. ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అలియాస్ చిన్ని తన పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితలను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. తన తండ్రి దివంగత కోనేరు నాగేశ్వరరావు సుధీర్ఘకాలం ఎమ్మెల్యేగా టీడీపీ తరపున సేవలు అందించారని అన్నారు. అయితే కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం కృషి చేయాలని చిన్నిని సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితలు కోరినట్లు తెలుస్తోంది.

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నన్ను ఆకర్షితుడిని చేశాయి... అందుకే బీఆర్‌ఎస్‌లో చేరనున్నట్లు కోనేరు సత్యనారాయణ (చిన్ని) స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత నెల రోజులుగా బీజేపీ పార్టీలో తనకు గౌరవం దక్కడం లేదని, జిల్లా అధ్యక్షుడిగా ఉన్నా కానీ తనను లెక్క చేయడం లేదని, అందుకే తీవ్ర మనస్థాపానికి గురై పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. కలలు కన్న తెలంగాణ కోసం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని, తెలంగాణలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కేసీఆర్ మళ్లీ రావాలని అన్నారు. ఓట్లు విడిపోతే

≫2



మంగళవారం రాజస్థాన్‌లోని చిత్తోడ్‌ఘర్ సైనిక స్కూలు వద్ద గౌరవ వందనం స్వీకరిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ‘మిత్రధర్మం’ పాటించని కెసిఆర్

>> బహిరంగ సభలో ఇకముందు కూడా కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేస్తామని సీఎం కేసీఆరే చెప్పారని గుర్తు చేశారు. ఆ తరువాత జరిగిన చర్చల సందర్భంగా ఇండియా కూటమికి కమ్యూనిస్టు పార్టీలు మద్దతు ఇస్తున్నాయని.. తాము ఇండియా కూటమికీ, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమికి సమాన దూరంలో ఉంటామని బీఆర్ఎస్ తరఫున చర్చలకు వచ్చిన ప్రతినిధులు చెప్పారని తమ్మినేని గుర్తు చేశారు. అయితే తాము ఖరాఖండిగా జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలోనే కొనసాగుతామని స్పష్టంచేసినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు తమకు ఒక ఎమ్మెల్యే, రెండు ఎమ్మెల్సీ ఇస్తామని చెప్పారని కానీ వాటి గురించి మాట్లాడలేదని తెలిపారు. తాము ఎప్పుడు కూడా రాజకీయ పరంగానే వ్యవహరిస్తాము తప్ప వ్యక్తిగతంగా వ్యవహరించబోమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బీజేపీకి వ్యతిరేకంగా ప్రస్తుతం వరకు కొనసాగుతుందని తాము భావిస్తున్నామని.. అది అలాగే కొనసాగించాలని సూచించారు. అయితే బీజేపీకి వ్యతిరేకంగా ఉండకుండా ఉంటే అతి ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందో సీఎం కేసీఆర్‌కు బాగా తెలుసునని తమ్మినేని అన్నారు. ప్రస్తుతం కేసీఆర్ ఏకపక్షంగా 115 సీట్లకు అభ్యర్థులను ప్రకటించడం అంటే అది సీట్ల సర్దుబాటు సమస్య కాదని.. ఇందులో కేసీఆర్ వైఖరి, బీఆర్ఎస్ వైఖరేంటో స్పష్టం చేయాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసి పోటీ చేస్తాయని స్పష్టం చేశారు. ఎవరితో కలవాలనేది తరువాత నిర్ణయిస్తామని.. తమతో కలిసివచ్చే వారితో పనిచేస్తామన్నారు. కమ్యూనిస్టులు అంటే ఏమిటో.. కమ్యూనిస్టుల సత్తా ఏమిటో తెలియజేస్తామన్నారు. బీఆర్ఎస్‌కు బీజేపీతో ఎక్కడో మిత్రత్వం ఏర్పడిందని.. బీజేపీకి దగ్గరైతే ఏమీ జరుగుతుందో తెలుస్తుందన్నారు. కేసీఆర్ మిత్రధర్మం పాటించలేదని మండిపడ్డారు. రేపు తమ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉన్నదని.. 27న మరోసారి సీపీఐ, సీపీఎం పార్టీలు సమావేశమై నిర్ణయం తీసుకుంటాయని కూనంనేని సాంబశివరావు తెలిపారు.

# గ్యాంగ్ రేప్ ఘటనపై తీవ్రస్థాయి నిరసనలు

>> అందించాలని గవర్నర్ సూచించారు. ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను ప్రభుత్వం తక్షణమే కఠినంగా శిక్షించాలంటూ కాంగ్రెస్,బిజెపి శ్రేణులు మీర్‌పేట్ వద్ద ఆందోళనకు దిగాయి. పోలీసులు వారిని అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. గంజాయి,మత్తు పదార్థాల విక్రయాలు,ఆకతాయిల ఆగడాల గురించి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. కీచకులకు ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అదిగదిగదిగో.. మన చందమామ!

>> ఆ ప్రభావం మన చంద్రయాన్-3పై ఉంటుందేమో అని కొందరు సందేహం వ్యక్తం చేస్తున్నప్పటికీ ఇస్రో శాస్త్రవేత్తలు మాత్రం ధీమాగా ఉన్నారు. జూలై 14న శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌విఎం-3 ఎం-4 రాకెట్ ద్వారా ప్రయోగించిన చంద్రయాన్-3 నలభై రోజుల సుదీర్ఘ ప్రయాణంలో ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా గమ్యానికి చేరుకుంది. ప్రస్తుతం చంద్రునిపై దగ్గరగా 25 కిలోమీటర్ల దూరం, దూరంగా 134 కిలోమీటర్ల కక్ష్యలో చంద్రయాన్-3 పరిభ్రమిస్తోంది. బుధవారం సాయంత్రం 6.04 గంటలకు చంద్రునికి దగ్గరగా వచ్చిన సమయాన ఎలాంటి కుదుపులు లేకుండా అత్యంత తక్కువ వేగంతో ఈ ఉపగ్రహం చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ కావాల్సి ఉంది. ఇందుకోసం శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 నిర్మాణంలోని పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. గతంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సాఫ్ట్‌ల్యాండింగ్ జరిగేటప్పుడు మార్పులకు శ్రీకారంచుట్టారు. చంద్ర పరిశోధనలు ప్రపంచ శాస్త్రవేత్తలకు కొత్త కాకపోయినా దక్షిణ ధ్రువంపై పరిశోధనలు మన చంద్రయాన్-3తోనే ప్రారంభమైతే ఇది ఒక గొప్ప చరిత్రగా నిలిచిపోనుంది. రష్యా, అమెరికా, చైనా దేశాల తర్వాత చంద్రునిపై పరిశోధనలు చేస్తున్న నాలుగో దేశంగా భారత అవతరించనుంది. చంద్ర పరిశోధనలు భారత్‌కు కూడా కొత్త కాదు. ఇప్పటికి ప్రయోగించిన రెండు చంద్రయాన్‌లు కూడా పూర్తిగా విఫలం కాలేదు. మొదటి ప్రయోగం విజయవంతమై కొంత కాలం తర్వాత మాత్రమే భూకేంద్రాలకు సంబంధాలు తెగిపోయాయి. రెండో ప్రయోగంలో సాఫ్ట్ ల్యాండింగ్ విఫలమైనప్పటికీ అప్పట్లో ప్రయోగించిన ఆర్బిటర్ ఇప్పటికీ పరిశోధనలు చేస్తూనే ఉంది. చంద్రయాన్-2లో ఆర్బిటర్ చంద్రునికి 100 కిలోమీటర్ల కక్ష్యలో తిరుగుతూ గత నాలుగేళ్లుగా తాను తీసిన ఛాయాచిత్రాలను భూ కేంద్రాలకు పంపిస్తోంది. అప్పట్లో ఎనిమిది పేలోడ్స్‌తో కూడిన ఈ ఆర్బిటర్ ఒక సంవత్సరం పాటు పనిచేస్తుందని శాస్త్రవేత్తలు భావించినా అంతకుమించి ఏడున్నర సంవత్సరాల పాటు అది సేవలు అందించే దిశగా పనిచేస్తోంది. ఇటీవల ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోయిన చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్ ఆ సమీప కక్ష్యకు వెళ్లినప్పుడు తమ్ముడిలాంటి ప్రస్తుత ల్యాండర్‌ని అన్నలాంటి అప్పటి ఆర్బిటర్ స్వాగతం పలికింది. ప్రస్తుతం ఈ రెండూ చంద్రుని చుట్టూ వేర్వేరు కక్ష్యల్లో తిరుగుతూనే ఉన్నాయి. దీనితో చంద్ర పరిశోధనలు భారత శాస్త్రవేత్తలు ఎప్పటినుంచో జరుపుతున్నట్లు లెక్క.

చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రునిపై దిగడం అంత ఆషామాషీ కాదు. ముఖ్యంగా చివరి క్షణాలు అత్యంత సంక్లిష్టమైనవి. బుధవారం సాయంత్రం 5.47 గంటల నుంచి 6.04 గంటల మధ్యలోని 17 నిమిషాలు ఉత్కంఠభరితంగా ఉండే అవకాశముంది. చంద్రునిపై దిగడమే ఒక కష్టమైతే, చంద్రుని ఆవలి వైపున చీకటి ప్రదేశంలో మిట్టపల్లాలు ఎక్కువగా ఉండే దక్షిణ ధ్రువంపై వాలడం అత్యంత కష్టం. అందులోనూ చంద్రయాన్-3లో ఉన్న కెమెరాలు ముందుగా చంద్రుని దక్షిణ ధ్రువం ప్రాంతాలను ఫొటోలు తీసి తాపీగా ఉన్న ప్రదేశాన్ని ఎంచుకొని మరీ సాఫ్ట్ ల్యాండింగ్ కావాల్సి ఉంది. ఈ స్థలాన్ని ఎంపిక చేసిన తర్వాత అత్యంత భద్రంగా ల్యాండర్‌లోని నాలుగు కాళ్లలాంటి పరికరాలు తక్కువ వేగంతో కిందికి దిగి సాఫ్ట్ ల్యాండింగ్ అయినట్లు నిర్ధారించుకోవాల్సి ఉంది. ఏమాత్రం గోతులు, ఎత్తయిన ప్రాంతాలు అక్కడ ఉంటే విక్రమ్ ల్యాండర్ గతంలోలాగా నిరుపయోగమయ్యే ప్రమాదం ఉంది.

**గంటలోనే రోవర్ దిగవచ్చు**

విక్రమ్ ల్యాండర్ దక్షిణ ధ్రువంపై తాపీగా దిగిన తర్వాత ఒక గంటలోనే అందులోని ప్రజ్ఞాన్ రోవర్ నిచ్చెనలాంటి పరికరం నుంచి మెల్లగా దిగనుంది. ఈ సమయం కొంచెం ఎక్కువ, తక్కువ కూడా కావచ్చని ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. 1749 కిలోల రోవర్‌తో కూడిన ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగిన తర్వాత తాను ఇప్పటిదాకా మోసుకెళ్లిన రోవర్‌తో కలిసి పరిశోధనలు చేస్తుంది. బుల్లి రోవర్ బరువు 26 కిలోలు కాగా, అందులో రెండు అతి చిన్న పేలోడ్స్‌ను అమర్చి ఉన్నారు. ల్యాండర్‌లోనూ ఇంకో మూడు పేలోడ్లు ఉన్నాయి. ఇవి ఒక లూనార్‌డే అంటే 14రోజుల పాటు చంద్రునిపై కొన్ని మీటర్ల దూరం తిరిగి పరిశోధనలు చేస్తాయి. ఇప్పటికే చంద్ర గ్రహంపై నీటి మడుగులు ఉన్నట్లు గుర్తించిన గత చంద్రయాన్‌లకు తోడుగా తాజా చంద్రయాన్-3 పరిశోధనలు మరిన్ని గుప్తమైన విశేషాలు శాస్త్రవేత్తలకు అందిస్తాయన్నది ఆసక్తికరంగా ఉంది.

**5.20 గంటల నుంచే ప్రత్యక్ష ప్రసారం**

చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియ సాయంత్రం 6.04 గంటలకు అయినప్పటికీ 5.20 గంటల నుంచే ఇస్రో ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఇస్రో ప్రధాన కేంద్రం బెంగళూరుకు ప్రత్యేకంగా మీడియా వారిని, అక్కడి శాస్త్రవేత్తలను ఆహ్వానించి ఉన్నారు. కేవలం ఇస్రో ప్రధాన వెబ్‌సైట్‌లోనే కాకుండా పలు సామాజిక మాధ్యమాలు కూడా ఈ ప్రత్యక్ష ప్రసారంపై ఆసక్తి చూపుతున్నాయి. పలు పాఠశాలలు, కళాశాలలకు కూడా ప్రత్యక్ష ప్రసారం చూడాలని, ఇందుకు లాగిన్ అవ్వాలని చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ సక్రమంగా జరగాలని ప్రార్థించాలని విస్తృతంగా ప్రచారం చేశారు.

**శివన్..సోమనాథ్.. ఇంకా ఎందరో**

ఇస్రో శాస్త్రవేత్తలు ఎంతోమంది చంద్రయాన్-3 అనుకున్న లక్ష్యం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగడం ఖాయమని వారు గట్టిగా చెప్తున్నారు. గతంలో జరిగిన చంద్రయాన్-2 ప్రయోగం చివరి క్షణాల్లో నిరాశపరిచినప్పటికీ అప్పటి ఆర్బిటర్ నాలుగేళ్లుగా పరిశోధనలు చేస్తూనే ఉంది. అప్పట్లో ఛైర్మన్‌గా ఉన్న శివన్ ప్రస్తుత చంద్రయాన్-3 ప్రయాణంపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. శాస్త్రవేత్తలకు ఉత్సాహం తీసుకొచ్చేలా ఆయన అనేక ఇంటర్వ్యూలలో మాట్లాడారు. ప్రస్తుతం ఇస్రో ఛైర్మన్‌గా ఉన్న ఎస్.సోమనాథ్ మొదటి నుంచి ఈ ప్రయోగ విజయంపై నమ్మకంతో ఉన్నారు. చంద్రయాన్-3లో పలుమార్పులు సాఫ్ట్ ల్యాండింగ్‌కు అనుకూలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అటు కేంద్ర ప్రభుత్వ పెద్దలు, ఇటు సీనియర్ శాస్త్రవేత్తలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు. జూలై14న శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3 ప్రయోగించిన కారణంగా అది క్షేమంగా గమ్య స్థానానికి చేరుకోవడంతో షార్ శాస్త్రవేత్తల్లోనూ ఉత్సాహం ఉరకలేస్తోంది. చంద్రయాన్-3 సంపూర్ణ విజయాన్ని ఆస్వాదించాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

# సెప్టెంబర్ మొదటి వారంలో కాంగ్రెస్ జాబితా

>> వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రెండు చోట్ల పోటీ చేయడం కూడా ఒక అధికార పార్టీ బలహీనతగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ ఎత్తులు వేస్తున్నది. కామారెడ్డి, గజ్వేల్ నుంచి కెసిఆర్ పోటీ చేయడం అనే అంశం వివాదంగా చేయడం కాంగ్రెస్‌కు ఇబ్బందిగా వుంటుందని పాత కాంగ్రెస్ సీనియర్ నేతలు అభిప్రాయ పడుతున్నారు. రాహూల్ గాంధీ యుపిలో,కేరళలో ఎంపిగా పోటీచేసిన అంశం ఎదుటి పార్టీ లేవనెత్తితే సమాధానం ఎలా చెప్పుకుంటామని కొంత మంది కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. గతంలో ఐరన్ లేడి ఇందిరా గాంధీ కూడా రాయబరేలీ, మెదక్ నుంచి పోటీ చేసిన అంశం సోనియాగాంధీ 1999లో బళ్ళారి, అమేథి నుంచి పోటీచేసిన ఎదుటి పార్టీ చర్చకు పెట్టి ఆ వుచ్చులో కాంగ్రెస్ కూరుకుపోయి చివరకు ఇటీవల మూడుగంటల కరెంటు అంశం వలే ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని పాతతరం నాయకులు అభిప్రాయం.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:22/08/23

DAY - SINGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 158497
2nd Prize Rs.7000/- 81714
3rd Prize Rs.3500/-
01863 05566 33486 44665 48400
53365 62252 69660 72894 92850
4th Prize Rs.200/-
0758 0799 0912 6162 6725 7435 7822
7884 8692 9335
5th Prize Rs.100/-
0501 0599 2616 4002 6340 7121 7144
7879 7984 8791
6th Prize Rs.50/-
0160 2167 3789 4667 6357 7644 9356
0286 2215 3940 4830 6402 7734 9413
0449 2366 3981 4864 6540 7763 9537
0562 2412 3984 4972 6723 7769 9605
0809 2761 4061 5151 6746 7891 9645
0840 2839 4113 5397 6838 7998 9647
0990 2955 4200 5583 7091 8283 9689
1015 3009 4201 5605 7113 8360 9823
1226 3072 4204 5758 7210 8455 9864
1391 3150 4320 5911 7221 8541 9935
1529 3220 4383 5917 7273 8641
1535 3303 4451 5939 7302 8776
1568 3411 4502 6007 7594 8898
1586 3615 4513 6072 7637 8946
1795 3765 4519 6102 7639 9269

DAY - KUIL SERIES Dr No:201
1st Prize Rs.100000/- 465321
2nd Prize Rs.7000/- 70773
3rd Prize Rs.3500/-
00826 02561 12998 15342 22239
24589 29983 37231 41280 88997
4th Prize Rs.200/-
0496 0512 1781 4663 6769 6815 7426
7591 7843 8667
5th Prize Rs.100/-
0530 3324 4232 5433 6025 6637 7053
7469 7756 8574
6th Prize Rs.50/-
0045 1395 3180 4416 6138 7829 9190
0204 1415 3220 4460 6643 7891 9228
0281 1443 3222 4568 6686 8092 9245
0378 1469 3267 4583 6950 8283 9307
0499 1775 3402 5057 6996 8349 9377
0598 2050 3494 5092 7058 8378 9573
0764 2131 3610 5250 7290 8398 9628
0832 2212 3615 5328 7400 8414 9635
0843 2363 3650 5354 7412 8602 9707
0857 2604 3695 5445 7498 8620 9740
0908 2695 3834 5478 7507 8650
0951 2824 4090 5741 7508 9038
1157 2838 4155 5825 7558 9181
1329 3055 4178 5994 7564 9182
1375 3062 4190 6014 7707 9187

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:22/08/23

DAY - ROSA SERIES Dr No:201
1st Prize Rs.100000/- 841352
2nd Prize Rs.7000/- 13667
3rd Prize Rs.3500/-
09582 26552 34284 40874 49986
56249 76246 85694 89211 99032
4th Prize Rs.200/-
0478 0787 3450 6516 6704 7945 7972
8353 9487 9773
5th Prize Rs.100/-
1149 1446 3393 4208 4578 4947 6063
8131 8767 9749
6th Prize Rs.50/-
0022 1025 2550 4385 6391 7637 9422
0027 1233 2717 4669 6459 7709 9552
0102 1262 2803 4728 6481 8065 9578
0139 1304 2838 4754 6703 8276 9684
0144 1360 3024 4792 6722 8465 9706
0173 1655 3041 5228 6726 8483 9732
0174 1780 3153 5302 6753 8539 9766
0290 1825 3175 5341 6754 8690 9845
0597 1963 3425 5495 6811 8843 9938
0625 2155 3583 5654 6888 8890 9939
0710 2400 3630 5958 7346 8931
0779 2477 3694 6024 7401 8941
0836 2513 3852 6147 7470 8987
0837 2527 3865 6318 7494 9051
0856 2549 4342 6359 7523 9258

DAY - DEAR SERIES Dr No:201
1st Prize Rs.100000/- 275528
2nd Prize Rs.7000/- 63921
3rd Prize Rs.3500/-
11843 17007 17069 18383 33172
33753 50742 85875 91162 95582
4th Prize Rs.200/-
0015 0138 1133 1302 3105 5319 5887
9016 9113 9483
5th Prize Rs.100/-
0877 2782 2799 2810 3470 5336 5952
8843 8861 8874
6th Prize Rs.50/-
0025 1896 3028 4269 6126 7500 9445
0157 1902 3142 4274 6142 7710 9471
0159 1937 3304 4394 6502 7957 9533
0517 2064 3319 4586 6555 8179 9573
0782 2131 3390 4627 6582 8567 9580
0836 2198 3419 4720 6639 8604 9688
0955 2246 3571 4806 6705 8705 9794
1069 2384 3614 4895 6854 8749 9809
1116 2413 3727 4934 6894 8771 9892
1334 2444 3894 5285 7135 8910 9930
1363 2680 3939 5469 7136 8979
1524 2767 3993 5474 7231 8997
1660 2797 3998 5501 7258 9104
1737 2854 4028 5507 7334 9324
1776 2978 4138 5669 7352 9382

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:22/08/23

DAY - THANGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 464189
2nd Prize Rs.7000/- 85235
3rd Prize Rs.3500/-
00978 06242 10930 12446 26351
36032 42832 46374 49069 56773
4th Prize Rs.200/-
0332 4732 5107 5593 5625 6268 7074
7275 7845 8228
5th Prize Rs.100/-
0508 0960 1134 2819 2872 4192 5770
5857 6373 8861
6th Prize Rs.50/-
0234 1218 2381 4402 5624 6846 8513
0258 1244 2806 4488 5726 7083 8536
0429 1287 2853 4549 5788 7185 8991
0552 1299 2891 4611 5878 7261 9324
0562 1393 3060 4721 5967 7280 9383
0576 1522 3128 4781 6046 7289 9444
0586 1550 3227 4796 6136 7300 9462
0595 1680 3256 5045 6262 7310 9733
0611 1740 3362 5068 6329 7469 9735
0640 1842 3387 5090 6436 7560 9962
0776 1879 3420 5319 6555 7647
0851 1981 3762 5325 6622 7850
0869 2136 3831 5359 6661 7881
0896 2310 3844 5538 6715 7967
1018 2373 4388 5617 6777 8212

DAY - VAIRAM SERIES Dr No:60
1st Prize Rs.50000/- 558746
2nd Prize Rs.7000/- 50537
3rd Prize Rs.3500/-
04972 23315 36784 40310 43539
49665 70077 71436 82021 87528
4th Prize Rs.200/-
0796 1022 1317 1712 2608 3296 3697
4743 6260 8594
5th Prize Rs.100/-
2580 4044 4627 5784 6331 7102 8007
8255 9568 9636
6th Prize Rs.50/-
0076 1110 2510 3482 5055 6876 8950
0133 1196 2575 3642 5212 7067 8955
0338 1205 2755 3681 5414 7193 9047
0438 1370 2771 3735 5554 7211 9175
0447 1371 2796 3826 5722 7310 9514
0509 1561 2917 3842 5792 7739 9532
0617 1968 2920 4247 5793 7858 9547
0682 1978 2983 4284 5929 7966 9745
0774 2005 3010 4288 5973 7990 9840
0888 2044 3232 4344 6414 8016 9852
0932 2113 3276 4617 6598 8093
0936 2195 3331 4740 6609 8332
0982 2240 3446 4828 6708 8587
1004 2244 3467 4834 6848 8591
1010 2349 3469 4958 6850 8660

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:22/08/23

DAY - NALLANERAM SERIES Dr No:201
1st Prize Rs.50000/- 755137
2nd Prize Rs.7000/- 31469
3rd Prize Rs.3500/-
00296 21754 27107 32339 41609
57236 79567 88997 91222 97138
4th Prize Rs.200/-
0348 1113 2607 2636 2806 3936 4963
7724 9075 9354
5th Prize Rs.100/-
0489 5099 5284 5666 5984 6001 6497
6842 8998 9979
6th Prize Rs.50/-
0120 1942 3566 5002 6125 7485 8952
0142 1962 3686 5039 6171 7546 8980
0157 2182 3696 5097 6218 7668 9158
0307 2290 3776 5109 6329 7674 9255
0337 2292 3878 5193 6346 7797 9334
0479 2412 3918 5212 6440 7812 9565
0586 2423 4055 5308 6480 7979 9572
0666 2523 4057 5435 6500 7985 9621
0667 2751 4141 5505 6838 8092 9628
0882 2802 4251 5565 6912 8099 9652
1152 2884 4468 5740 7090 8429
1281 2953 4499 5745 7129 8507
1504 2982 4826 5765 7191 8551
1512 3373 4848 5848 7265 8563
1607 3538 4913 6037 7384 8789

DAY - MANI SERIES Dr No:60
1st Prize Rs.50000/- 436439
2nd Prize Rs.7000/- 73561
3rd Prize Rs.3500/-
04730 09168 16260 32764 44792
47748 62346 78973 82867 92181
4th Prize Rs.200/-
0696 1431 1514 1574 2205 2463 2965
4098 5424 5783
5th Prize Rs.100/-
0697 1261 1724 3450 5425 5485 6014
6884 8820 9141
6th Prize Rs.50/-
0018 1455 3325 4485 5799 7627 9154
0095 1465 3337 4941 5955 7661 9232
0181 1501 3613 5001 6121 7711 9244
0220 1785 3671 5081 6174 8092 9342
0234 1803 3681 5116 6487 8164 9443
0291 1893 3933 5188 6493 8315 9571
0389 2230 4068 5456 6510 8419 9636
0514 2317 4103 5498 6676 8508 9691
0515 2386 4133 5533 6729 8516 9837
0716 2415 4161 5537 6865 8680 9912
0870 2453 4164 5557 7223 8764
0930 2731 4332 5578 7485 8968
1140 2906 4338 5594 7538 9117
1391 2983 4347 5650 7595 9128
1410 3164 4453 5682 7624 9144

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:22/08/23

DAY - KUMARAN SERIES Dr No:201
1st Prize Rs.50000/- 947299
2nd Prize Rs.7000/- 48906
3rd Prize Rs.3500/-
26434 27517 52885 53965 54207
58576 78139 84248 88003 94356
4th Prize Rs.200/-
0490 0903 1714 2044 2473 2809 4638
4864 8886 9946
5th Prize Rs.100/-
3650 3810 4453 4629 5240 5577 6142
6209 8126 9799
6th Prize Rs.50/-
0104 2303 3159 4379 6110 7711 8654
0779 2409 3213 4526 6128 7783 8726
0828 2480 3238 4535 6178 7815 8737
0901 2608 3313 4650 6252 7816 8766
0961 2612 3347 4720 6258 7876 8863
1002 2614 3476 5223 6477 7893 9004
1027 2697 3510 5289 6559 7905 9301
1075 2869 3514 5298 6641 8163 9720
1155 2906 3656 5336 6771 8178 9905
1483 3024 3935 5363 6943 8290 9971
1583 3051 3979 5444 6997 8308
1818 3059 4016 5503 7049 8367
1870 3082 4023 5812 7554 8463
1937 3121 4085 5894 7673 8535
2082 3133 4089 5913 7679 8605

DAY - VISHNU SERIES Dr No:201
1st Prize Rs.50000/- 785353
2nd Prize Rs.7000/- 62165
3rd Prize Rs.3500/-
18860 22665 26277 26622 42581
50249 52465 69139 81002 83439
4th Prize Rs.200/-
0331 1602 2260 2534 3736 7148 7739
7989 8937 9833
5th Prize Rs.100/-
0484 0513 0540 1628 2229 4358 4519
5585 5733 7795
6th Prize Rs.50/-
0162 1088 2494 3760 5260 7125 8612
0203 1206 2501 3766 5463 7255 8749
0306 1261 2517 3779 5534 7297 9015
0308 1290 2602 3836 5681 7363 9070
0417 1460 2616 3917 5682 7405 9178
0554 1578 2691 3964 5711 7730 9284
0565 1760 2939 4062 5744 7759 9373
0569 1857 2951 4122 5941 7789 9549
0617 2016 3275 4335 6129 7832 9890
0626 2061 3343 4495 6169 7876 9899
0788 2111 3383 4757 6288 7904
0818 2135 3491 4860 6631 7985
0891 2140 3559 4879 6987 8025
0935 2327 3585 4945 6995 8218
1004 2464 3681 5027 7081 8435

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:22/08/23

SWARNALAXMI SERIES Dr No:201
1st Prize Rs.50000/- 126812
2nd Prize Rs.7000/- 72333
3rd Prize Rs.3500/-
15621 26373 37206 48254 59105
61788 72941 83547 94225 94834
4th Prize Rs.200/-
2019 2587 2789 4308 4347 4455 7435
8094 8996 9823
5th Prize Rs.100/-
2754 4276 4499 5335 6384 6609 6676
8689 8901 9692
6th Prize Rs.50/-
0022 0973 2484 4285 5710 6741 9103
0282 1247 2600 4474 5763 7175 9109
0330 1293 2618 4525 5823 7186 9121
0363 1322 2706 4538 5994 7556 9155
0485 1355 2792 4572 6024 8006 9482
0564 1446 2830 4671 6096 8184 9649
0618 1507 3018 4765 6210 8220 9667
0666 1508 3126 4926 6260 8385 9807
0671 1538 3387 4970 6302 8426 9927
0688 1632 3410 5009 6458 8539 9947
0755 1789 3483 5049 6466 8765
0793 1890 3820 5076 6480 8909
0858 2183 3920 5365 6487 8976
0880 2208 3976 5414 6534 9050
0893 2446 4089 5704 6620 9102

DAY - LION SERIES Dr No:60
1st Prize Rs.50000/- 836750
2nd Prize Rs.7000/- 47853
3rd Prize Rs.3500/-
14515 25447 25615 36484 47457
58218 69294 71125 82429 93660
4th Prize Rs.200/-
0420 0431 1390 3733 5866 6636 7644
8792 8853 9957
5th Prize Rs.100/-
1781 2693 3287 4585 6273 6320 7532
7584 7714 8109
6th Prize Rs.50/-
0119 1791 2894 4859 6208 7258 8810
0147 1866 3112 4926 6212 7335 8924
0179 1920 3250 4952 6216 7379 9107
0276 1984 3328 4965 6265 7389 9271
0303 2033 3527 5083 6305 7718 9407
0412 2089 3732 5149 6329 7738 9476
0949 2248 3759 5204 6340 7778 9608
1237 2261 3979 5345 6355 7981 9677
1244 2303 4121 5402 6378 8118 9707
1270 2354 4226 5442 6562 8300 9875
1470 2455 4244 5540 6714 8303
1567 2552 4392 5656 6769 8305
1569 2672 4505 6100 6966 8366
1592 2682 4570 6130 7055 8421
1763 2811 4578 6172 7210 8597



మంగళవారం న్యూఢిల్లీలో భారత్ ఎన్‌క్యాప్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నకేంద్ర మంత్రి గడ్కరీ

# బస్సుకు మంటలు

## మర్కూక్‌లో బైక్‌ను ఢీకొన్న బస్సు.. ఒకరు మృతి

**మర్కుక్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** ద్విచక్ర వాహనాన్ని ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన బస్సు ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటనకు సంబంధించి మర్కుక్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మర్కుక్ మండలం వర్ధరాజ్‌పూర్ గ్రామానికి చెందిన సంపత్‌కుమార్(30) అనే యువకుడు తుర్కపల్లిలోని బయోటెక్ కంపెనీలో పనిచేస్తుండగా రోజు మాదిరిగానే ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. ఈ క్రమంలో మండల పరిధిలోని కర్కపట్ల సమీపంలోకి చేరుకోగానే స్థానిక జూడస్ కంపెనీకి చెందిన బస్సు ఎదురుగా వచ్చి ఢీకొట్టి సుమారు 100 మీటర్ల వరకు బైక్‌తో పాటు ఈడ్చుకెళ్ళింది. దీంతో సంపత్‌కుమార్ అక్కకడికక్కడే మృతిచెందగా బైక్‌ను బస్సు రోడ్డుపై ఈడ్చుకెళ్ళడంతో మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సులో డ్రైవర్ ఒక్కడే ఉండడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. సమాచారం తెలుసుకున్న సంపత్‌కుమార్ కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని మృతదేహంతో జూడస్ కంపెనీ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ ఎస్ఐ శంకర్ సంఘటనా స్థలానికి చేరుకొని కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. అనంతరం సంపత్‌కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# ‘గులాబీ’లో భగ్గుమన్న ‘అసమ్మతి’

>> ఆమె నిర్ణయించుకున్నారు. ఎవరు మోసం చేసినా... నియోజకవర్గం ప్రజలంతా తన వెంటనే ఉన్నారని ఆమె తెలిపారు. అయితే ఆమె పార్టీ మారకముందే కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే ఆశావాహ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు గాంధీభవన్‌లో దరఖాస్తును రేఖా నాయక్ పిఏ అందజేశారు.అలాగే ఆసిఫాబాద్ టికెట్ కోసం రేఖా నాయక్ భర్త శ్యామ్ నాయక్ దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం రోజున టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో శ్యామ్ నాయక్ కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఉమ్మడి జిల్లాలో నాలుగు అసెంబ్లీ స్థానాల్లో టికెట్ తమకే వస్తుందని భావించిన వారికి భంగపాటు తప్పలేదు. పాలేరు నుంచి తనకే టికెట్ వస్తుందని చెప్పుకొచ్చిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కెసిఆర్‌ను పొగుడుతూ ప్రకటనలు చేశారు. ఇంతలోనే సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల పేరు ప్రకటించడంతో తుమ్మల వర్గం కంగుతిన్నట్లయింది. ఇక కొత్తగూడెం స్థానం విషయంలో వనమాపై కోర్టు కేసు నేపథ్యంలో జలగం వెంకట్రావుకు టికెట్ ఇస్తారంటూ ప్రచారం గప్పుమంది. అయినప్పటికీ సీనియారిటీ ప్రాతిపదికన వనమాకే టికెట్ కట్టబెడుతూ సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తుమ్మల అనుచరులు ఖమ్మంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం భేటీ అయ్యారు. తుమ్మల,జలగం కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఉన్నాయని సమాచారం. దీంతో ఖమ్మం రాజకీయాలు వేడెక్కాయి. పాలేరు బిఆర్ఎస్‌లో అసమ్మతి సెగ మొదలైంది. కాంగ్రెస్ పార్టీకే తుమ్మల అనుచరులు జై కొడుతున్నారు. మొత్తంగా బిఆర్ఎస్ అసంతృప్తులతో కాంగ్రెస్,బిజెపి పెద్ద నేతలు టచ్‌లోకి వచ్చి వారి పార్టీల్లోకి ఆహ్వానించి టిక్కెట్ల ఆశ చూపుతున్నారు.అభ్యర్థుల ఖరారులో బిఆర్ఎస్ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ప్రత్యర్థి పార్టీలు సిద్దం కాకముందే గులాబీ అభ్యర్థులను కెసిఆర్ రంగంలోకి దించారు. మిగతా పార్టీలు అభ్యర్థులను తేల్చకముందే రెండు విడతల ప్రచారం పూర్తి చేసేలా ప్రణాళికలు రచించారు. ఈనెల 25న మిగిలిన నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించనున్నారు. ఇంకా ప్రకటించాల్సిన నాలుగు స్థానాల్లో మూడు ఓసీలకు, ఒకటి మైనారిటీలకు కేటాయించే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఏడుగురు మహిళలకు బిఆర్ఎస్ టిక్కెట్లను ఖరారు చేసింది. కోవా లక్ష్మీ, సబితా ఇంద్రారెడ్డి, గొంగిడి సునీత, లాస్య నందిత,హరిప్రియ నాయక్, పద్మాదేవందర్‌రెడ్డి, నాగజ్యోతికి టిక్కెట్లు దక్కాయి. నర్సాపూర్‌లో సునీత లక్ష్మారెడ్డికి అవకాశం ఇస్తే... మహిళ అభ్యర్థుల సంఖ్య 8కి చేరనుంది.

## వారం - వర్జ్యం

**23-8-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
సప్తమి రా.09-46; విశాఖ తె.04-50
వర్జ్యం ఉ.10-03 ల 11-40
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు ఉత్సాహంగా గడుస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**వృషభం:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలు ఉన్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**కర్కాటకం:** ఖర్చులధికం. రుణాలు తీరుస్తారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి వ్యాపారులకు లాభాలు అధికం.

**తుల:** రుణాలు తీరుస్తారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృశ్చికం:** సంయమనంతో వ్యవహరించండి. భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది.

**ధనస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** ఉద్యోగులు సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు రుణాలు మంజూరవుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నేషనల్ ఐకాన్‌గా టెండూల్కర్

>> భాగస్వామ్యం మరింతగా పెంచేదిశగా ఎన్నికల సంఘం కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. ఓటింగ్‌పట్ల అర్బన్ యువత విముఖత ఎక్కువగా ఉండటాన్ని ఎన్నికల సంఘం గుర్తించింది. ఇందుకోసం ప్రముఖ సెలబ్రిటీలసాయంతో అవగాహన పెంచేందుకు కృషిచేస్తోంది. వారిని నేషనల్ ఐకాన్స్‌గా సంభోదిస్తోంది. గత ఏడాది కూడా పంకజ్ త్రిపాఠిని నియమించింది. అంతకుముందు ఎంఎస్ ధోనీ, అమీర్‌ఖాన్,మేరికోమ్ వంటి ప్రముఖులను ఎన్నికల సంఘం నేషనల్ ఐకాన్‌లుగా నియమించి అవగాహన పెంచే కార్యాచరణను అమలుచేసింది.

# ‘కోనేరు’లో వాడిన ‘కమలం’!

>> కాంగ్రెస్ బలపడితే తెలంగాణకు నష్టం అవుతుందని, కేసీఆర్‌కు అండగా నిలబడటం కోసం బీఆర్ఎస్‌లో చేరికకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. నమ్మి వచ్చే కార్యకర్తలకు అండగా ఉంటానని, పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, కాంగ్రెస్‌లో గ్రూపులు ఉన్నాయని, బీఆర్ఎస్‌లో పటిష్ట నాయకత్వం ఉందని అన్నారు.

# ‘బ్రిక్స్’ సమావేశాలకు ప్రధాని మోడీ

>> అన్ని సవాళ్లను చర్చించేందుకు ఇదే సరైన వేదిక అన్నారు. ఈసదస్సులో భాగంగానే మోడీ బ్రిక్స్ ఆఫ్రికా ఔటరీచ్, బ్రిక్స్ ప్లస్ డైలాగ్ కార్యక్రమాల్లోకూడా పాల్గొంటారు. ఐదుదేశాల నేతలతో ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలుకూడా నిర్వహిస్తారు. అయితే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అవుతారా లేదా అన్నది నిర్ధారణ కాలేదు. చైనా రాయబారి చెన్ జియావోడాంగ్ మాట్లాడుతూ భేటీ జరిగే అవకాశం ఉందన్నారు. భారత విదేశాంగశాఖ మాత్రం ఈసమావేశం ఉంటుందని ధృవీకరించలేదు. బ్రిక్స్ సదస్సు తర్వాత ఏథెన్స్, గ్రీస్ దేశాల్లో పర్యటిస్తారు. గ్రీస్ ప్రధాని క్రైరియాకోస్ మిట్సోటాకిస్ ఆహ్వానం మేరకు ఆయన గ్రీస్‌లో తొలిసారి పర్యటనచేస్తున్నారు. 40 ఏళ్ల తర్వాత ఈ దేశంలో ప్రధాని పర్యటన కొత్త బంధానికి తెరతీస్తుందని చెప్పారు. విభిన్న రంగాల్లో రెండుదేశాలమధ్య వాణిజ్యం పెట్టుబడులు, రక్షణ, సాంస్కృతికరంగాలపరంగాపరస్పర సహకారం ఉంటుందన్నారు. అలాగే రెండుదేశాలప్రజలను మరింతచేరువచేస్తామని చెప్పారు.

# భూ ఆక్రమణలు నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా

## రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్, జీవో 220కి వ్యతిరేకంగా గత కొద్ది రోజులుగా రైతులు చేస్తున్న నిరసన దీక్షను మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి హామీతో నిర్మల్ రైతులు తమ దీక్ష విరమించారు. ఆర్డీవో కార్యాలయం ముందు రైతుల దీక్ష శిబిరాన్ని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సందర్శించారు. మాస్టర్ ప్లాన్ పై మంత్రి ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఇది డ్రాఫ్ట్ నోటిఫికేషన్ మాత్రమేనని ఇది ఫైనల్ మాస్టర్‌ప్లాన్ కదాని ప్రజలు గ్రహించాలని తెలిపారు. ప్రజల అభ్యంతరాలను, సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుంటామాన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఏ ఒక్క రైతుకి అన్యాయం జరగనివ్వమన్నారు. మాది రైతు సంక్షేమ ప్రభుత్వం ప్రజలకు, రైతులకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోదు. ప్రతిపక్ష నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. వారి మాటలు నమ్మి మీరు మోసపోవద్దన్నారు. గతంలో చెప్పాం, ఇప్పుడు కూడా చెప్పుతున్నాం, ఏ ఒక్కరికి నష్టం జరగకుండా చూస్తాం అని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దీక్ష చేస్తున్న రైతులకు వివరించారు. దీంతో మంత్రి హామి మేరకు దీక్షను విరమిస్తున్నట్లు రైతులు ప్రకటించారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. రాజకీయాలకు అతీతంగా దీక్ష చేస్తున్నామని, మంత్రి హామీతో ఆయనపై ఉన్న విశ్వాసంతో తాము దీక్ష విరమించామని రైతులు తెలిపారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ తాను 260 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేసినట్లు పత్రికల్లో వచ్చాయి. నిరాధార ఆరోపణలు చేయడం కాదు. నాకు ఎక్కడ భూమి ఉందో ప్రతిపక్ష నాయకులు నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా లేదంటే ఆరోపనలు చేసిన వారు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి. నిజాయితీగా ఉన్నాము కాబట్టే మూడు దశాబ్దాలకు పైగా ప్రజలు మమ్మల్ని ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ధరణి వల్ల రైతులకు ఎలాంటి నష్టం జరగలేదు. కావాలని ఎన్నికల సమ యంలో ధరణి గురించి అపోహాలు కల్పిస్తున్నారు. నిర్మల్ ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారు. ప్రతిపక్షాలు ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఇలాంటి చర్యలకు పాల్ప డుతున్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా గెలిచేది కేసిఆర్ ప్రభుత్వమే అధి కార పగ్గాలు చేపట్టేది బిఆర్ఎస్ అని ఆయన ఆన్నారు. మేం చేస్తున్న సంక్షే మ కార్యక్రమాలు మమ్మల్ని గెలిపిస్తాయని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు.

# వామపక్షాలు ఎటువైపో?

**మునుగోడు ఉపఎన్నికల తర్వాత**
**సిఎం పిలుపునకు నోచుకోని కామ్రేడ్స్**
**కాంగ్రెస్‌తో పొత్తు ఉండేనా?**
**మజ్లిస్ మా మిత్రపక్షం అన్న సిఎం కెసిఆర్**

**శాలిగౌరారం 22, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సోమవారం తెలంగాణ భవన్‌లో 119 నియోజకవర్గాలకు 115 అభ్యర్థులను ప్రకటించడంతో వామపక్షాలకు సిఎం కెసిఆర్ నుంచి ఊహించని షాక్ తగిలింది. అనుకున్నాదొకటి అయిందొకటి అన్న చందంగా మారింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్‌లు ఉన్నాయి. నియోజకవర్గాల్లో వామపక్షాలకు క్యాడర్ ఉంది. గతంలో పలు అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం వహించాయి. తెలంగాణలో బిజెపిపై బలంగా పోరాడేది బిఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఆ స్థితిలో లేదని వామపక్షాల అభిప్రాయం. అందులో భాగంగా ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ సిపిఐ, సిపిఎం మద్దతు ప్రకటించింది. బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఓడించడంలో కీలక పాత్ర పోషించాయి. మునుగోడు ఉప ఎన్నిక కోసమే బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ సిపిఎం, సిపిఐలతో పొత్తు పెట్టుకున్నారని ఆ తర్వాత వామపక్షాలను పట్టించుకోవడం లేదని పార్టీ అగ్ర నేతలే బహిరంగ విమర్శలు చేశారు. మునుగోడు నియోజకవర్గంలో ఇటీవల సిపిఐ చేపట్టిన ప్రజా పోరు యాత్రలు సిఎం కెసిఆర్ ఏకపక్ష ధోరణి ఎంతో ప్రమాదకరమని ఏరు దాటే దాకా ఓడ మల్లయ్య అని ఏరు దాటాక బోడ మల్లయ్య అనే తీరు కెసిఆర్‌ది అని సిపిఎం జాతీయ కార్యదర్శి ఘాటుగా వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ అధిష్టానంపై సిపిఐ అసంతృప్తిని చెప్పకుండానే చెప్పినట్టుగా ఆయన విమర్శలు చేశారు. ఒకప్పుడు ఉమ్మడి నల్గొండ జిల్లాలో వామపక్షాలకు కంచుకోటలాగా ఉండేది. ఎన్నికల పోరుబాటను కాంగ్రెస్‌పై ఒంటరిగా పోరాడాయి. తెలుగుదేశం పార్టీతో జతకట్టి పలు నియోజకవర్గాల్లో విజయం సాధించాయి. జిల్లాలో మెజార్టీ ఎంపి, ఎమ్మెల్యేల స్థానంలో వామపక్షాలకు ప్రాతినిధ్యం ఉండేది. మారిన రాజకీయ పరిణామాలతో వామపక్షాలకు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాతినిధ్యం కరువైంది. గతంలో నల్గొండ, మిర్యాలగూడ, నకిరేకల్, హుజూర్‌నగర్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాలలో పట్టు ఉండగా ఆ ప్రభావాన్ని కోల్పోతూ వచ్చాయి. 2014, 2018లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక్క ఎమ్మెల్యే స్థానాన్ని కూడా పోటీలో గెలుచుకోలేకపోయారు. కాంగ్రెస్ పార్టీ చాలాకాలం నుంచి వామపక్షాలు తమతో కలిసి రావాలని పిలుపునిచ్చినప్పటికి బలహీనమైన కాంగ్రెస్‌తో కలిసి ప్రసక్తే లేదని కేంద్ర, రాష్ట్ర పార్టీల నేతలు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టులు ఎటువైపు ప్రయాణించబోతున్నారో తెలియాల్సి ఉంది.

## మావోయిస్టు అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి, రామచంద్రారెడ్డి క్షేమం

### మావోయిస్టు అధికార ప్రతినిధి మంగ్లీ

**మంథని - ప్రభాతవార్త :** మావోయిస్టు అగ్రనాయకులు కామ్రేడ్ మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ కట్టా రామచంద్రారెడ్డి వీరిరువురు మరణించినట్లు ఈనెల 19న వచ్చిన వార్తల్లో ఏమాత్రం నిజం లేదని వీరిద్దరు క్షేమంగా ఉన్నారని మావోయిస్టు పార్టీ ఉత్తర సబ్ జోనల్ బ్యూరో, దండకారణ్యం అధికార ప్రతినిధి మంగ్లీ మంగళవారంపత్రికలకకు విడుదల చేసి ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు, హిందీ, టీవీ ఛానళ్లలో వచ్చిన వార్త కథనాలను మావోయిస్టు పార్టీ ఖండిస్తుందని పేర్కొన్నారు. మా నాయకులు క్షేమంగా ఉన్నారని వాళ్ల సమాచార కోసం ఎదురుచూస్తున్న యావత్తు విప్లవ ప్రజానీకానికి, సంస్థలకు వాళ్లిద్దరి కుటుంబసభ్యులకు, బందుమిత్రులకు తెలియజేయటం జరుగుతుందన్నారు. ప్రజలను అయోమయంలో ముంచెత్తటానికి విప్లవ విజయం పట్ల అవిశ్వాసం కల్గించటానికి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో పోలీసు ఇంటలీజెన్స్ ఉన్నతాధికారుల కనుసన్నలలో మానాయకుల ఆనారోగ్య పట్ల తరచూ మీడియాలో అబద్ధప్రచారం చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇది మావోయిస్టు పార్టీకి వ్యతిరేకంగా పాలకవర్గాలు చేపట్టిన మానసిక యుద్ధంలలో బాగమన్నారు. పాలకవర్గాలు చేసే ఈ దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు.

## చంద్రయాన్-3ను విద్యార్థులు చూసేలా చర్యలు తీసుకోవాలి

### విద్యశాఖను ఆదేశించిన ప్రభుత్వం

రాష్ట్రంలోని విద్యార్థులందరూ చంద్రయాన్-3 ల్యాండింగ్‌ను చూసేలా చర్యలు తీసుకోవాలని విద్య శాఖను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్న ఈ అద్భుతాన్ని విద్యార్థులందరూ చూడాలని అందుకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. స్కూల్స్, కాలేజీల్లో లైవ్ స్ట్రీమింగ్‌కు ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖను సూచించింది. ఈ మేరకు డీఈవోలు, ప్రిన్సిపల్స్‌కు పాఠశాల విద్య డైరక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ విద్య ఛానల్స్ టీ-శాట్, నిపుణలో లైవ్ టెలికాస్ట్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక స్క్రీన్లు, ప్రొజెక్టర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు చూపించాలని సూచించారు. సాయంత్రం 5.20 గంటలకి టీ-శాట్, నిపుణ ఛానల్స్‌లో లైవ్ టెలికాస్ట్ ప్రసారం అవుతుంది. సాయంత్రం 6.04 గంటలకు ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ కానుంది. కాబట్టి నేడు(బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు సాయంత్రం 6.30 గంటల వరకు కొనసాగించాలని పాఠశాల విద్య డైరెక్టర్ సూచించారు.

## ఆదిలాబాద్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ

### ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ రానుంది. ఇప్పటికే మహబూబాబాద్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీకి అనుమ తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఆదిలాబాద్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేస్తున్నట్టు జీవో ఎంఎస్ నంబర్ 67ను విద్య శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జేఎన్‌టీయూ పరిధిలో ఈ కాలేజీ పనిచేయనుంది. కొత్తగా ప్రారంభించనున్న ఇంజనీరింగ్ కాలేజీలో ప్రారంభించనున్న కోర్సులు, సిబ్బంది, బడ్జెట్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో మరో ఉత్తర్వులను జారీ చేయనున్నట్టు జీవో పేర్కొన్నారు.

## షోయబుల్లాఖాన్ ప్రజాస్వామ్యవాది

### ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



నివాళులు అర్పిస్తున్న ప్రెస్ అకాడెమీ చైర్మన్ అల్లం నారాయణ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటయోధుడు షోయబుల్లాఖాన్ ప్రజాస్వామ్య వాది అని, నిజామ్‌ను వ్యతిరేకించారని తెలంగాణ ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. ఆవాజ్ ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక గద్దర్, సియాసత్ పాత్రికేయుడు జహీరుద్దీర్ ఆలీఖాన్, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు షోయబుల్లాఖాన్‌ల సంస్మరణ సభ మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎస్వీకె మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన అల్లం నారాయణ ముందుగా డాక్టర్ సింగిశెట్టి శ్రీనివాస్ రచించిన 'లౌకికవాదానికి పత్రిక స్వేచ్ఛకు ప్రతీక షోయబుల్లాఖాన్' పేరుతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. మీడియా ప్రస్తుతం ప్రమాదకరమైన దోరణిలో కొట్టుమిట్టాడుతోందని, ఎప్పుడైతే కమ్యునికేషన్ దోరణి వచ్చిందో ఆ పరిణామాలన్నీ కూడా వ్యతిరేకంగా వచ్చాయని అన్నారు. మీడియా ఏ సంప్రదాయమైతే అనుకుంటున్నామో పత్రికలు, ఆ తర్వాత వచ్చిన ఎలక్ట్రానిక్ మీడియా అనంతరం వచ్చిన సోషల్ మీడియా వంటి మూడు మీడియాల ప్రభావాన్ని చూస్తే మన చేతుల్లో ఉండే ఒక పరికరం సోషల్ మీడియా అనేది ఉందన్నారు. సోషల్ మీడియా ప్రభుత్వాలను ఏర్పర్చడంలో నేడు ప్రధానపాత్ర పోషిస్తున్నాయని, అంతేకాకుండా విద్వేషాలను కూడా సృష్టిస్తున్నాయన్నారు. సోషల్‌మీడియాలో పనిచేస్తున్న లక్షలాది మంది నెట్‌వర్క్స్ ఉన్నాయని, కొన్ని మాధ్యమాల్లో ఫేక్ న్యూస్‌ను కూడా ప్రచారం చేస్తున్నారని అన్నారు. సోషల్‌మీడియాలో ఫేక్‌న్యూస్ విపరీతంగా వ్యాప్తి చెందుతోందని, దీంతో ఏది నిజమో ఏది అబద్ధమో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటువంటి వాటి వెనుక ఆర్ఎస్ఎస్ భావజాల వ్యాప్తి విపరీతంగా ఉందని, పంచసూత్రాలున్నాయన్నారు. ఈ భారతదేశాన్ని మతరాజ్యంగా తయారుచేసే అంశం దాగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్, స్కైబాబు, టిపిఎస్‌కె కార్యదర్శి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకు సిద్ధమవుతున్న యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. గత 100 రోజులుగా విశ్వవిద్యాలయాల్లో వివిధ రకాల ఆందోళన పోరాటాలు చేసినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి కాంట్రాక్ట్ అధ్యాపకులందరూ సమ్మెకు సిద్ధంకాబోతున్నట్టు మంగళవారం జరిగిన గూగుల్ మీట్ మీటింగ్‌లో నిర్ణయించినట్టు తెలిపారు. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ప్రధాన డిమాండ్‌తో ఈ సమ్మెను కొనసాగించాలని నిర్ణయించినట్టు తెలిపారు. తాము వచ్చే సోమవారం నుంచి అన్ని యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు సమ్మె చేపట్టనున్నట్టు స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌తోనే దళితులకు న్యాయం : టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ తోనే దళితులకు న్యాయం జరుగుతందని ఈనెల చేవెళ్ళ భారీ బహిరంగసభలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ జరుగుతుందని టిపిసిసి సీనియర్ వైస్‌ప్రసిడెంట్ మల్లురవి అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో విలేఖరులతో మాట్లాడుతూ ఏఐసిసి ప్రసిడెంట్ మల్లిఖార్జునఖార్గే ఈనెల 26న చేవెళ్ళలో జరిగే బహిరంగసభలో దళిత డిక్లరేషన్ చేస్తారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏం చేయబోతున్నామో వెల్లడిస్తామని తెలిపారు. వచ్చే పదేళ్ళలో ఎస్సీలకు ఎస్టీలకు డబుల్ బెడ్‌రూమ్ ఇస్తామని ఆయన తెలిపారు.

## బిసిల సీట్లు తగ్గిస్తారా..? ఎన్నికల్లో గుణపాఠం చెబుతాం

### సిఎం కెసిఆర్‌పై ఎంపి. ఆర్.కృష్ణయ్య ఫైర్



వివిధ బిసిసంఘాల నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య,గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 22,ప్రభాతవార్త:** బిసిలకు 50శాతం సీట్లు కేటాయించాలని డిమూండ్ చేస్తుంటే ఉన్నసీట్లు సైతం తగ్గించి బిసిలను బిఆర్ఎస్ పార్టీ అవమానిస్తుందని దీనిపై సిఎం కెసిఆర్ పునరాలోచన చేయూలని లేకుంటే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈమేరకు మంగళవారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీట్ల కేటాయింపులో కెసిఆర్ బిసిలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని కెసిఆర్‌ను సిఎంని చేసిందే బిసిలన్నారు ..బిసిలంటే బిచ్చగాళ్లు కాదు ..వాటాదారులన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. కెసిఆర్ బిసిలను తొక్కేయాలని చూస్తున్నారని ఇదిమంచి పద్ధతి కాదని మండిపడ్డారు. దీనిపై పునరాలోచన చేసి తప్పుసరిదిద్దుకుని రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని చేయాలని లేకుంటే బిఆర్ఎస్‌నేతలను ఊర్లలో తిరగనీయకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. బిఆర్ఎస్ వ్యతిరేక చర్యలన్నింటిపై రెండుకోట్ల కరపత్రాలతో ఊర్లలో పంపిణీ చేసి తెలంగాణ ఉద్యమం ఎంత ఉధృతంగా జరిగిందో ..అంతే ఆవేశంతో బిసిలంతా తిరబడతామన్నారు.

# బాలికపై అత్యాచారం కేసులో ఏడుగురు నిందితుల అరెస్టు



మీడియా సమావేశంలో సిపి చౌహాన్, వెనకు నిలబడిన నిందితులు

**హైదరాబాద్ (మన్సూరాబాద్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలికపై అత్యాచారం చేసిన ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రాచకొండ కమిషనరేట్ సిపి డిఎస్ చౌహాన్ ఎల్‌బినగర్ క్యాంపు కార్యాలయంలో నిందితుల వివరాలను వెల్లడించారు. మంగళ్‌హాట్ ప్రాంతానికి చెందిన అబిబ్ బిన్ ఖలీద్ (35) రౌడీషీటర్, గతంలో ఇతనిపై ఎన్నో క్రిమినల్ కేసులు సైతం ఉన్నా యి. తసీన్, నందనవనం వాంబే కాలనీకి చెందిన మంకాల మహేష్ (17), నందనవనంకు చెందిన నర్సింగ్ (23) , నందనవనంకు చెందిన అశ్రఫ్ (20), ఓల్డ్ మలక్‌పేట్‌కు చెందిన ఫైజల్ (21), ఓల్డ్ మలక్‌పేటకు చెందిన ఎండీ ఇమ్రాన్, (20), లు స్నేహితులు. కాగా సదరు మైనర్‌బాలికతోపాటు ఆమె ఇద్దరు సోదరులను గత ఏడు రోజుల క్రితం నగరంలోని లాలాపేట నుండి నందనవనంలో నివసముండే వారి అమ్మమ్మ తీసుకునివచ్చింది. కాగా ఆ మైనర్‌బాలిక స్థానికంగా ఓ దుకాణంలో పనిచేస్తుంది. అయితే గత కొన్ని రోజులుగా అబీబ్ ఆ మైనర్ బాలికపై కన్నేసి లైంగికంగా వేధింపులకు గురిచేయగా ఆ బాలిక నిరాకరిస్తు వస్తుంది. అయితే ఈ నెల 21 తేది రాత్రి 11 గంటల సమయంలో సదరు బాలిక ఇంటికి బలవంతంగా హబీబ్. తసీన్, మహేష్‌లు వెళ్లి బాలికను జుట్టు పట్టుకుని లాగి కొడుతూ కత్తులు చూపించి అత్యాచారం చేశారు. వీరికి నర్సింగ్, అశ్రఫ్, ఇమ్రాన్, ఫైజల్ లు సహకరించారు. అనంరతరం వీరందరూ లకిసి మలకపేట రేస్ కోర్స్ వద్దకు వచ్చి అక్కడి నుండి పారిపోయారు. కాగా అత్యాచారం జరిగిన తర్వాత కోలుకున్న సదరు బాలిక మీర్‌పేట పోలీసులను ఆశ్రయించి జరిగిన ఘటన గురించి చెప్పి నిందితులపై పిర్యాదు చేయడంతో ఆ క్షణమే నిందితులు పారిపోకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో 7 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయగా 7 గురి నిందితులలో 6 గురు నిందితులు దొరకగా, మరో నిందితుడు తసీన్ పరారీలో ఉన్నాడు. నిందితులందరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సిపి తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిది నందనవనంలో మైనర్ బాలికపై జరిగిన ఘటన అమానుషమని, నిందితులందరికి కఠిన శిక్షలు పడేలా వ్యవహరిస్తామన్నారు . నిందితులలో కొందరు గంజాయి తీసున్నారని పేర్కొన్నారు. నందనవనంలో గంజాయి, మద్యం, వైట్నర్ వంటి విక్రయిలు ఎక్కువగా ఉన్నాయని, అంతే కాకుండా ఎల్‌బినగర్ లో సైతం ఎక్కువగా ఉన్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి నేరాలను అదుపు చేస్తామన్నారు. రాచకొండ కమీషనరేట్ పరిధిలో ఎలాంటి నేరాలు చేసిన సరే ఉపేక్షించేదిలేదని, నిందితులను కఠినంగా శిక్షిస్తామని సిపి హెచ్చరించారు

**ఎల్‌బినగర్ ఘటనపై స్పందించిన సిపి..**

గత వారం రోజుల క్రితం గిరిజన మహిళపై ఎల్‌బినగర్ పోలీసులు చేసిన దాడిని సిపి ఖండించారు. గిరిజన మహిళపై దాడిచేయడం సరైంది కాదని, అందుకే ఈ కేసులో ఉన్న ఇద్దరు కానిస్టే బుళ్లపై చర్యలు తీసుకున్నామని, ఎస్ఐని అటాచ్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల ప్రకారం నడుచుకుంటామని, ప్రతి ఒక్క సిసి ఫుటేజ్ లను సమర్పిస్తామన్నారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)**
**నాగర్‌కర్నూల్ జిల్లా**

G2/981/2023 — తేది:08.08.2023
Gaz. No.108/2023

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

**ఫారం-6**
**ప్రాథమిక ప్రకటన**

నాగర్‌కర్నూల్ జిల్లా **బిజినపల్లి** మండలములోని **శాయినిపల్లి** గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 **మార్కండేయ లిఫ్ట్ యొక్క డ్రైజర్ మెయిన్ కెనాల్** గ్రామ పరిధినందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ. 4.01** గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా **మార్కండేయ లిఫ్ట్ యొక్క డ్రైజర్ మెయిన్ కెనాల్** నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని **ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి.** నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు **4.01** గు॥ భూమి **మార్కండేయ లిఫ్ట్ యొక్క డ్రైజర్ మెయిన్ కెనాల్** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్:**
గ్రామము: శాయినిపల్లి — మండలం: బిజినపల్లి — జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర.నెం. | సర్వే నెం./సబ్ డి.నెం. | పట్టా/ఇనాం/ప్రభుత్వ | భూమి వర్గీకరణ | భూసేకరణ విస్తీర్ణం ఎ.సెంట్లు/ఎ.గు. | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణలు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 99 | పట్టా | మెట్ట | 0.08 | బి. మల్లేష్ తండ్రి వెంకటయ్య (0.01)<br>బి. శేఖర్ తండ్రి ఈశ్వరయ్య (0.05)<br>సుబ్బయ్య తండ్రి సంజన్న (0.02)<br>ఇ. సుమలత భర్త రాజారెడ్డి<br>ఇ. మోహన్ రెడ్డి తండ్రి అనంతరెడ్డి<br>సి. శ్రీనివాసులు తండ్రి పాపయ్య<br>కె. అక్కమ్మ భర్త కె. బాలస్వామి<br>ఎస్.వి. సుబ్బరాజు తండ్రి వెంకటరామరాజు<br>కె. బుచ్చన్న తండ్రి బాలకిష్టయ్య<br>ఐ. కోటమ్మ భర్త బొందయ్య<br>కె. సువర్ణ భర్త శ్రీనివాసులు<br>ఐ. లలిత భర్త సుదర్శన్<br>ఐ. నాగయ్య తండ్రి బాలయ్య<br>కె. వెంకటయ్య తండ్రి బాలకిష్టయ్య<br>కె. పెద్దబుచ్చన్న తండ్రి అచ్చన్న<br>మాసిరెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి | 97 | 101/1 | 98 | 100 | లేవు | లేవు | పైప్ లైన్ | 3 |
| 2 | 33 | పట్టా | మెట్ట | 0.11 | కె. శాంతమ్మ భర్త రామకృష్ణ(0.09)<br>బి. చంద్రకళ భర్త బాలపీరు(0.02)<br>జి. గోవిందమ్మ భర్త శ్రీనివాసులు<br>జె. లక్ష్మి భర్త జి. శంకరయ్య<br>జె. రమేష్ తండ్రి సీతరాం<br>జె. సాంబశివుడు తండ్రి సీతరాం<br>జె. సత్యం తండ్రి సీతరాం<br>బి. తిరుపతమ్మ భర్త బాలపీరు<br>జి. రాంబాబు తండ్రి నారాయణ | 35 | 13 | 550 | 32 | లేవు | లేవు | పైప్ లైన్ | 2 |
| 3 | 32 | పట్టా | మెట్ట | 0.20 | కె.శాంతమ్మ భర్త రామకృష్ణ(0.08)<br>కె.యాదయ్య తండ్రి శాంతయ్య(0.02)<br>కె.సైదులు తండ్రి సవారయ్య(0.04)<br>కె.కరుణాకర్ తండ్రి కృష్ణయ్య(0.03)<br>కె.వెంకటస్వామి తండ్రి పాపన్న(0.03)<br>కె. పాపయ్య తండ్రి కుర్మయ్య<br>కె. యాదయ్య తండ్రి శాంతయ్య<br>కె.వెంకటస్వామి తండ్రి పాపయ్య<br>కె. చెన్నమ్మ భర్త చెన్నయ్య<br>కె. సైదులు తండ్రి సవారయ్య<br>కె. శాంతమ్మ భర్త సవారయ్య<br>కె. స్వామి తండ్రి కృష్ణయ్య<br>కరుణాకర్ తండ్రి కృష్ణయ్య<br>కె. స్వామి తండ్రి కృష్ణయ్య<br>ఎస్. సంధ్య భర్త రామకృష్ణ గౌడు<br>కె. శాంతమ్మ భర్త రామకృష్ణ<br>కె. వెంకటస్వామి తండ్రి పాపయ్య | 31 | 26 | 28 | 33 | లేవు | లేవు | పైప్ లైన్ | 5 |
| 4 | 28 | పట్టా | మెట్ట | 0.15 | బి.బిందు భర్త ప్రవీన్‌సాగర్(0.07 1/2)<br>బి.మంజుల భర్త శ్రీశైలం(0.07 1/2)<br>బి. మల్లేష్ తండ్రి శ్రీనివాసులు<br>బి. నరేష్ తండ్రి బి.శ్రీనివాసులు<br>బి. ప్రవీన్ సాగర్ తండ్రి సత్తెన్న | 29 | 27 | [illegible] | 32 | లేవు | లేవు | పైప్ లైన్ | 2 |
| 5 | 281 | పట్టా | మెట్ట | 0.07 | బి.శ్రీశైలం తండ్రి సాతయ్య(0.07)<br>బి. సురేష్ తండ్రి శ్రీనివాసులు<br>బి. అలివేలమ్మ భర్త శ్రీనివాసులు<br>కిష్టయ్య తండ్రి రామయ్య<br>కె. నారమ్మ భర్త పాపయ్య | 279 | 282 | 280 | [illegible] | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| 6 | 280 | పట్టా | మెట్ట | 0.12 | కె.వెంకటస్వామి తండ్రి పాపన్న(0.05)<br>కె.శాంతమ్మ భర్త రామకృష్ణ (0.05)<br>జి.పద్మమ్మ భర్త ఆంజనేయులు(0.02)<br>ఆంజనేయులు తండ్రి చిన్నబాలయ్య<br>లింగయ్య తండ్రి నాగయ్య<br>కె. నారమ్మ భర్త పాపయ్య<br>చిన్న వీరయ్య తండ్రి పాపయ్య<br>చెవ్వ నిరంజన్ తండ్రి చిన్నబాలయ్య<br>చెవ్వ ఆంజనేయులు తండ్రి చిన్నబాలయ్య | 279 | 285 | 276 | [illegible] | లేవు | లేవు | పైప్ లైన్ | 2 |
| 7 | 277 | పట్టా | మెట్ట | 0.15 | లక్ష్మీనారాయణ తండ్రి హనుమంతు(0.05)<br>వెంకటయ్య తండ్రి ఎల్లయ్య(0.06)<br>శ్రీను తండ్రి కుర్మయ్య (0.03)<br>కుర్మయ్య తండ్రి పెద్దసాయన్న(0.01)<br>కె. ఎల్లస్వామి తండ్రి మాసయ్య<br>కె. కృష్ణయ్య తండ్రి మాసయ్య<br>కె. శ్రీనివాసులు తండ్రి మాసయ్య<br>కె. పార్వతమ్మ భర్త చంద్రయ్య<br>బి. పార్వతమ్మ భర్త వెంకటయ్య<br>కురుమూర్త తండ్రి పెద్దసాయన్న<br>ఉ. బాలయ్య తండ్రి ఐచ్చన్న<br>కె. లక్ష్మి భర్త కె. కృష్ణయ్య<br>కె. శ్రీను తండ్రి లక్ష్మయ్య<br>కె. లలితమ్మ భర్త కె. శ్రీను<br>కె. లక్ష్మయ్య తండ్రి కృష్ణయ్య<br>కె. శేఖర్ తండ్రి కృష్ణయ్య<br>కె. లక్ష్మయ్య తండ్రి కృష్ణయ్య<br>లక్ష్మి భర్త నారాయణ | 278 | 276 | 274 | 279 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 276 | పట్టా | మెట్ట | 0.01 | లక్ష్మయ్య తండ్రి చిన్నకొండయ్య(0.01)<br>తిరుపతయ్య తండ్రి చిన్న కొండయ్య<br>చెవ్వ ఆంజనేయులు తండ్రి చిన్న బాలయ్య<br>చెవ్వ నిరంజన్ తండ్రి చిన్నబాలయ్య<br>చెవ్వ రాములు తండ్రి లింగయ్య<br>చెవ్వ మల్లేష్ తండ్రి లింగయ్య<br>గొల్ల వెంకటయ్య తండ్రి కొండయ్య<br>గొల్ల బాలస్వామి తండ్రి కొండయ్య | 277 | 298 | 280 | 275 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 275 | పట్టా | మెట్ట | 0.12 | బి. బీసయ్య తండ్రి కొండయ్య(0.02)<br>బి. రుక్మిణి భర్త కుర్మయ్య(0.02)<br>బి. నారాయణ తండ్రి బీసయ్య(0.02)<br>బి.జయరాజు తండ్రి కొండయ్య(0.03)<br>బి. భీమమ్మ భర్త రాములు(0.03)<br>బి. శ్రీనివాసులు తండ్రి ఎల్లయ్య<br>బి. చిన్ననాగన్న తండ్రి కొండయ్య<br>బి. మల్లేష్ తండ్రి బి. నాగయ్య<br>బి. నరేష్ తండ్రి బి. నాగయ్య<br>బి.తిరుపతయ్య తండ్రి బి.నారాయణ<br>బి. కుర్మమ్మ భర్త వెంకటేశ్వర్లు<br>బి. చెన్నమ్మ భర్త జయరాజు<br>బి. తరుణ్ తండ్రి బి. జయరాజు<br>బి.వెంకటేష్ తండ్రి బి. కొండయ్య<br>బి. జయరాజు తండ్రి చిన్నకొండయ్య<br>బి. కుర్మయ్య తండ్రి చిన్నఎల్లయ్య<br>బి. రాఘవేందర్ తండ్రి బి. వెంకటయ్య<br>బి. పరమేష్ తండ్రి బి. వెంకటయ్య<br>బి. మల్లేష్ తండ్రి బి. నాగన్న<br>బి. రవి తండ్రి బి. నాగన్న<br>బి. కుర్మయ్య తండ్రి చిన్నఎల్లయ్య | 277 | 295 | 273 | 276 | లేవు | లేవు | బావి | 1 |
| 10 | 274 | పట్టా | మెట్ట | 0.15 | టి. శాంతమ్మ భర్త చంద్రయ్య(0.15)<br>కె. మంజుల భర్త మాసయ్య<br>కె. బంగారమ్మ భర్త కుర్మయ్య<br>కె. చిన్నమాసయ్య తండ్రి కొమ్ములయ్య<br>కె. మాసయ్య తండ్రి కురుమయ్య<br>శ్రీను తండ్రి కుర్మయ్య<br>టి. చెన్నయ్య తండ్రి చంద్రయ్య<br>కె. లక్ష్మీ భర్త శేఖర్<br>శ్రీను తండ్రి చిన్న మాసయ్య<br>కురుమూర్తి తండ్రి పెద్దసాయన్న<br>కె. శ్రీనివాసులు తండ్రి మాసయ్య<br>ఎ. ఎల్లస్వామి తండ్రి మాసయ్య | 278 | 273 | 259 | 277 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 259 | పట్టా | మెట్ట | 0.09 | కె. వెంకటరమణ తండ్రి నారాయణరావు (09)<br>కె. వీరయ్య తండ్రి సాయన్న<br>బి. ఆంజనేయులు తండ్రి నాగయ్య<br>సి. అనిత భర్త సి. యాదయ్య<br>వెంకటయ్య తండ్రి సాయన్న<br>యాదగిరి తండ్రి బాలపీరు<br>చంద్రమ్మ చెవిటి భర్త రాములు<br>వెంకటయ్య తండ్రి సాయన్న<br>కావలి లక్ష్మయ్య తండ్రి సాయన్న<br>బి. నారాయణ తండ్రి నాగన్న<br>సి. పుష్పలత భర్త బాలపీరు<br>బి. సత్యన్న తండ్రి రాములు<br>కె. లక్ష్మీ భర్త నర్సింహ్మా<br>సి. అనసూయ భర్త కొండయ్య<br>సి. భారతమ్మ భర్త సాయిలు<br>సి. తిరుపతయ్య తండ్రి సి. రాములు<br>చెవిటి అల్లాజి తండ్రి సుబ్బయ్య<br>చెవిటి యాదయ్య తండ్రి వెంకటయ్య<br>సి. పుష్పవతి భర్త బాలపీరు<br>సి.అంజమ్మ భర్త సి.రామచంద్రయ్య | 278 | 273 | 259 | 277 | లేవు | లేవు | దర్గ | 1 |
| 12 | 257 | పట్టా | మెట్ట | 0.01 | కె. లక్ష్మయ్య తండ్రి సాయన్న(0.01)<br>బి. సత్యన్న తండ్రి రాములు<br>కె. లక్ష్మీ భర్త నర్సింహ్మా<br>కె. వీరయ్య తండ్రి సాయన్న<br>బి. దస్తగిరి తండ్రి నాగన్న<br>బాల్ నాగమ్మ భర్త ఆంజనేయులు | 256/1 | 255 | 256 | 258 | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| 13 | 255 | పట్టా | మెట్ట | 0.12 | కె. వెంకటరమణ తండ్రి నారాయణరావు (0.12)<br>బి. అలివేలమ్మ భర్త నర్సింహ్మా<br>కె. వెంకటరామన్ తండ్రి కె. నారాయణ రావు<br>డి. మల్లేష్ తండ్రి డి. వెంకటయ్య<br>బి.తిరుపతమ్మ భర్త చిన్న కొండయ్య | 256/1 | 255 | 256 | 258 | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| 14 | 251 | పట్టా | మెట్ట | 0.06 | పి. రాములు తండ్రి కుర్మయ్య (0.02 1/2)<br>పి. నాగన్న తండ్రి కుర్మయ్య (0.02 1/2)<br>జి.లక్ష్మమ్మ భర్త లక్ష్మయ్య (0.01)<br>బి. దస్తగిరి తండ్రి నాగన్న<br>అంజనమ్మ భర్త లక్ష్మయ్య<br>జి. ఉత్తరయ్య తండ్రి జి. శంకరయ్య<br>జి. ఎల్లయ్య తండ్రి శంకరయ్య<br>జి. నాగయ్య తండ్రి యల్లయ్య | 257 | 254 | 251 | 259 | లేవు | లేవు | లేవు | లేవు |
| 15 | 256 | పట్టా | మెట్ట | 0.04 | జి.లక్ష్మమ్మ భర్త లక్ష్మయ్య(0.04)<br>ఆర్. రాము తండ్రి ధన్‌సింగ్<br>ఆర్. లాల్‌సింగ్ తండ్రి ధన్‌సింగ్<br>ఆర్. చంద్రు తండ్రి ధన్‌సింగ్<br>ఆర్. లింబ్యా తండ్రి ధన్‌సింగ్<br>ఆర్. నార్య తండ్రి ధన్‌సింగ్<br>ఆర్. దాక్యా తండ్రి ధన్‌సింగ్ | 250/2 | 251/1 | 257 | 257 | లేవు | లేవు | లేవు | లేవు |
| 16 | 258 | పట్టా | మెట్ట | 0.13 | కె. వెంకటస్వామి తండ్రి పాపన్న (0.02 1/2)<br>కె. వెంకటరమణ తండ్రి నారాయణ రావు (0.02 1/2)<br>బి.శ్రీను తండ్రి నాగన్న(0.02 1/2)<br>బి. వీరయ్య తండ్రి సాయన్న (0.02 1/2)<br>కె.లక్ష్మయ్య తండ్రి సాయన్న(0.03)<br>బి. సత్యన్న తండ్రి రాములు<br>కె.వెంకటస్వామి తండ్రి సత్యయ్య<br>బి. దస్తగిరి తండ్రి నాగన్న<br>కె. లక్ష్మి భర్త నర్సింహ్మా<br>బి. వెంకటమ్మ భర్త పెద్దకొమ్ములయ్య<br>బి. తిరుపతమ్మ భర్త చిన్నకొండయ్య<br>బాల్ నాగమ్మ భర్త ఆంజనేయులు<br>బి. అలివేలమ్మ భర్త నర్సింహ్మా<br>డి. మల్లేష్ తండ్రి డి. వెంకటయ్య | 278 | 260 | 255 | 274 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 4.01 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టరు, నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, **యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా **ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ సందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వం, నీటిపారుదల శాఖ G.O.Ms. No. 51 తేది: 25/07/2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము - III అనగా సామాజిక ప్రభావిత అధ్యయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపు ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే.) (FAC) యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ — సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్ — సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO. 554/LA/PP-ADVT/PUB/2023-24

వినడం నేర్చుకుంటే అవివేకుల మాటలలో కూడా అనేక యదార్థాలు లభిస్తాయి.

-కొల్లపర పాండురంగారావు


# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన

ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు అదుపు ఆజ్ఞా ఉండదు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతుందేమోననిపిస్తున్నది. హైదరాబాద్ నగరాన్ని అడ్డాగా మార్చుకొని భిక్షాటనే సంపాదన మార్గంగా మలుచుకున్న అంతర్‌రాష్ట్ర ముఠాను నగర పోలీసులు మొన్న శనివారం పట్టుకున్నారు. పిల్లలు, దివ్యాంగులనుయాచన వృత్తిలోకి దింపుకున్న ముఠాను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కర్ణాటకలోని గుల్బర్గా ప్రాంతం నుంచి వచ్చి ఇరవై మూడు మందితో భిక్షాటన చేయిస్తున్న ముఠా నాయకుడు ఒకరిని అరెస్టు చేసినట్లు దక్షిణ మండల పోలీసులు వెల్లడించారు. అప్పటి నుంచి జరుగుతున్న దాడుల్లో పదుల సంఖ్యలో ఇలాంటి ముఠాలు పట్టుబడుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో జరిపిన దాడుల్లో పట్టుబడిన ముప్పైమంది యాచకులను పునరావాస కేంద్రాలకు పంపించారు. వాస్తవంగా తెలుగు రాష్ట్రాల్లో భిక్షాటనే వృత్తిగా జీవించే వారి సంఖ్య పెరుగుతున్నా చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు, వాటి అమలు విషయంలో మాత్రం పట్టించుకోవడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే భిక్షాటనకు మించిన లాభసాటిగా ఉండే వృత్తి, వ్యాపారం మరొకటి లేదనే చెప్పొచ్చు. ఎందుకంటే పెట్టుబడి ఉండదు. నష్టాలువచ్చే అవకాశం లేదు. సర్వకాల సర్వఅవస్థలయందు ఈవృత్తి ఆగేపరిస్థితి రాదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా దీనికి ఢోకా ఉండదు. అందుకే ఈ వృత్తిలోనికి దిగినవారు ఎవరైనా వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు. వదిలిపెట్టరు. కాకపోతే ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటివ్వకుండా వాటిని త్యాగం చేయగలిగితే, పట్టించుకోకపోతే ఇంతకు మించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. విధివంచనకు గురై అంగవికలురై మరే పని చేయలేక, పొట్టగడవక, నా అనేవారు లేక, మరో గత్యంతరం లేక భిక్షాటనవైపు మొగ్గు చూపుతున్నవారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతో ఇంతో సహాయం చేయవచ్చు. అలాంటి వారికి చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటి మానవుడిగా చేతనైనంత సహాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దానిని ఆసరాగా చేసుకొని కాళ్లు, చేతులు అన్నీ సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చివేశారు. చిన్న పిల్లలను, వృద్ధులను సమీకరించి ఈ వృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు.వీటి వెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయి.తీవ్ర కరవుతో అన్నానికి జరక్క అల్లాడుతున్న రాష్ట్రాల్లోని దుర్భిక్షప్రాంతాలకు ఈముఠాలు వెళ్లి అక్కడి నుంచి పదేళ్లలోపు పిల్లలను తీసుకు వస్తున్నారు. వారి తల్లిదండ్రులకు అంతో ఇంతో ముట్టచెప్పే కాంట్రాక్టుగా ఈ వృత్తిలోకి దించుతున్నారు. వారికిచింపిరి బట్టలు తొడిగి ఉదయాన్నే వివిధకూడళ్ల వద్ద దించితిరిగి సాయంత్రం బస్సుకు తీసుకువస్తున్నారు. తాజాగా పోలీసుదాడుల్లో మరికొన్ని విస్తుపోయే విషయాలు బయట పడ్డాయి, పడుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున యాచకులు తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్నారు. పొరుగునున్న రాష్ట్రాల్లో భిక్షాటన అంతగా లాభదాయకంగా లేదని, ముఖ్యంగా ఇక్కడి ప్రజలు ఔదార్యం, దానగుణం ఎన్నదగినవని ఆ యాచకులే పోలీసుల దర్యాప్తుల్లో ఎన్నోసార్లు వెల్లడించారు. దీనికితోడు కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా చట్టం లేదని కాదు. హైదరాబాద్‌ను యాచకరహిత నగరంగాతీర్చిదిద్దేందుకు ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి. 1970 నుంచి ఆ కోణంలో ప్రభుత్వం ఆలోచించి అనేక తర్జనభర్జనల అనంతరం 1977లో భిక్షాటన నిరోధక చట్టాన్ని రూపొందించారు. కానీ దాన్ని అమలు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రాష్ట్ర హైకోర్టుకూడా ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించింది. భిక్షాటన వృత్తిని నియంత్రించేందుకు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం బహిరంగ విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్రస్థాయి ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రతి ఆరుమాసాలకు ఒకసారి ఈ చట్టం అమలు తీరును సమీక్షించాలని నిర్ణయించారు. ఆ కమిటీలో హోంశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, పంచాయతీ రాజ్, వైద్యఆరోగ్య శాఖను, ప్రిన్సిపల్ సెక్రెటరీలు, ఆర్థిక శాఖ కార్యదర్శి తదితరులు సభ్యులుగా ఉంటారు. అలాగే ప్రతి జిల్లాల్లోనూ జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లాస్థాయి సలహా సంఘాన్ని ఆర్డీఓ ఛైర్మన్‌గా, రెవెన్యూ డివిజన్ స్థాయిలో స్థానిక అడ్వయిజరీ కమిటీల్లో వివిధ శాఖల అధికారులతో పాటు పోలీసు అధికారులను కూడా భాగస్వామ్యం చేశారు. అయినా అవన్నీ కాగితాలకే పరిమితమైపోయాయి. చిన్న పిల్లలతో ఈవ్యాపారం చేయిస్తున్న వారు మరింత లాభదాయకంగా మార్చుకునేందుకు ఆ పిల్లలను బలవంతంగా అంగవికలురుగా మారుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు నేరాలు పెరిగే అవకాశాలున్నాయి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టం చేసి అమలు చేసేందుకు శ్రీకారం చుట్టాలి. అలాగే మరో దారి లేక యాచకులైనవారి సంక్షేమాన్ని పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.



యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసి వచ్చింది.

రామకృష్ణ పరమహంస



పరుల దయ కోరడం అంటే తన స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే అవుతుంది.

మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



### మహిళలకు ప్రాధాన్యమివ్వండి

కోయిల ముందే కూసినట్లుగా కెసిఆర్ గారు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించారు. చాలా వరకు ప్రస్తుతం వున్న వారికే కేటాయించారు. కానీ మహిళల సంఖ్య చూస్తే అత్యంత తక్కువ. గత రెండు ఎన్నికలలో కూడా మహిళల సంఖ్య చాలాతక్కువ.గతంలో ఎం.ఎల్‌సి కవిత చట్టసభలలో మహిళలకు 30 శాతం రిజర్వేషన్స్ కల్పించాలని ఢిల్లీలో ధర్నాచేసి చాలామంది అనుకూల మహిళానాయకులను రప్పించుకున్నారు. ఎంతో కొంత చైతన్యం తీసుకువచ్చారు. చాలా సంతోషం. కానీ ఆ స్ఫూర్తి ఢిల్లీలోనే వదిలినట్లు తెలుస్తుంది. నిన్న ప్రకటించిన బిఆర్ఎస్ జాబితాలో ఎంత మంది మహిళలకు చోటుదక్కింది? 30శాతంఉందా? సగానికి పైగా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నప్పుడు కేవలం పదిలోపే అవకాశమా? ఎంత అన్యాయం? పార్టీలోని మహిళలు ఎందుకు మౌనంగా ఉన్నారు?తమ అధిష్టానం ఎక్కువ మంది మహిళల కోసం ఎందుకు పోరాడ లేదు? కొంత మంది చేసేమహిళల కోసంపోరాటం కేవలం ప్రచారానికేనా?చిత్తశుద్ధి లేదా?చట్టసభలలోమహిళలకు ఎప్పుడుప్రాధాన్యం వస్తుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ జిల్లా

### అధికారులను నియమించాలి

చాలా మండలాలకు రెగ్యులర్ మండల విద్యాధికారులు లేరు. చాలా చోట్ల సీనియర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జ్ విద్య అధికారులుగా కొనసాగుతున్నారు. ఇన్‌ఛార్జ్ వల్ల రెండు పడవలపై ప్రయాణం అన్న విధంగా పరిస్థితి మారింది. ఒక వైపు పాఠశాలనిర్వహణ,మరోవైపు మండలంలోని పాఠశాలల సందర్శన,మధ్యాహ్నభోజన పథకం పరిశీలన,నివేదికలు సకాలంలో ఉన్నత అధికారులకు పంపడం, ప్రైవేట్ పాఠశాలల తనిఖీ ఇవన్నీ కత్తిపై సాములా మారాయి. కొన్ని చోట్ల రెండు, మూడు మండలాలకు ఒక్కరే యంఇఒగా కొనసాగుతున్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలి. ప్రతి మండలానికి ఒకే యంఇఒను నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి

నేటి కాలంలో యువత ఎక్కువగా కులాంతర వివాహాలు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు.లింగ నిష్పత్తికారణం అబ్బాయిలసంఖ్య కంటే అమ్మాయిల సంఖ్య తక్కువగా ఉండటం వలన కులాంతర వివాహాలపై చూపుపడింది.ప్రేమ వివాహాలు కూడా కులనిర్మూలనకు దోహదపడుతుంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి.

-ఆర్. శశికుమార్, నల్గొండజిల్లా

### నిప్పుతో చెలగాటం

భారతదేశ సరిహద్దుల్లో చైనా,పాకిస్థాన్, తదితర దేశ ఉగ్రవాదులు, సైనికులు, పదేపదే మన భూభాగంలోకి చొచ్చుకు రావడం కవ్వింపు చర్యలు చేపట్టడం క్షమించరానిది. డ్రోన్ల ద్వారా అప్పుడప్పుడు కలకలం సృష్టించి, ప్రాణనష్టం, ఆస్తినష్టం చేయడం పరిపాటి. శాంతికి మారు పేరయిన మన సహనాన్ని పరీక్షించడం జవాన్‌లపై, భూభాగంపై కానీ కయ్యానికి కాలు దువ్వుతుండడంఎంతమాత్రం సహించేది లేదని ప్రధానమంత్రి, రక్షణ మంత్రి ఘాటుగా స్పందించారు. ఇక నుంచయినా నిప్పుతో చెలగాటం ఎంత చేటో గ్రహించగలరు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

### ఆధ్యాత్మిక విలువ ఆధారిత విద్య

ఒక వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ అతి ముఖ్యమైనది. అతని భవిష్యత్తును నిర్దేశం చేస్తూ అతని వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసి రూపుదిద్దేది ఈ దశే. ఆధ్యాత్మిక ఆదర్శమే ఎల్లప్పుడూ భారత్ స్వభావం, ఆకాంక్ష. ఆత్మశక్తితో జీవితాన్ని జయించడం మన ఆదర్శం.దైవ అభివృద్ధికి జరిగే ప్రయత్నంగా ప్రపంచాన్ని అంగీకరించాలి. ఇంతవరకు సాధించని అభివృద్ధికై జరిగే ప్రయత్నంగా ఆధ్యాత్మిక విద్యాకృషిని అంగీకరించాలి. సత్యం, వెలుగు, ధర్మ, ఆత్మశక్తితో మన విద్యావిధానం పోత పోయాలి. ఆధునిక పోకడలను ఆకలింపు చేసుకుంటూనే మానవతా విలువలు పెంపొందించే పాఠ్యప్రణాళికలను సిద్ధం చేయాలి. ఆత్మనిర్భర్ భారత్‌శక్తితో యువత ముందుకుసాగాలి. ఈ విషయాన్ని సదా మననం చేసుకోవాలి. ఈ గొప్ప పరివర్తన దిశగా పనిచేయడం భారత్‌కే సాధ్యం. వ్యక్తికొరకు అతని వికాసం కోసం అంతర ఆధ్యాత్మిక జీవనాన్ని భారత్ ఆవిష్కరణ చేసింది. కనుక ఇప్పుడు జాతికి సమగ్ర సాముదాయక విద్యారూపాన్ని ఆవిష్కరించడం, మానవాళికి నూతన ఆధ్యాత్మిక, శాస్త్రీయ విద్యతోపాటు సామాజిక న్యాయాన్ని అందించాలి.

-డా. ముట్నూరు ఉపేంద్రశర్మ, శ్రీకాకుళంజిల్లా

### వృద్ధులను కాపాడండి

కంటికి రెప్పలా కాపాడాల్సిన జననీ జనకులను వృద్ధాశ్రమాల పాలు చేస్తున్నారు కొంత మంది సుపుత్రులు. తమ కష్టార్జితంతో రెక్కలు ముక్కలు చేసుకొని తమ పిల్లలకు బంగారు భవిష్యత్తునుఅందించిన తల్లిదండ్రుల పట్ల అత్యంత బాధ్యతారాహిత్యంగా కర్కశంగా వ్యవహరిస్తున్నారు. నేటి తరం యువత కళ్లు తెరచి జరుగుతున్న దారుణాలను చూసిచూడనట్లుగా వ్యవహరించకుండా వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ వారికి ఉన్నంతలో ఎలాంటి లోటు లేకుండా చూడాల్సిన కనీస ధర్మం బాధ్యత యువత భుజస్కంధాలపై ఉంది.

- బి.మధుపాళి, నంద్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిజెపి ముందు ప్రాంతీయ పార్టీలు నిలబడగలవా?

**నేడు దేశంలో నెలకొన్న రాజకీయ పార్టీల పనితీరు బిజెపిని ఎదుర్కోవాలంటే తప్పక కాంగ్రెస్ సహకారం కావాలనే విషయం అర్థం చేసుకొన్నారు. కానీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఎన్నికల అనంతరం పొత్తులకు ఎదురుచూస్తున్నాయి. అందువలననే దేశ రాజకీయాలలో బలంగా బిజెపిని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలకు సత్తా సరిపోవడంలేదు. ఈ అంశం అన్నిపార్టీలు గ్రహించినా జాతీయ స్థాయిలో ఐక్యత కనపరచటం లేదు.**

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

భారత రాజకీయాలలో బిజెపి పార్టీ ఏకసామ్య ధోరణులకు ప్రాంతీయ పార్టీలు, కాంగ్రెస్ పార్టీ నిలబడగలవా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. బిజెపి తన లోపాలతో ప్రాంతీయ పార్టీలకు, కాంగ్రెస్‌కు మార్గాన్ని సులభం చేస్తుంది. తప్పు మీద తప్పు చేసుకొంటూ తన ఓటమిని కొనితెచ్చుకొంటుంది. నరేంద్రమోడ, అదానీ అనుబంధం నేటిది కాదు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఇదే తరహాలో అదానికే రాష్ట్ర కాంట్రాక్టులన్నీ కట్టబెట్టడం. అదానిని చైనా కంపెనీలకు పరిచయం చేసి గుజరాత్-చైనాల మధ్య జరిగిన వాణిజ్య వ్యాపారా ఒప్పందాలు అన్నీ ముఖ్యమంత్రి వ్యాపారవేత్త అదానికే కట్టబెట్టడం జరిగింది. ఆ రీతిలోనే 2014లో మోడీ ప్రధాన మంత్రి అయినాక మొత్తం దేశంలోని కాంట్రాక్టులన్నీ ఆయిల్ ఎగుమతులు, ఆయిల్ ఉత్పత్తులు, ఓడరేవులు, విద్యుత్ ప్రాజెక్టులు, ఉక్కు దిగుమతులు, బొగ్గు దిగుమతులు అన్నీ అదానికే కట్టబెట్టి తన పార్టీ కావలసిన నిధులలో రూ.35,000 కోట్లు సమకూర్చినట్లు ఫండింగ్ లెక్కలు తెలుపుతున్నాయి. ఇక దేశంలో బిజెపిని ఎదుర్కొనగల సత్తా ఉన్న పార్టీ మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో బిజెపిని ఢీకొట్టగల సత్తా ఉన్నా బిజెపి 2018లో యిచ్చిన స్లోగన్ 'ముక్త్ కాంగ్రెస్' ద్వారా కాంగ్రెస్‌ను బిజెపిని ఎదుర్కొనే శక్తి లేకుండా చేస్తుంది. ఎన్నికలలోగానీ, పొత్తులలో గానీ కాంగ్రెస్‌ను ఎదగకుండా అవకాశాలన్నింటినీ లాగేసుకుంటుంది. కాంగ్రెస్ సరైన సమయంలో గట్టిగా తన అవకాశాలను అందిపుచ్చుకోవటంలో వెనుకబడిపోవడంతో ఆయా రాష్ట్రాలలో అధికారాన్ని చేజార్చుకొంటుంది. అదే బిజెపి తన అధికారంతో వీలులేకపోయినా ప్రాంతీయ పార్టీలలో దూరిపోయి నేనే ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్నామని చాటుకొంటుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలను కోల్పోయింది, కోల్పోతుంది. ఉదా: ఈశాన్య రాష్ట్రాలలో నాగాలండ్, మేఘాలయ, త్రిపుర తదితర రాష్ట్రాలలో కాంగ్రెస్ స్థితిని నిలబెట్టలేకపోవడంతో బిజెపి ఆయా రాష్ట్రాలలో దూరిపోతూ అందుకు కారణం కాంగ్రెస్ పాత తరం నాయకుల అలసత్వం, చేతగానితనం, సమయస్ఫూర్తితో సరైన సమయంలో స్పందించకపోవడం. కాంగ్రెస్ నూతన తరం నాయకత్వాన్ని స్వాగతించి అధికారాన్ని కట్టబెట్టటంలో వెనుకాడదంగా చెప్పవచ్చు. కాంగ్రెస్ అధినాయకత్వం నమ్ముకున్న నాయకులు చురుకుదనంతో వ్యవహరించకపోవడంతో చేతికి వచ్చిన అవకాశాలను కూడా నిలుపుకోలేకపోవడం. కాంగ్రెస్ గాంధీ, నెహ్రూల వారసులు ప్రత్యక్షంగా రాజకీయ రంగంలోకి దిగి పరిస్థితులను చక్కదిద్దుకోలేని నిస్సహాయత, అజ్ఞానం అని చెప్పక తప్పదు.ఇంకా కాంగ్రెస్ నాయకత్వం దేశంలో అధికారంలో ఉన్నామని భ్రమ నుండి బయట పడకపోవడమే ఇందుకు కారణం. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సోనియా గాంధీ చుట్టూ వున్న నాయకులు తెలివిగా, సమయస్ఫూర్తితో బిజెపిని జాతీయ స్థాయిలో ఎదుర్కొనకపోవడం. గతంలో కాంగ్రెస్ అంటే పరిస్థితులు వాటంతటవే సర్దుకొనేవి. నేడు అలా జరగదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వం నిధులు రాష్ట్రాలకు అందించటం లేదు. దాంతో రాష్ట్రాలలో బిజెపినిగానీ, ప్రాంతీయ పార్టీలనుగానీ ఎదు



ర్కోవటంలో కాంగ్రెస్ సత్తా చూపటం లేదు. అందుకే కాంగ్రెస్ తన బలాన్ని పెంచుకోవటానికి ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకొని ముందుకుపోవాల్సిన స్థితి ఏర్పడింది. ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌ను జాతీయ పార్టీగా చూస్తూ పొత్తుకు వెనుకాడుతున్నాయి. అంతేగాక కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉంటే ప్రాంతీయ పార్టీల మనుగడ చిక్కుల్లో పడుతుందని భావించి ఆచి తూచి కాంగ్రెస్ పొత్తుకు ముందుకు వస్తున్నాయి. నేడు దేశంలో నెలకొన్న రాజకీయ పార్టీల పనితీరు బిజెపిని ఎదుర్కోవాలంటే తప్పక కాంగ్రెస్ సహకారం కావాలనే విషయం అర్థం చేసుకొన్నారు. కానీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఎన్నికల అనంతరం పొత్తులకు ఎదురు చూస్తున్నాయి. అందువలననే దేశ రాజకీయాలలో బలంగా బిజెపిని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలకు సత్తా సరిపోవడంలేదు. ఈ అంశం అన్నిపార్టీలు గ్రహించినా జాతీయ స్థాయిలో ఐక్యత కనపరచటం లేదు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎం.పి, యువనేత రాహుల్ గాంధీని పరువునష్టం కేసులో ఇరికించి కోర్టు ద్వారా ఎం.పి.గా తొలగించడం, 2 సంవత్సరాలు జైలు శిక్ష విధించడం, ఢిల్లీలో రాహుల్‌గాంధీ నివాసాన్ని ఖాళీ చేయించడం ద్వారా బిజెపియే కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడానికి అవకాశాలను కల్పించినట్లయింది. బిజెపి అక్రమ చర్యను ఎండగడుతూ వచ్చిన విమర్శలను ప్రధాని మోడీ ఎదుర్కోలేక రాహుల్ గాంధీని లోక్‌సభ సభ్యత్వం నుండి బహిష్కరణకు అతివేగంగా గురిచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎం.పి.రాహుల్ గాంధీ లాంటి బర్తరఫ్ ఏ పార్టీ కైనా జరగవచ్చు. ఇది అప్రజాస్వామికం, నియంతృత్వం చర్య అని దేశంలోని ప్రాంతీయ పార్టీలు 15 కలిసి కాంగ్రెస్‌తో కలిసి బిజెపిని ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా పని చేయడానికి ముందు కువచ్చాయి. అదే సత్తా 2024 సాధారణ ఎన్నికలలో ఐక్యత చూపించినట్లయితే కేంద్రంలో అధికారాన్ని దక్కించుకోవటం చాలా సులువవుతుంది. బిజెపి నియంతృత్వ ధోరణిని, అప్రజాస్వామికంగా కేంద్ర స్వయంప్రతిపత్తిగల సంస్థలో ఈ.డి, సి.బి.ఐ.లను బిజెపిని తనను వ్యతిరేకించిన వారిపై దాడులు జరిపించి, భయపెట్టి నోరుమూయించడం/బిజెపిలో చేరేటట్లు ప్రేరేపించడం వంటివి చేయడం అసంబద్ధం, అన్యాయం. ప్రాంతీయ పార్టీల మీద, కాంగ్రెస్ మీద అక్కసు కురిపిస్తూ ప్రతిపక్షం ఎదగకుండా చేయడం సబబు కాదు. మైనారిటీలో ఉంటే బిజెపి ఎలాంటి చర్యలకైనా పాల్పడవచ్చు. బిజెపిబలమైన జాతీయ పార్టీగా ఎదిగాక కూడా దుశ్చర్యలకు పాల్పడరాదు. ఏదిఏమైనా బిజెపియే ప్రతిపక్ష పార్టీలకు అవకాశాలు కల్పిస్తుంది. అందులో పెద్ద నోట్లరద్దు, రాఫెల్ అక్రమాలు, జమ్ముకాశ్మీరు విభజన ప్రకరణం రద్దు చేయడం, ప్రభుత్వ సంస్థలను, ఆస్తులను ప్రయివేటు వారికి అమ్మకం, ప్రభుత్వ సొమ్మును దోచిపెట్టడం, గుజరాత్ వ్యాపారుల అప్పుల రద్దు, బిజెపి ఎగ్జిస్టెన్స్ కోసం పాకులాడడం, ప్రాంతీయ పార్టీల డొమైన్‌లో చొరబడడం వంటి చర్యలు బిజెపియే ప్రతిపక్ష పార్టీలకు బలాన్ని అందిస్తుంది. అదానికి ఆస్ట్రేలియా, శ్రీలంకలో బొగ్గు విద్యుత్ కాంట్రాక్టులు లభ్యమయ్యేలా చేయడం. ప్రతిపక్ష పార్టీల మీద ఇ.డి, సిబిఐ కేసులు, కక్షపూరితంగా బనాయించి అరెస్టులు చేయడం, ఇది గత పదిసంవత్సరాల బిజెపి.బెదిరించి, అదిరించి నాయకులను తమ బిజెపిలో చేర్చుకొంటుంది. ఈ స్థితి నుండి బయట పడాలంటే ప్రతిపక్షాలు బిజెపికి లొంగిపోవాలి. అలా అనిపొరులు తటాయిస్తున్నారు.కనుక జాతీయ పార్టీల కలయికతో బిజెపిని అధిగమించాలని చర్చలు, ప్రొటెస్టు సమావేశాలు నిర్వహించి బిజెపికి దీటుగా నిలబడి ప్రజాస్వామ్యం ఇండియాలో పునరుద్ధరించాలనే గట్టి ప్రయత్నంలో ఉన్నాయి. ●

# జనారణ్యంలోకి వన్యమృగాల వలస!

ఐ.పి.రావు

ఇటీవల కాలంలో మన తెలుగు ఉభయ రాష్ట్రాల్లో దినపత్రికల్లో, దూరదర్శన్ అనేక ఛానెల్స్‌ల్లో జనావాసాలపై జంతువులు దాడి చేస్తున్న సంఘటనలు నిరంతరం నిర్విరామంగా ప్రసారం చేయడం జరుగుతుంది. గత వారంలో తిరుపతి కాలినడక మార్గంలో చిరుతదాడిలో చిన్నారి మరణించడంతో యావత్ ప్రజలు దుఃఖంలో మునిగిపోయారు. దీంతో ఈ వన్యమృగాలు సంచారం పట్ల ప్రభుత్వం, ప్రజలు దృష్టి పెట్టారు. గత శతాబ్ద కాలంగా దాదాపు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చాలా నివాస గృహాలు, పొలాలపై వానరాలు, ఏనుగులు దాడులుచేస్తూ ఇటు మనుషులు, అటు వంటచేలు దెబ్బతింటున్న మాట వాస్తవం. ఇక వీధికుక్కలు దాడులు చెప్పనవసరం లేదు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కొద్దీ పాముకాటు కూడా ఎక్కువగా నమోదు అవుతూ ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. దీనికితోడు ప్రస్తుతం అడవుల్లో సంచరించే పులులు, సింహాలు, చిరుతల ఎలుగుబంటి వంటి క్రూరమృగాలు వాటి నివాస స్థావరాలు అయిన అడవులను వదిలి జనావాసాలపైకి రావడం చర్చనీయాంశం అయింది. ముఖ్యంగా దట్టమైన అడవులు కొండలు గుట్టలు మధ్య నివసించే ఈ మృగాలు ఈ రోజు గ్రామాల్లోకి, పట్టణాల్లో నగరాల్లో ఎక్కువగా రాత్రి పూట సంచరిస్తూ అనేక మందిని గాయపరుస్తూ, కొంత మంది మృతికి కారణం అవడానికి కారణం ఏమిటి? సూక్ష్మంగా పరిశీలిస్తే అభివృద్ధి పేరుతో అడవులను ధ్వంసం చేయడమే అని తెలుస్తోంది. అడవుల్లో రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. మంచిదే కానీ ఇదే సాకుతో మొత్తం అడవులను నరికి మైదానాలుగా మార్చడం సబబా? పర్యావరణం జీవవైవిధ్యం దెబ్బతింటుంది అని గ్రహించాలి. దంతో ప్రయాణికుల రద్దీ పెరిగింది. అదే సమయంలో టూరిజం పుంజుకుంది. అనేకమంది విహారయాత్ర లకు సిద్ధపడుతున్నారు. కొండలు కోనలు దర్శించడానికి ముందు కు వస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పర్యా టకానికి ప్రాధాన్యత ఇస్తుంది. దీంతో అటవీ ప్రాంతంలో కొత్త కొత్త భవనాలు రిసార్ట్‌లు, హోటల్స్ నిర్మిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం కోసం, పని ఒత్తిడి నుంచి రిలాక్స్ అవడానికి అనేక మంది వీకెండ్, సెలవుల్లో కుటుంబ సభ్యులతో, స్నేహితులతో వివిధ పర్యాటక ప్రదేశాలు ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో పర్యటించడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. దీంతో అడవులు నరికి వేత ఎక్కువగా ఉంటుంది. ప్రైవేటీకరణ ఆధునీకరణ పేరుతో కార్పొరేట్ వ్యక్తులు మొత్తం అడవులను నిర్వీర్యం చేస్తున్నారు. దీంతో వన్యమృగాలకు నివాస ప్రాంతాలు కరవయ్యాయి. దీనికి తోడు, వాటికి కావలసిన ఆహారం జింకలు, దుప్పులు వంటివి లభ్యంకాకపోవడంతో జనావాసాలపైకి చొచ్చుకు వస్తున్నాయి. ఇక ముఖ్యంగా అడవుల్లో అక్రమ మైనింగ్ జరుగుతుంది. రంగు రాళ్లు, విలువైన ఖనిజాల కోసం అడవులను ధ్వంసం చేస్తున్నారు. మరీ ముఖ్యంగా 'ఎర్రచందనం' అక్రమార్కులు తిరుపతి చుట్టుపక్కల ఉన్న అడవులను నిర్మూలిస్తున్నారు. ఇటువంటి అక్రమార్కులకు, స్మగ్లర్లకు అనేక రాజకీయ నాయకులు అండదండలు ఉండడంతో ఈ అడవులు దోపిడీకి అంతులేకుండాపోతుంది. చివరికి అడవుల్లో నివసించే జంతువులు మనుషులపై దాడి చేస్తున్నాయి. మన ఆవాసాలను ఆక్రమించడానికి వస్తున్నాయి. తస్మాత్ జాగ్రత్త. ముఖ్యంగా ప్రభుత్వాలు అటవీ సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. అటవీ చట్టాలను సక్రమంగా అమలు చేయాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి.అటవీ సరిహద్దు ప్రాంతంలో ఫెన్సింగ్‌ను బలోపేతం చేయాలి.అటవీ పోలీసు, నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి. అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ఖాళీ పోస్టుల భర్తీ చేయాలి. నూతన టెక్నాలజీ, సాధనాలు ఆయా సిబ్బందికి అందించాలి. ముఖ్యంగా పుణ్యక్షేత్రాలు, సందర్శనా ప్రదేశాలువద్ద రక్షణ భద్రత కల్పించాలి. అదే సమయంలో ప్రజలు కూడా అప్రమ త్తంగా ఉండాలి. తమతో వచ్చే పిల్లలు, వృద్ధులను తమతో పాటు దగ్గర ఉంచుకొని ప్రయాణం చేయాలి. ప్రజలు ప్రభుత్వం, ఆయా అధికారులు ఇచ్చే సూచనలు సలహాలు పాటించి, శుభయాత్రగా తమతమ పర్యటనలు ముగించాలి. ముమ్మాటికీ జంతువులు మనుషులపై దాడి చేయడానికి ప్రధాన కారణం అడవులను ధ్వంసం చేయడమే అని అందరూ గ్రహించాలి. అడవుల మనుగడపై మానవ మనుగడ ఆధారపడి ఉంటుందని గ్రహించాలి. ●

# చైతన్యంతోనే వినియోగదారుల హక్కుల రక్షణ

డాక్టర్ పి.ఎస్.చారి


వినియోగదారు హక్కు అనేది ఒక నిర్వచనం ప్రకారం వినియోగదారుడు ఉపయోగిస్తున్న వస్తువు నాణ్యత, పరిమాణం, శక్తి, స్వచ్ఛత, ధర ప్రమాణాలకు సంబంధించి తగిన సమాచారాన్ని కలిగి ఉండడమే కాక వినియోగదారుగా ఏదైనా దుష్ప్రవర్తనకు వ్యతిరేకంగా రక్షించబడే హక్కు. వినియోగదారులు మార్కెట్లో రాజుగా చెప్పబడుతున్నందున అతను ప్రాథమిక అవసరాల హక్కు, భద్రతా హక్కు, సమాచార హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, ప్రాతినిధ్య హక్కు, పరిహారంపొందే హక్కు, విద్యా హక్కు,ఆరోగ్యకరమైన పర్యావరణహక్కు పేరుతో ఎనిమిది హక్కులను వినియోగించుకోవాలి. ప్రముఖ అమెరికన్ రాజకీయ కార్యకర్త రచయిత రాల్ఫ్ నాడెర్ అనే మేధావిని వినియోగదారుల ఉద్యమ పితామహుడుగా పేర్కొంటారు. 40 సంవత్సరాలుగా కన్స్యూమర్ ఇంటర్నేషనల్ సంస్థ వినియోగదారుల ఉద్యమాన్ని కలిపి జరుపుకోవడానికి ప్రచారాన్ని నిర్వహిస్తోంది. వినియోగదారులను ప్రభావితం చేసే సమస్యలపై ప్రపంచవ్యాప్త చర్యను సమీకరించడంలో సహాయపడటానికి వినియోగదారుల అంతర్జాతీయ సభ్యులు ప్రతి సంవత్సరం ప్రచార అంశాన్ని ఎంచుకోవడానికి సహాయంచేస్తారు. వినియోగదారుల హక్కుల సారాంశంగా 2018లో డిజిటల్ మార్కెట్ ప్లేస్‌లను ఫెయిరర్ చేయడం,2019లో విశ్వసనీయ స్మార్ట్ ఉత్పత్తులు, 2020లో సస్టయినబుల్ కన్స్యూమర్, 2021లో ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కోవడం, 2022లో ఫెయిర్ డిజిటల్ ఫైనాన్స్, 2023 వినియోగదారులకు సాధికారత కల్పించేలా నిర్ణయించారు. కన్స్యూమర్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రభుత్వ విధానం, కార్పొరేట్ ప్రవర్తనలో మార్పులను సాధించడానికి ప్రయత్నిస్తుంది. అదే సమయంలో వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహనను పెంచుతుంది. దీని ప్రచారాలు తరచుగా వినియోగదారుల న్యాయం, రక్షణ,ఆహార విధానం, డిజిటల్ వినియోగదారు హక్కులు స్థిరత్వం వంటి అంశాలపై ఉంటాయి. జంక్‌ఫుడ్ మార్కెటింగ్, అనైతిక ఔషధ ప్రమోషన్, కార్పొరేట్ సామాజిక బాధ్యత, ప్రభుత్వాల అనైతిక లేదా నిలకడలేని ప్రవర్తన వంటి సమస్యలపై కూడా కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ప్రచారం చేసింది. 1980ల నాటికి ప్రపంచవ్యాప్తంగా వినియోగ వస్తువుల పరిశ్రమలో గణనీయమైన పురోగతి, విస్తరణ జరిగింది. ఇది వివిధ రకాల వినియోగ వస్తువులను మార్కెట్‌కు ఆకర్షించింది. అయితే లోపభూయిష్టమైన సమాచారం, వ్యాపారులు, తయారీదారులు నియంత్రణ కారణంగా వినియోగదారుల సార్వభౌమాధికారాన్ని కూడాప్రభావితం చేసింది. టెలివిజన్, వార్తాపత్రిక, లేదా మ్యాగజైన్‌లపై వారిప్రకటనలపై పరిమిత పర్యవేక్షణ ఉండేది. అయితే ఈ తయారీదారులు అందించిన సేవలు అనుకున్నంత తృప్తిగా లేవు. భారతీయ మార్కెట్‌లో కల్తీ, తక్కువ ప్రామాణిక కథనాల సంఖ్యను జోడించే విధంగా సంస్థలచే వినియోగదారుల వస్తువులను తయారు చేశారు. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి, వినియోగదారులకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం అనేక నిబంధనలను ప్రవేశపెట్టింది. అందులో ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ 1872, సేల్ ఆఫ్ గూడ్స్ యాక్ట్ 1930, స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్ అండ్ మెజర్స్ యాక్ట్ 1976మొదలైనవి ఉన్నాయి. ఈ చర్యలు వినియోగదారునికి కొంత ఉపశమనాన్ని అందించాయి. అయితే కల్తీ నాణ్యత లేని వస్తువుల సమస్యలను పరిష్కరించడానికి 1986 వినియోగదారుల రక్షణ చట్టం తీసుకువచ్చారు. 1986లో వినియోగదా



రుల రక్షణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాయి. ఈబిల్లు డిసెంబర్ 24,1986 రాష్ట్రపతి ఆమోదం పొంది అమలులోకి వచ్చింది. భారతదేశంలో వినియోగదారుల హక్కు నినాదం మీ ఉత్పత్తులు, మీ హక్కులు, వినియోగదారుల రక్షణ చట్టం ఉద్దేశ్యం వినియోగదారుల వివాదాలను పరిష్కరించడం. ఈ వివాదాల పరిష్కారం కోసం వినియోగదారుల కౌన్సిల్‌లు,ఇతర అధికారాలను ఏర్పాటు చేయడంలో సహాయం చేయడం. సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో ఇది విజయవంతం అయినప్పటికీ, ఆన్‌లైన్ లావాదేవీలు లేదా టెలిషాపింగ్‌కు సంబంధించిన నిబంధనలు లేకపోవడం, అనేక రకాల మోసపూరిత అన్యాయమైన పద్ధతుల పరిష్కారించడానికి ఈ చట్టంలో చర్యలు చేర్చబడలేదు. ఉత్పత్తి బాధ్యతకు సంబంధించిన కేటాయింపు లేకపోవడం, నిబంధనలు లేకపోవడం వంటి కొన్నిలోపాలు ఉన్నాయి. అన్యాయమైన ఒప్పందాలకు సంబంధించినది, ఇ-కామర్స్ వెబ్‌సైట్‌లకు కేటాయింపు లేకపోవడం, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగం కోసం ఎటువంటి నిబంధనలు లేవు. అందువలన వినియోగదారుల రక్షణ చట్టం 2019 తీసుకువచ్చారు. ఈ విభాగంలో మూడు కొత్త పద్ధతులు జోడించబడ్డాయి. అమ్మకం, ఇ-కామర్స్ కోసం కొత్త నిబంధన,రాష్ట్ర, జిల్లా, జాతీయ స్థాయి కమిషన్‌లను జతచేయాలని ఆదేశిస్తుంది. జిల్లా కమిషన్‌లు ఫిర్యాదులను స్వీకరించడానికి విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు, ఉత్పత్తులు 50 లక్షల రూపాయలకు మించకూడదు.విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు లేదా ఉత్పత్తుల విలువ 50 లక్షల రూపాయలకు మించినప్పటికీ రెండు కోట్ల రూపాయలకు మించని పక్షంలో ఫిర్యాదులను స్వీకరించడానికి రాష్ట్ర కమిషన్లకు అధికార పరిధి ఉంటుంది.విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు లేదా ఉత్పత్తుల విలువ రెండు కోట్ల రూపాయలు మించి ఉంటే ఫిర్యాదులను స్వీకరించడానికి జాతీయ కమిషన్ అధికార పరిధిని కలిగి ఉంటుంది.వినియోగదారుల వివాదానికి సంబంధించిన ప్రతి ఫిర్యాదును వీలైనంత త్వరగా పరిష్కరించాలని చట్టం పేర్కొంది. ఈచట్టంకింద దాఖలు చేయబడినఫిర్యాదు, ఫిర్యాదుకు వస్తువులు, సేవల విశ్లేషణ లేదా పరీక్ష అవసరం లేని సందర్భాలలో వ్యతిరేక పక్షం నోటీసు అందిన తేదీ నుండి మూడు నెలల వ్యవధిలో, ఐదు నెలల వ్యధిలో నిర్ణయించబడుతుంది. అవసరమైతే వినియోగదారుల రక్షణ చట్టం 2019 వినియోగదారులను ఆన్‌లైన్‌లో ఫిర్యాదులను దాఖలు చేయడానికి కూడా వీలుకల్పిస్తుంది. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం పోర్టల్‌ను ఏర్పాటు చేసింది.ఇది భారతదేశం అంతటా వినియోగదారులకు, అనుకూలమైన, వేగవంతమైన చవకైన సౌకర్యాన్ని అందిస్తుంది. తద్వారా ఏదైనా వివాదం తలెత్తినప్పుడు సంబంధిత వినియోగదారుల ఫోరమ్‌లను సంప్రదించవచ్చు.వినియోగదారుల రక్షణచట్టం 2019 మధ్యవర్తిత్వం, ప్రత్యామ్నాయ వివాదపరిష్కారం కోసం నిబంధనలను నిర్దేశిస్తుంది. తద్వారా పార్టీలు వ్యాజ్యం, ఇబ్బంది లేకుండా కేసును సౌకర్యవంతంగా పరిష్కరించగలుగుతారు.2019 చట్టం వినియోగదారుల హక్కుల ప్రమోషన్ రక్షణకోసం సలహా సంస్థగా పనిచేస్తుంది.వినియోగదారుల రక్షణచట్టం, 2019 ప్రకారం ఎంపిక కమిటీలకు అవకాశంలేదు. ఈ చట్టం సభ్యులను నియమించడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. వినియోగదారుల హక్కుల ఉల్లంఘన, అన్యాయమైన వ్యాపార విధానాలు, తప్పుడు లేదా తప్పుదోవపట్టించే ప్రకటనలకు సంబంధించిన విషయాలనునియంత్రించడానికి వినియోగదారుల రక్షణ చట్టం 2019లోని సెక్షన్ 10 ప్రకారం సెంట్రల్ ఆథారిటీగా పిలువబడే సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఆథారిటీని కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఈ చట్టం కింద చేయబడిన నేరాలు, జరిమానాలు తప్పుడు, తప్పుదోవ పట్టించేప్రకటనలకు శిక్షఉంది.చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం తప్పుడు లేదా తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచారం చేసే తయారీదారులు లేదా సేవాప్రదాత ఎవరైనా రెండు సంవత్సరాల వరకు జైలుశిక్ష విధించబడుతుంది. అంతేకాక జరిమానా తోపాటు పదిలక్షల రూపాయల వరకు పొడిగించవచ్చు. కల్తీపదా ర్థాలతో కూడిన ఉత్పత్తులను తయారు చేయడం, విక్రయించడం, పంపిణీ చేయడం వంటి వాటికి శిక్ష, జరిమానా విధించబడుతుంది. ●

# కర్ణాటకలో మళ్లీ మొదలయిన ఫిరాయింపుల పర్వం
## ఈసారి బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి రావాలని తహతహ

**బెంగళూరు, ఆగస్టు 22:** కర్ణాటక రాజకీయాల్లో మళ్లీ రాజకీయ ఫిరాయింపులు మొదలయ్యాయి. కాంగ్రెస్ బిజెపిలమధ్యనే ఎక్కువ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. కాషాయం పార్టీకి చెందిన మాజీ మంత్రి బిజెపి ఎమ్మెల్యే ఎస్టీసోమశేఖర్; జనతాదళ్‌ఎస్ నేత ఆయనూర్ మంజూనాథ్‌లు కాంగ్రెస్‌నేతలను కలిసి చర్చించడం ఇపుడు రాజకీయ చర్చలకు తావిస్తోంది. బిజెపిపట్ల సోమశేఖర్ అసంతృప్తితో ఉన్నా రని తెలుస్తోంది. ఆయ న కాంగ్రెస్‌లో చేరేందుకే ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసారని అంచనా. అలాగే మాజీ ఎంపి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ కూడా అయిన మంజూనాథ్ బిజెపినుంచే ఎన్నికయినా ఇపుడు జెడిఎస్‌లో ఉన్నారు. ఆయన కూడా డిప్యూటిసిఎం డికెశివకుమార్‌ను కలిసి చర్చలుజరిపారు. 2019లో ఆనాడు జరిగిన 14 మంది ఎమ్మెల్యేల



తిరుగుబాటులో సోమశేఖర్‌కూడా ఉన్నారు. అధికారికంగా తాను ముఖ్యమంత్రిని తననియోజకవర్గం యశ్వంతపూర్‌లో అభివృద్ధి పనులకోసం కలిసినట్లు చెపుతున్నారు. ఇపుడు బిజెపి పరంగా ఉన్న ఎమ్మెల్యేల్లో కొందరు కాంగ్రెస్‌ను వీడి వెళ్లినవారే. తిరిగి వారంతా మళ్లీ ఘర్‌వాపసి అవ్వాలనిచూస్తున్నారు. అయితే స్థానికంగా ఉన్న పార్టీనేతలు మాత్రం తనను కాంగ్రెస్‌లోకి వెళ్లాలని ఒత్తిడితెస్తున్నారని చెప్పారు. పార్టీ నాయకులతో రాష్ట్రస్థాయిలోతనకు మంచి సంబంధాలున్నాయని, స్థానిక నాయకులనుంచే తక్కువగా ఉందన్నారు. కొందరు తనను ఎన్నికల్లో ఓడించేందుకు సైతం కృషిచేసారన్నారు. భవిష్యత్తుకోసం తన పార్టీపసహచరులతోచర్చలుజరుపుతానని అన్నారు. యెల్లాపూర్‌ఎమ్మెల్యే శివరామ్ హెబ్బర్‌కూడా ఇపుడు అదేపరిస్థితిలోఉన్నారు.

ఆనాటి తిరుగుబాటులో బిజెపికి మద్దతు తెలిపి మంత్రికూడా అయ్యారు. ఇక మహాలక్ష్మి లే ఔట్: ఎమ్మెల్యే గోపాలయ్య కూడా కాంగ్రెస్ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే ఆయన తాను పార్టీమారే ఉద్దేశ్యంలేదని చెపుతున్నా మదిలో ఉన్నట్లు అనుయాయులు చెపుతున్నారు. ఇక వ్యవసాయ మంత్రి చెలువరాయస్వామి మాట్లాడుతూ బిజెపి, జడిఎస్‌లనుంచి సుమారు 15 మంది ప్రస్తుత, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారన్నారు. హోంమంత్రి పరమేశ్వర మాట్లాడుతూ ఎవరినైనా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ కనీసం 20 స్థానాలు గెలుచుకునే లక్ష్యంతో ఉందన్నారు. ఈ ఫిరాయింపులపైనే శివకుమార్ స్పందించారు. తనకు224 మంది ఎమ్మెల్యేలతోను మంచి సంబంధాలున్నాయని 13 మంది తిరుగుబాటు ఎమ్మెల్యేల ఘర్‌వాపసిపై తనకు సమాచారం లేదని అన్నారు. రాజకీయసంబంధాలకంటే తనకు వ్యక్తిగత సంబంధాలు మెండుగా ఉన్నాయన్నారు. ఇదిలా ఉంటే కర్ణాటక ప్రభుత్వం 40 శాతం కమిషన్ నినాదంపై దర్యాప్తునకు నియమించింది. ఇందుకోసం ఒక విచారణకమిషన్ ఏర్పాటుచేస్తామని డికెఎస్ చెప్పారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నాగ్‌మోహన్‌దాస్ నేతృత్వంలో ఒక కమిటీ ఈ విచారణచేస్తుందన్నారు. కర్ణాటక కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డి కెంపన్న చేసిన ఆరోపణలపై వాస్తవాలు వెలికితీయనున్నట్లు చెప్పారు. అలాగే ప్రజాపనులశాఖ డిప్యూటి కార్యదర్శి ఈ 40 శాతం కమిషన్‌పై సమగ్ర విచారణకు కూడా ఆదేశించారు.

## ఆసుపత్రిలోనే రాత్రంతా మహిళా కమిషన్ చీఫ్ బైఠాయింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** ఢిల్లీ సేవల అధికారి ప్రేమోదయ్‌ఖాఖాచేతిలో లైంగిక హింసకు గురయి చికిత్స పొందుతున్న టీనేజర్‌ను పరామర్శించేందుకు వెళ్లిన ఢిల్లీ మహిళా హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతి మలివాల్‌ను అనుమ తించక పోవడంపై ఆమె తీవ్ర నిర సన వ్యక్తంచేసారు.



సెయింట్ స్టీఫెన్ ఆసుపత్రిలోనే ఆమె నిద్రించి తనను బాలికను కలిసేందుకు అనుమతించే వరకూ తిరిగి వెళ్లనని ధర్నా నిర్వహించారు. సోమవారంనుంచి ఆమె ఆసుపత్రిలోనే ఉండిపోయారు. పోలీసులు మాత్రం బాలిక తల్లి తమను ఎవ్వరూ కలిసేందుకు ఇష్టపడటంలేదని చెప్పిందని అందువల్లనే ఆమెనుఅనుమతించ లేదని చెప్పారు. బాధితురాలు ఇప్పటికీ వైద్యులపర్యవేక్షణలోనే ఉందని చెప్పారు. సోమవారం ఉదయం 11 గంటలకు తానిక్కడకు వచ్చానని, ఢిల్లీపోలీసులు తనను బాధితురాలిని కలిసేందుకు అనుమతించలేదన్నారు. రాత్రంతా కూడా ఇక్కడే ఉన్నానన్నారు. పోలీసులు ఎందుకు తనను కలవనీయడంలేదో తనకు తెలియడంలేదని స్వాతిమలివాల్ చెప్పారు. కమిషన్ ఢిల్లీ పోలీసులకు నోటీస్ ఇచ్చిందని, స్థానిక ప్రభుత్వ మహిళా శిశుసంక్షేమశాఖకు కూడా నోటీసులు ఇచ్చిందని చర్యలు ఏం తీసుకున్నారో తెలియజేయాలని పంపించినట్లు తెలిపారు. ఢిల్లీ ఉత్తర విభాగం డిసిపి సాగర్‌సింగ్ కల్సి మాట్లాడుతూ సీమారాణిని కోర్టులో హాజరుపరిచామని, ఖాఖాను ఈరోజే హాజరుపరిచినట్లు చెప్పారు.

## మరో 48 గంటల్లో సముద్రంలోకి అణు జలాలు!

**టోక్యో, ఆగస్టు 22:** జపాన్‌లో సునామీ కారణంగా దెబ్బతిన్న పుకుషిమా అణు రియాక్టర్‌లో పేరుకుపోయిన వ్యర్థ జలాలను మరో 48 గంటల్లో పసిఫిక్ మహా సముద్రంలోకి విడుదల చేయడం మొదలు పెట్టనున్నారు. ఈ విషయాన్ని జపాన్ ప్రధాని పుమియో కిషిదా మంగళవారం



వెల్లడించారు. ఇప్పటికే జపాన్ నిర్ణయాన్ని చుట్టుపక్కల దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు ఐక్యరాజ్యసమితి పర్యవేక్షక సంస్థ ఐఎఇఎ మాత్రం ఇప్పటికే ఈ ప్లాన్‌కు అనుమతి మంజూరు చేసింది. జపాన్ వద్ద శుద్ధి చేసినట్లుగా చెబుతున్న 1.34 మిలియన్ టన్నుల అణు జలాలు ఉన్నాయి. అంటే ఇవి 500 ఒలింపిక్ సైజు స్విమ్మింగ్ పూల్స్‌కు సమానం. 2011 సునామీలో రియాక్టర్ దెబ్బతిన్న నాటి నుంచి జపాన్ ఈ అణుజలాలను నిల్వచేసి ఉంచింది. కానీ ఇప్పుడు చోటు సరిపోని పరిస్థితికి చేరుకొంది. దీంతో వీటిని వివిధ దశల్లో శుద్ధి చేసి రానున్న 30 యేళ్లపాటు నీటిలోకి విడుదల చేయనున్నారు. విడుదల చేసే నీరు, సముద్ర పరిస్థితులు అన్నీ అనుకూలంగా ఉంటే, ఆగస్టు 24 నుంచి నీటి విడుదలకు పూర్తి సన్నద్ధతతో ఉండాలని ఇప్పటికే అధికారులు ప్లాంట్ నిర్వాహకులను కోరారు. ఆదివారం జపాన్ ప్రధాని ఈ ప్లాంట్‌ను సందర్శించాఇరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నీటి విడుదల చేయక తప్పని పరిస్థితి అని పేర్కొన్నారు. ఈ ప్లాంట్‌ను మూసివేయాలంటే నీటి విడుదల చేయాల్సిందేనన్నారు. టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) ఈ నీటిని వడగట్టి 60 రకాల రేడియో యాక్టివ్ పదార్థాలను తొలగిస్తున్నట్లు చెబుతున్నారు. కానీ ఈ నీటిలో ట్రిటియం, కార్బన్-14 మూలకాలు ఉంటాయని నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 2011లో సుమారు 9 తీవ్రతతో వచ్చిన భూకంపం ఈ ప్లాంట్‌ను దెబ్బతీసింది. ఒకప్పటి సోవియట్‌లోని చర్నోబిల్ తర్వాత ఇదే అతిపెద్ద అణు ప్రమాదం. వెంటనే అధికారులు సుమారు 1.50 లక్షల మంది ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు. తాజాగా ఈ నీటి విడుదల ఆసియా-పసిఫిక్ దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. ఈ నీటి కారణంగా ఇక్కడి మత్స్య సంపదకు డిమాండ్ పడిపోతుందని చాలా మంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చైనా, దక్షిణ కొరియా వంటి దేశాలు ఈ నీటి బాధితుల్లో ఉన్నాయి. జపాన్ ఈ సముద్రాన్ని తన వ్యక్తిగత మురుగుకాల్వగా భావిస్తోందని బీజింగ్ తీవ్రంగా విమర్శించింది. దక్షిణ కొరియాలో ప్రజలు ఆందోళనకు దిగారు. ఇప్పటికే పుకుషిమా అణుకేంద్రం సమీపంలోని జలాల నుంచి పట్టిన చేపల దిగుమతిపై ఈ రెండు దేశాలు నిషేధం విధించాయి.

## థాయిలాండ్ ప్రధానిగా రియల్ ఎస్టేట్ కింగ్ శ్రెత్తా థావిసిన్


**బ్యాంకాక్, ఆగస్టు 22:** థాయిలాండ్ పాపులిస్టు ఫ్యూథాయ్‌పార్టీ ప్రధాని అభ్యర్థిగా శ్రెత్తా థావిసిన్ మెజార్టీ ఓట్లు సాధించారు. దేశ 30వ ప్రధాన మంత్రిగా మంగళవారం ఆయన ఎన్నికయ్యేందుకు అసవరమైన ఓట్లను రాబట్టారు. ఓట్లలెక్కింపు ఇంకా కొనసాగుతున్నా ఆయన మద్దతుదారులు మాత్రం థావిసిన్ విజయంపై అనిశ్చితికి తెరదించారు. ఎందుకంటే ఆయన విజయబాటలను ఫార్వార్డ్ పార్టీ, కన్సర్వేటివ్‌సెనేటర్లతోకలిసి స్తంభింపచేసేందుకు యత్నించింది. రియల్‌ఎస్టేట్ దిగ్గజంగా పేరున్న శ్రెత్తా పార్లమెంటులో 11 పార్టీల సంకీర్ణ ప్రభుత్వాన్ని నడిపిస్తారు. వీటిలో రెండు మిలిటరీ సానుకూల



పార్టీలుకూడా ఉన్నాయి. ఈ పార్టీలకు గద్దెదిగుతున్న ప్రధాని ప్రయూత్‌ఛాన్ ఓఛాతో కూడా అనుబంధం ఉంది. మూవ్‌ఫార్వార్డ్ పార్టీని ఈ సంకీర్ణం నుంచి మినహాయించారు. కొత్తప్రభుత్వం ఎన్నికల ఫలితాలకు ద్రోహంచేయడమేనని, విమర్శలుచేస్తే ఫ్యూథాయ్‌పార్టీ నాయకులు రాజకీయ ప్రతిష్టంభనను తొలగించడంకోసం ఈ సంకీర్ణం అనివార్యం అవుతున్నదని అన్నారు. ఈ ఎన్నికల క్రమంలోనే మాజీ ప్రధాని తక్సిన్ షినవత్రా కూడా తన పోయిన వలస ఆశ్రయంనుంచి ఎనిమిదేళ్ల జైలుశిక్షను కూడా ప్రారంభించాల్సివస్తోంది. అయితే ఇపుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వంతో తనకున్న సంబంధాల కారణంగా జైలుశిక్షను తగ్గించడం, లేదా తక్సిన్ జైలుఏశిక్షను రద్దుచేయడం వంటివిచేయవచ్చునిఇతర పార్టీలు పేర్కొంటున్నాయి. మాజీప్రధాని దేశానికి వస్తున్నట్లు సమాచారం రావడంతో వందలాదిమంది అభిమానులు ఎర్రటి దుస్తులతో ప్లకార్డులుధరించి ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈపరిస్థితుల్లో థాయిలాండ్‌లోని రాజకీయ పరిస్థితులు అస్థిరంగా మారాయి. అయితే ఫ్యూథాయ్ పార్టీపైనా మద్దతుదారులు కొందరు విమర్శలుచేస్తున్నారు. మిలిటరీ సానుకూల పార్టీలతో కలిసి వెళ్లకూడదన్న నిర్ణయాన్ని షెత్రా పక్కదారిపట్టించారని మాజీ శతృవులతోక లిసి వెళ్లడం మంచిదికాదన్నారు. మాజీ ప్రధాని థక్సిన్ మరికొన్ని పార్టీలు మిలిటరీ మద్దతుతో ఏళ్లతరబడి సమస్యలు ఎదుర్కొన్నాయి. 15ఏళ్లక్రితమే థక్సిన్ థాయిలాండ్‌ను వదిలివెళ్లిపోయారు. 2006లో జరిగిన తిరుగుబాటుతో ఆయన తన రెండోసారి ప్రధాని పదవీకాలాన్ని తగ్గించుకుని విదేశాలకువెళ్లిపోయారు. అప్పటినుంచి థక్సిన్ సోదరి యింగ్లక్ షినవత్రా పాలించారుఏ. అప్పటి ఆర్మీచీఫ్‌ప్రయూత్‌ఛాన్‌ఓఛా ఆమెప్రభుత్వాన్ని గద్దెదించి తానే పాలనపగ్గాలుచేపట్టారు.

## ఇండియా బ్లాక్ కన్వీనర్ పదవిపై లాలూ సెటైర్!

**పాట్నా, ఆగస్టు 22:** ఇండియా కూటమి కన్వీనర్ ఎంపికలో ఎలాంటి సందిగ్ధం లేదని ఆర్జేడి అధినేత కేంద్ర మాజీ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ స్పష్టంచేసారు. గోపాల్‌గంజ్ జిల్లాలోని తన స్వస్థలం పుల్వారియాగ్రామంలో మీడియాతో మాట్లాడిన లాలూ ఇప్పటివరకూ కన్వీనర్‌పేరును నిర్ణయించలేదని, ఎవరినయినా ఈ కూటమికి నియమించవచ్చని అన్నారు. బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు ఇండియా బ్లాక్ కన్వీనర్‌బాధ్యతలు అప్పగిస్తారా అన్న సమాచారంపై స్పందించేందుకు ఆయన సమాధానం దాటవేసారు. అయితే ఈ



కన్వీనర్‌పదవిపరంగా విపక్షాలు, నితీష్ మధ్య ఎలాంటి ఒప్పందం లేదని, ఇండియాగా అవతరించక ముందునుంచి కూడా ఎలాంటి డీల్ లేదన్నారు. బిజెపి నాయకులు పదేపదే తరచూ నితీష్‌కుమార్ తన సిఎం పోస్టును తేజస్వియాదవ్‌కు ఇస్తారని, ఆయన ఇపుడు జాతీయ రాజకీయాల్లోకి వస్తారని పలేపదే పోస్టులుపెట్టారు. దీనిపై సిఎం పదవిని తేజస్వికి అప్పగించి ఇండియా కూటమి కన్వీనర్‌గా నితీష్‌కుమార్ వస్తారా అన్న ప్రశ్నలపై లాలూ యాదవ్ ఇందుకోసం ప్రత్యేక డీల్ ఏదీ లేదన్నారు.

## ఉక్రెయిన్ డ్రోన్ల ఎఫెక్ట్ మాస్కో ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిపివేత



**మాస్కో, ఆగస్టు 22:** ఇటీవల కాలంలో రష్యాపై వరుసగా డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. ఉక్రెయిన్‌వైపు నుంచి వస్తోన్న ఈ దాడిని పుతిన్ సేనలు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. తాజాగా మాస్కో సమీపంలో, సరిహద్దుల్లోని బ్రియాన్స్క్ ప్రాంతంలోకి మంగళవారం నాలుగు ఉక్రెయిన్ డ్రోన్లు దూసుకురాగా, రష్యా సైన్యం వాటిని కూల్చేసింది. ఈ నేపథ్యంలోనే ముందు జాగ్రత్త చర్యగా మాస్కోలోని నాలుగు ప్రధాన ఎయిర్‌పోర్టుల్లో విమానాల రాకపోకలను అధికారులు నిలిపివేసినట్లు రష్యా అధికారిక మీడియా వెల్లడించింది. ‘వుకోవో, షెరిమెటివో, దొమోదెడొవో, జుకోవ్‌స్కీ ప్రాంతాల్లో గగనతలాన్నిర మూసివేశాం. ఈ నాలుగు ఎయిర్‌పోర్టుల్లో విమానాల ల్యాండింగ్‌ను అనుమతించట్లేదు. ఇక్కడి నుంచి బయల్దేరే విమానాలు కూడా ఆలస్యం కానున్నాయి’ అని ఓ అధికారి చెప్పినట్లు ఒక కథనం వెలువడింది. దీంతో దాదాపు 50 విమానాల రాకపోకలపై ఈ ప్రభావం పడింది. మరోవైపు ఉక్రెయిన్ జరిపిన తాజా డ్రోన్ దాడుల్లో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని రష్యా రక్షణ శాఖ ధ్రువీకరించింది. గత కొద్ది రోజులుగా రష్యా భూభాగాలను లక్ష్యంగా చేసుకుని తరచూ డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. గత ఆదివారం కూడా ఉక్రెయిన్‌కు చెందిన ఓ డ్రోన్ రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో కుప్పకూలింది. ఈ ఘటనలో రైల్వే స్టేషన్ పైకప్పు కూలి ఐదుగురు గాయపడ్డారు. గతవారం మాస్కోలో అధ్యక్ష భవనానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసింది. కీవ్ ప్రయోగించిన డ్రోన్‌ను తమ గగనతల రక్షణ వ్యవస్థ కూల్చివేసినట్లు మాస్కో వర్గాలు తెలిపాయి. డ్రోన్ శకలాలు పడి మాస్కో ఎక్స్‌పో సెంటర్ కాంప్లెక్స్ భవనం పాక్షికంగా ధ్వంసమైనట్లు పేర్కొన్నాయి. అప్పుడు కూడా సమీపంలోకి విమానాశ్రయాల్లో రాకపోకలు నిలిపివేశారు. అయితే ఈ దాడులకు బాధ్యత వహిస్తూ ఉక్రెయిన్ ఎలాంటి ప్రకటనలు చేయడం లేదు.

# ఓ నాలుగు నెలలు ఉల్లి తినకుంటే పోలా!

## మహారాష్ట్ర మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



**ముంబయి, ఆగస్టు 22:** పెరుగుతున్న ఉల్లి ధరలను కట్టడి చేసి దేశీయంగా సరఫరాను పెంచేందుకు కేంద్రం చర్యలుచేపడుతోంది. ఈ క్రమంలోనే ఉల్లి ఎగుమతులపై 40 శాతం సుంకాన్ని విధించింది. దాంతోపాటు జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో కిలో ఉల్లిని రూ.25కే సరఫరా చేస్తామని ప్రకటించింది. కానీ కొన్ని రాష్ట్రాల్లో మాత్రం ఉల్లి ధరలో ఎలాంటి మార్పులేదు. ఈ నేపథ్యంలో ఉల్లి ధరలపై మహారాష్ట్ర మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎక్కువ ధరకు ఉల్లి కొనుగోలు చేయలేని వారు కొన్ని నెలలపాటు వాటిని తినకుంటే ఎలాంటి వ్యత్యాసం ఉండదని మహారాష్ట్ర మంత్రి దాదాభూసే వ్యాఖ్యానించారు. రూ.10 లక్షల విలువైన కారును ఉపయోగిస్తున్నప్పుడు రిటైల్ ధర కంటే రూ.10, 20 ఎక్కువ ధరకు ఉల్లిని కొనుగోలు చేయవచ్చు. ఒకవేళ పెరిగిన ధరల ప్రకారం ఉల్లిని కొనుగోలు చేస్తే స్థోమత లేకుండా రెండు, మూడు నెలలు వాటిని తినకుంటే ఎలాంటి తేడా ఉండదు. కొన్నిసార్లు క్వింటాల్ ఉల్లి ధర రూ.200 పలికితే మరికొన్ని సందర్భాల్లో క్వింటాల్ ధర రూ.2,000గా ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందని దాదాభూసే అన్నారు. ఉల్లి ఎగుమతులపై కేంద్రం విధించిన 40 శాతం సుంకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తీరుకు నిరసనగా నాసిక్‌లో వ్యాపారులు వేలాన్ని నిలిపేశారు. దేశంలో పెద్ద ఉల్లి మార్కెట్ మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఉంది.

## నూహ్ హింస కీలక నిందితుడి అరెస్టు!

**గురుగావ్, ఆగస్టు 22:** హర్యానాలోని నూహ్ జిల్లాలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగడానికి కారణమైన కీలక నిందితుల్లో ఒకరిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, రెండు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చెలరేగడానికి కారణమైన నిందితుల కోసం పోలీసులు గత వారం గాలింపు చర్యలు చేపట్టిన విషయం విదితమే. ఆరావళిలో నిందితులు తల దాచుకున్నారని సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. దిధరా గ్రామానికి చెందిన ఆమీర్ అనే నిందితుడు పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో వారిపై కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురుకాల్పులు జరిపి అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో అతడి కాలులోకి బుల్లెట్ దూసుకుపోయింది. దీంతో అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతడి నుంచి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఆమిర్‌పై లూటీలు, హత్యలకు సంబంధించి 100 కేసులు నమోదయ్యాయి. దీంతో ఇతడిపై రూ.25వేల రివార్డును కూడా ప్రకటించారు. స్థానికంగా ఓ మతపరమైన ఊరేగింపుపై కొంత మంది రాళ్లు రువ్వడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఘర్షణలు గురుగావ్ వరకు వ్యాపించాయి. ఇప్పటి వరకు ఈ ఘర్షణల్లో ఆరుగురు మృతి చెందారు. పోలీసులు 280 మంది నిందితులను అరెస్టు చేశారు.

## తాలిబన్ల రెండేళ్ల పాలనలో 200 మంది మాజీ ప్రభుత్వాధికారుల హత్య!

**కాబుల్, ఆగస్టు 22:** అఫ్గానిస్థాన్‌ను తాలిబన్లు స్వాధీనం చేసుకుని ఇటీవలే రెండేళ్లు పూర్తయింది. ఈ మధ్య కాలంలో దాదాపు 200కుపైగా మాజీ ప్రభుత్వ అధికారులు, భద్రతా సిబ్బంది తాలిబన్ల చేతిలో హతమైనట్లు ఐక్యరాజ్యసమితి తన నివేదికలో పేర్కొంది. సైన్యం, పోలీసు, ఇంటెలిజెన్స్ వర్గాలను ఎక్కువగా లక్ష్యం చేసుకున్నట్లు అఫ్గానిస్థాన్‌లో ఐక్యరాజ్యసమితి సహాయ మిషన్ తెలిపింది. 2021 ఆగస్టు 15 నుంచి ఈ యేడాది జూన్ వరకు అఫ్గాన్ మాజీ ప్రభుత్వ అధికారులు, భద్రతా బలగాల విషయంలో 800కుపైగా హక్కుల ఉల్లంఘనల కేసులను యుఎన్ఎఎంఎ నమోదు చేసింది. విచారణ లేకుండా హత్యలు, ఏకపక్ష అరెస్టులు, నిర్బంధం, చిత్రహింసలు వంటివి ఇందులో ఉన్నాయి. తాలిబన్లు చుట్టుముట్టడంతో అప్పటి దేశాధ్యక్షుడు అష్రఫ్ ఘనీ తన పదవికి రాజీనామా చేసి, విదేశాలకు వెళ్లిపోయిన విషయం విదితమే.



‘ఈ క్రమంలోనే అధికారం చేజిక్కించుకున్న తాలిబన్లు, మాజీ ప్రభుత్వ అధికారులు, భద్రతాబలగాలపై విరుచుకుపడ్డారు. వందల మందిని అక్రమంగా నిర్బంధించారు. చిత్రహింసలు పెట్టారు. కొందరిని నిర్బంధ కేంద్రాల్లోనే చంపేశారు. మరికొందరిని గుర్తుతెలియని ప్రదేశాలకు తీసుకెళ్లి హతమార్చారు. హత్యల్లో దాదాపు సగం కేసులు మొదటి నాలుగు నెలల్లోనే చోటు చేసుకున్నాయి. కాబుల్, కాందహార్, ఖాల్క్ ప్రావిన్స్‌లలో అత్యధికంగా ఉల్లంఘనలు నమోదయ్యాయి. 424కుపైగా ఏకపక్ష అరెస్టులు, 144కుపైగా చిత్రహింసలు, దాదాపు 14 అదృశ్య ఘటనలు ఇందులో ఉన్నాయి’ అని నివేదిక పేర్కొంది. మాజీ ప్రభుత్వం, సైన్యంతో సంబంధం ఉన్న వ్యక్తుల దుస్థితిని ఈ నివేదిక ప్రదర్శిస్తోందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ తెలిపారు. అందరికీ క్షమాభిక్ష ప్రసాదిస్తామని బహిరంగ ప్రకటన చేసిన తాలిబన్లు, మాట తప్పి, నమ్మక ద్రోహానికి పాల్పడ్డారన్నారు. హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నావారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ పరిణామాలతో దేశ భవిష్యత్తు స్థిరత్వానికి ముప్పు పొంచి ఉందని నివేదిక పేర్కొంది. మరోవైపు తాలిబన్ నేతృత్వంలోని అఫ్గాన్ విదేశాంగ శాఖ ఈ నివేదికను తోసిపుచ్చింది. తాలిబన్ల చేతాలో మాజీ ప్రభుత్వ సిబ్బంది. సైన్యంపై హక్కుల ఉల్లంఘనల గురించి తమకు తెలియదని పేర్కొంది. అసలు ఇటువంటి ఘటనలే నమోదు కాలేదని తెలిపడం విశేషం.

## బాలాకోట్ సెక్టార్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం పిఒకెలో మెరుపుదాడులు అవాస్తవం- ఆర్మీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లోమరోసారి మెరుపుదాడులు నిర్వహించారన్న సమాచారాన్ని భారత ఆర్మీ అధికారులు ఖండించారు. ఈనెల 21, 22 తేదీల్లో ఈ మెరుపుదాడులుచేసారని వార్తలు వెలువడ్డాయి. భారత ఆర్మీ పాకిస్థాన్ సరిహద్దులు దాటి ఆక్రమిత కాశ్మీర్‌లోకి రెండునుంచి 2.5 కిలోమీటర్లు చొచ్చుకువెళ్లారని ఒకపత్రిక రాసింది. పీఓకేలోని నైకల్‌సెక్టార్‌లోని కోట్లీ ప్రాంతంలో నాలుగు ఉగ్రస్థావరాలు, లాంచింగ్ ప్యాడ్‌లను ధ్వంసంచేసిందని వార్త వచ్చింది. అయితే ఈ వార్తలను ఆర్మీ ధృవీకరించలేదు. అయితే ఇద్దరు ఉగ్రవాదులు మాత్రం చొరబాటుకు ప్రయత్నిస్తే వారిని మట్టుబెట్టినట్లు తెలిపింది. పూంచ్‌జిల్లా బాలాకోట్‌సెక్టార్‌లోని వాస్తవాధీనరేఖను దాటుకుని



వచ్చేందుకు యత్నించారని వారిని మట్టుపెట్టినట్లు తెలిపింది. అలాగే భారీఎత్తున ఆయుధాలు, ఆయుధ సామగ్రి, ఒక ఎకె47, రెండు మ్యాగజైన్లు, 30 రౌండ్ల బుల్లెట్లు లభించాయి. రెండు చేతిగ్రేనేడ్‌లు కూడా ఉన్నట్లు తెలిపారు. వారిద్ద పాకిస్థాన్ తయారీ ఉనన మందులు కూడా లభించాయి. బాలకోట్‌సెక్టార్‌లోని సరిహద్దురేఖను దాటుకుని వచ్చేందుకు ఉగ్రవాదులు వేచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చిందని అందువల్లనే మరింత అప్రమత్తం అయినట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితులు సక్రమంగా లేవు. దీనిని సాకుగా తీసుకుని ఉగ్రవాదులుప్రవేశించేందుకు యత్నించారని ఆర్మీ వెల్లడించింది. ఆర్మీ వారిపై కాల్పులుప్రారంభించిందని ఇద్దరిలో ఒకరు చనిపోయినట్లు తెలిపింది. అదనపు బలగాలను ఆప్రాంతానికి రప్పించి మొత్తం గాలింపుచేసామని ఈ కాల్పుల్లో మొత్తం ఇద్దరు తీవ్ర గాయాలపాలుకాగా ఇద్దరూ చనిపోయినట్లు తేలింది.



## ప్రభుత్వ పాఠశాలల్లో చంద్రయాన్ 3 ల్యాండింగ్ ప్రత్యక్ష ప్రసారం!

**లక్నో, ఆగస్టు 22:** చంద్రయాన్3 వ్యోమనౌక చంద్రుడి ఉపరితలంపై కాలుమోపే అపురూప ఘట్టాన్ని ఉత్తర్‌ప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యక్ష ప్రసారం చేయించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిర్ణయించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 23న సాయంత్రం 5.27 గంటల సమయానికి చంద్రయాన్ 3 చంద్రుడిపై దిగే ప్రక్రియ ఇస్రో ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. వెబ్‌సైట్, యూట్యూబ్ ఛానల్, డిడినేషనల్ మాధ్యమాల ద్వారా ఆ అరుదైన దృశ్యాలను వీక్షించవచ్చు. ఈ నేపథ్యంలో పాఠశాలలు, విద్యాసంస్థల్లో సాయంత్రం 5.15 గంటల నుంచి 6.15 గంటల వరకు ప్రత్యక్ష ప్రసారానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అందులో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ ఆదేశాలపై అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ హుల్గీ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను సాయంత్రం ఆ సమయం వరకు తెరిచి ఉంచడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. చారిత్రక ఘట్టాన్ని విద్యార్థులకు చూపించి వారికి అంతరిక్ష ప్రయోగాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ ప్రయోగం విద్యార్థుల్లో ఉత్సుకతను రేకెత్తించడమే కాకుండా అన్వేషణ పట్ల ఇష్టాన్ని ప్రేరేపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జులై 14న శ్రీహరికోటలోని షార్ ప్రయోగ వేదిక నుంచి చంద్రయాన్ 3 రోదసిలోకి దూసుకెళ్లింది. చంద్రయాన్ 3కి సంబంధించిన విక్రమ్ ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ కానుంది. ఆ తరువాత విక్రమ్ ల్యాండర్‌లో నుంచి ప్రజ్ఞాన్ రోవర్ విడిపోనుంది. రెండు వారాల పాటు ల్యాండర్, రోవర్ చంద్రుడి ఉపరితలంపై పరిశోధనలు సాగిస్తాయి. ఈ ప్రయోగం విజయ వంతమైతే అమెరికా, రష్యా, చైనా తర్వాత జాబిల్లిపై కాలుమోపిన నాలుగో దేశంగా భారత్ అవతరించనుంది. ఇక, దక్షిణ ధృవంపై అడుగు పెట్టిన తొలి దేశంలో సరికొత్త చరిత్రను లిఖించనుంది.

## రెండురోజుల్లో నన్ను అరెస్టు చేస్తారు: ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 22:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఎన్నికల ముందు అరెస్టు భయం వెంటాడుతోంది. తాజాగా ఆయన జార్జియాలో ఎదుర్కొంటున్న ‘ఎన్నికల ఫలితాల్లో జోక్యం’ ఆరోపణలపై లొంగిపోవాల్సి ఉంది. ఇప్పటికే ఆయన స్వయంగా పుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి లొంగిపోయి రెండు లక్షల డాలర్ల విలువైన బాండ్‌ను సమర్పించి బెయిల్ తీసుకొనేందుకు అట్లాంటా ఫుల్టన్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ ఫాని విల్లీస్ అనుమతించారు. ట్రంప్ ఈ బెయిల్ పొందాక సాక్షులను ప్రభావితం చేయనంతవరకు స్వేచ్ఛగా ఉండవచ్చు. ట్రంప్‌పై వ్యవస్థీకృతంగా పనిచేయడం, తప్పుడు ప్రకటనలు ఇవ్వడం వంటి 13 ఆరోపణలున్నాయి.



‘నేను జార్జియాలోని అట్లాంటాకు గురువారం వెళతాను. అక్కడ రాడికల్ వామపక్ష డిస్ట్రిక్ట్ అటార్నీ ఫాని విల్లీస్ నన్ను అరెస్టు చేస్తారు’ అని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో వెల్లడించారు. ఫాని విల్లీస్ దీనిని ప్రచారం చేసుకుని డబ్బు పోగుచేస్తున్నారని పేర్కొన్నారు. దీనిని మొత్తం జెబైడెన్ ఆధీనంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ సమన్వయం చేస్తోందని ఆరోపించారు. ఈ యేడాది ట్రంప్ ఎదుర్కొంటున్న నాలుగు క్రిమినల్ కేసుల్లో ఇది ఒకటి. గత కేసుల్లో కూడా ఆయన బెయిల్ పొందారు. ఇప్పటికే ట్రంప్‌పై చట్టపరంగా భారీగా ఆంక్షలున్నాయి.

ట్రంప్ ఈ ఆరోపణలు మొత్తం పూర్తిగా అవాస్తవాలని అంటున్నారు. పూర్తిగా రాజకీయ దురుద్దేశపూర్వకంగానే వీటిని చేపట్టి నట్లు ఆయన చెబుతున్నారు. ప్రస్తుతం ఆయన రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీపడుతున్న వారితో బుధవారం ఫాక్స్ న్యూస్ నిర్వహించే టివి చర్చలో తాను పాల్గొనబోనని ప్రకటించారు. బుధవారమే కాదు ఆపైన జరిగే చర్చల్లోనూ పాల్గొనేది లేదని స్పష్టంచేశారు. రిపబ్లికన్ పార్టీ ఓటర్లుగా నమోదైన వారు, తమ పార్టీ తరపున దేశాధ్యక్ష పదవికి అంతిమ అభ్యర్థి ఎవరో తేల్చడానికి ప్రైమరీ ఎన్నికలు నిర్వహిస్తారు.

## 29న మణిపూర్‌అసెంబ్లీ సమావేశాలు

**ఇంఫాల్, ఆగస్టు 22:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్ అసెంబ్లీ సమావేశాలు ఇప్పటికే ఒకసారి వాయిదాపడ్డాయి. ఈనెల 21 వతేదీ జరగాల్సిన అసెంబ్లీ సమావేశాలు కుకీల హైవే స్తంభన కార్యక్రమం వల్ల నిలిచిపోయింది. తిరిగి ఈనెల 29వ తేదీ నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. మంగళవారం ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. 12వ మణిపూర్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు 29నుంచి జరుగుతాయని ముఖ్యమంత్రి కార్యాలయం కేబినెట్ సమావేశం తర్వాత ట్విట్టర్‌లోప్రకటించింది. సోమవారం నుంచి ప్రారంభించనున్నట్లు మణిపూర్ కేబినెట్ ప్రతిపాదనలను గవర్నర్ అనసూయా ఉయికేకు పంపించినప్పటికీ సమావేశం జరగలేదు. అయితే రాజ్‌భవన్‌నుంచి ఎలాంటి నోటిఫికేషన్ మాత్రం రాలేదు. దీనితో ఎమ్మెల్యేలు డైలమాలో పడ్డారు. పది మంది కుకీ ఎమ్మెల్యేలు పార్టీ రహితంగా ఒకప్రకటనచేస్తూ అసెంబ్లీ సమావేశాలకు రాలేకపోతున్నామని, ఈశాన్యరాష్ట్రంలో జరుగుతున్న హింసను కట్టడిచేయడంలో కేంద్రం, రాష్ట్రం విఫలం అయ్యాయన్నారు.

# బిఆర్ఎస్‌లో మహిళల సీట్ల కోసం కవిత పోరాటం చేయాలి

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏడుగురు మహిళలకు మాత్రమే అవకాశం కల్పించినదని ఎమ్మెల్సీ కవితకు నిజంగా చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యంపై చిత్తశుద్ధి వుంటే ముందు ఆమె ఆఫీసు ముందు నిరసన వ్యక్తం చేయాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావ్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ లో ఏడుగురు మహిళలకు మాత్రమే టికెట్లు ఇచ్చారని ఈ విషయం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తెలియదా అని ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. మహిళ కోసం ప్రగతిభవన్ వద్ద ధర్నాచేద్దాం వస్తావా అని కవితను సవాల్ చేశారు సునీతారావు. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంతర్‌రెడ్డిపై పిచ్చిపిచ్చిగా మాట్లాడితే జాగ్రత అని కవితను హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు అత్యంత అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రధానమంత్రి, రాష్ట్రపతి ఎఐసిసి అధ్యక్షురాలు వంటి గొప్పపదవులు మహి ళలకు ఇచ్చింది అని కవిత చరిత్ర తెలుసుకోవాలని ఆమెతెలిపారు.



రాజ్‌బహదూర్ వెంకటరాంరెడ్డి 154వ జయంతి వేడుకల సందర్భంగా వైఎం సిఎ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేస్తున్న సిటీ కొత్వాల్ ఆనంద్

# ఘనంగా రాజ్‌బహదూర్ వెంకటరాంరెడ్డి 154వ జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** నిజాంల ఏలుబడిలో పోలీసు కమిషనర్ (కొత్వాల్)గా 14 ఏళ్ల పాటు సేవలందించి పోలీసు శాఖకు వన్నె తెచ్చిన రాజ్ బహదూ ర్ వెంకట రామిరెడ్డి 154వ జయంతి వేడుకలు హైదరాబాద్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. రాజ్‌బహదూర్ వెంకటరాంరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల సందర్భంగా నారా యణగూడలోని వైఎంసిఎ చౌరస్తా వద్దనున్న ఆయన విగ్రహానికి సిటీ కొత్వాల్ ఆనంద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ రాజ్ బహదూర్ వెంకట రాంరెడ్డి అప్పట్లోనే పోలీసు శాఖకు ఎంతో ఘనకీర్తిని అందించారని కొనియాడారు. నిజాంల ఏలు బడిలో 1920 నుంచి ఆయన 14యేళ్లపాటు కొత్వాల్‌గా పనిచేసి సామాన్య ప్రజలకు పోలీసు శాఖను చేరువచేశారని ఆయన తెలిపారు. నేటితరం పోలీసులకు రాజ్ బహదూర్ వెంకట రాంరెడ్డి ఆదర్శప్రాయుడని ఆయన కొనియాడారు. బాలి కల విద్యకోసం ఆయన అప్పట్లోనే ఎంతో కృషిచేశారని, ఆయన హ యాంలో ప్రారంభమైన మంచిపనులు నేడు రాజ్‌బహదూర్ వెంకట రాంరెడ్డి ఎడ్యు కేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మరింత ముందుకు వెళుతుండడం శుభపరి ణామనని ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా సిటీపోలీసు విభాగంలో ఉత్తమ సేవలు అందించిన ఇన్‌స్పెక్టర్లు రాఘవేంద్ర (ఐటి సెల్), రవీందర్ (సోషల్ మీడియా సెల్)లకు తలా ఐదు వేల రూపాయలతోపాటు జ్ఞాపికలను కొత్వాల్ ఆనంద్ అందజేశారు. కార్యక్రమంలో రాజ్‌బహదూర్ వెంకట రాంరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు కోదండ లక్ష్మీకాంత్ రెడ్డి, సభ్యులు వెంకట రంగారెడ్డి, మట్టారెడ్డి, దామోదర్‌రెడ్డి మోహన్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ దొంగలను గెలిపించొద్దు

## బిసిలను వంచించిన కెసిఆర్

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ దోపిడి దొంగలను గెలిపించ వద్దని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ పిలుపు నిచ్చారు. బిఆర్ ఎస్ నేతల బాగోతం హరీష్‌రావు రబ్బర్ చెప్పుల కథ ఇపుడు లక్షల కోట్లు ఎలా వచ్చాయో వాళ్ళ నేత మైనంపల్లి హన్మంతరావు చెప్పారని ఆయన అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ రాజకీయాలు డబ్బు చుట్టే తిరగడానికి కారణం కెసిఆర్ అని నిందించారు. బిఆర్ఎస్ శాసనసభ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక విషయంలో వెనుకబడిన తరగతుల నాయకులను తీవ్రంగా వచించారుని 54,55శాతం వున్న బిసిలకు కేవలం 23 సీట్లు మాత్రమే కేటాయించారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ ఆరోపించారు. రెండు టర్ములు ఎమ్మెల్యే లుగా ఉన్న బిఆర్ఎస్ నేతలు అరాచకంగా సంపాదించారు. వందల కోట్లు ఖర్చుచేయడానికి సిద్దంగా వున్నారు. అందుకే వారికే తిరిగి టికెట్లు ఇచ్చారని మహేష్ గౌడ్ వివరించారు. బిఆర్ఎస్ నాయకులకు భూమి వున్న చోట్లనే కలెక్టరేట్లు, ఎస్‌పి కార్యాలయాలు స్టేడియంలు కట్టారని ఆయన ఆరోపించారు. వేలాది ఎకరాలు కొల్లగొట్టారు.




# థాయ్‌లాండ్ వర్క్‌షాప్‌లో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

**నల్లగొండటౌన్ ఆగస్టు 22, ప్రభాతవార్త:** అంతర్జాతీయ కో ఆపరేటివ్ బ్యాంక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార సంఘాల కోసం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్‌డిజిఎస్) ఫైనాన్సింగ్ సాధించడంపై మంగళవారం నుండి ఈనెల 25వరకు థాయిలాండ్‌లో ఎన్ఈడిఏసి ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పర్యావరణ స్పృహతో కూడిన వ్యవసాయ పద్ధ తులను రూపొం దించడానికి శిక్షణ, సహకార రైతులను శక్తివంతం చేసే లక్ష్యంతో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థిరమైన ఫైనాన్సింగ్ పద్ధతులపై, వ్యవసాయ సహకారాలలో ఎస్‌డిజిఎస్ లను సాధించడానికి, వ్యూహాలను నేర్చుకోవడానికి పరిశ్రమ నిపుణులు థాయ్‌లాండ్‌లోని తోటి సహకార రైతులతో నెట్‌వర్క్, ఆర్థిక నిర్వహణను మెరుగుపరచడానికి, ఆచరణాత్మక నైపుణ్యాలను సంపాదించడానికి అనువైన అవకాశం అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల కోసం స్థిరమైన ఫైనాన్సింగ్ ఎంపికలను అన్వేషించడం, సహకార వ్యాపార నమూనాలలో డిఓలను సమగ్రపరచడం వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆర్థిక అక్షరాస్యత, నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించడం, సహకార నెట్‌వర్క్‌లు, సహకార సంఘాలను బలోపేతం చేయడమే అని తెలిపారు. విజయవంతమైన స్థిరమైన వ్యవసాయ సహకార సంఘాల కేస్ స్టడీస్, వర్క్‌షాప్ కార్యకలాపాలలో ఇంటరాక్టివ్ సెషన్‌లు, గ్రూప్ డిస్కషన్‌లు ఉంటాయని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ఐసిబిఏ బీమా చైర్మన్ సుబ్రహ్మణ్యం, జనరల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, కొండూరు రవీంద్రరావు, నిజామాబాద్, ఆదిలాబాద్, హైద్రాబాద్, వరంగల్, ఖమ్మం చైర్మన్లు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరుల రక్తపుకూడు తింటున్న కెసిఆర్

- ధరణి భూమాఫియాపై సిబిఐ విచారణ జరిపించాలి
- ఓటమి అంగీకరించిన కెసిఆర్: మాజీమంత్రి జూపల్లి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణ అమరవీరుల రక్తపు కూడు కెసిఆర్ కుటుంబం తింటుందని మాజీ మంత్రి కాంగ్రెస్ నాయకుడు జూపల్లి కృష్ణారావు విమ ర్శించారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ అని వ్యాఖానించే కెసిఆర్ గతంలో మేనిఫెస్టోను ఎందుకు ఆచరించలేదని నిలదీశారు. అక్టోబర్ 16న విడుదల చేసే మేనిఫెస్టోలో సింఎం కెసిఆర్ మాటలు కోటలు దాటుతాయని చేతలు మాత్రం గడపదాటవని జూపల్లి నిందించారు. రాష్ట్రప్రజలకు ముందుగా కెసిఆర్ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ధరణి,భూమాఫియాపై సిబిఐతో విచారణ జరింపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉప ఎన్నికలలో మీరు ఖర్చుపెట్టినంతగా ప్రపంచంలో ఎవరూ ఖర్చుపెట్టరని ఇదీ మీ ఆదర్శం అని ఆయన అన్నారు. రైతుకు తెలంగాణ ప్రభుత్వం చేసింది రుణమాఫీ కాదని కేవలం వడ్డీ మాత్రమే 9 ఏళ్ళలో చేశారని ఆయన ఎద్దేవా చేశారు. మీరు కాంగ్రెస్ ట్రైలర్ చూశారని కారును గుద్దుగుద్దితే అప్పడం కావాలి ఈనెల 26న ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే వస్తున్నారు ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చేస్తారు అని ఆయన అన్నారు. కొల్లాపూర్ నుంచి పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నానని ఆయన తెలిపారు. కల్వకుర్తి భీమా నెట్టంపాడు కాంగ్రెస్ పూర్తి చేసింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వెంటనే పూర్తిచేయాలి. సిఎం కెసిఆర్ 115 సీట్లకు అభ్యర్థులు ప్రకటించి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా వుందని అన్నారు. గతంలో పోటీ చేసినవాళ్లు ఎలాంటి వారో యావత్ రాష్ట్రం చూసిందని ఆయన అన్నారు. మైనంపల్లి హన్మంతరావు వెంకన్న సాక్షిగా డబ్బాపెట్టే స్లిప్పర్ చెప్పులతో వచ్చిన హరీష్‌రావు వేల కోట్లు ఎలా వచ్చాయో వివరించారు. ఆయన కెసిఆర్‌కు ఆత్మగౌరవం రోషం పౌరుషం రుచి చూపారని అన్నారు. పట్నం మహేందర్‌రెడ్డి పౌరుషం చూపాలన కెసిఆర్‌కు దిమ్మతిరిగేలా చేయాలని కోరారు. మంత్రులు ఎమ్మెల్యేలను ప్రగతి భవన్ వచ్చినా గేట్లు తెరుచుకోవడంలేదని ఇక్కడ ప్రజాస్వామ్యం లేదని ఆయన అన్నారు. గాంధీ, నెహ్రూ కుటుంబంకంటే మీరు గొప్పనా అని ప్రశ్నించారు. కెసిఆర్ గజ్వేల్ కాదని కామారెడ్డికి పారిపోవడం ఆయన ఓటమిని అంగీకరించడమే అని జూపల్లి భాష్యం చెప్పారు.

# ప్రజల మానప్రాణాలను గాలికొదిలేసిన ప్రభుత్వాన్ని తరిమికొడదాం

## 'ఎక్స్' వేదికగా టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ధ్వజం

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ప్రజల మానప్రాణాలను గాలికి వదిలేసిన బిఆర్ఎస్ పాలనపై తిరుగబడుదాం తరిమికొడుదాం అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో ట్వీట్ చేస్తూ ధ్వజమెత్తారు. విశ్వనగరం చేశామని కెసిఆర్ గప్పాలు కొట్టే మన హైదరాబాద్ బిఆర్ఎస్ పాలనలో గంజాయికి, మత్తు పదార్థాలకు అడ్డాగా మారింది. నిన్న సింగరేణి కాలనీలో నేడు మీర్‌పేటలో ఆడబిడ్డలపై అఘాయిత్యాలు కలచివేస్తున్నాయి, పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుని ప్రజల మాన ప్రాణాలను గాలికి వదిలేశారు. ఇలాంటి పాలనపై తిరగబడదాం-తరిమికొడుదాం అని రేవంత్ ట్వీట్ చేశారు. మీర్‌పేటలో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. కొందరు యువకులు ఇంట్లోకి దౌర్జన్యంగా వెళ్ళి బాలికను ఎత్తుకెళ్ళి అఘాయిత్యానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు, మరోవైపు నిందితులకు కఠినంగా శిక్షించాలంటూ ప్రతిపక్ష పార్టీల నేతల ఆందోళనలు చేపట్టారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# జంతర్‌మంతర్ వద్ద కాదు ప్రగతిభవన్‌లో పోరాటం చెయ్

- కవితకు హితవు పలికిన టిపిసిసి అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి



మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మహిళా రిజర్వేషన్ కోసం భూటకపు పోరాటం జంతర్‌మంతర్ వద్ద చేయడం కాదు సందర్భం వచ్చింది ఇపుడు ప్రగతి భవన్‌లో మహిళా ప్రాతినిధ్యం పెంచుమని పోరాటం ఎమ్మెల్సీ కల్వకుంట కవిత చేయాలని టిపిసిసి ఉపా ధ్యక్షురాలు శోభరాణి, అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి, కల్వల సుజాతలు హితవు చెప్పారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మీ అయ్య మహిళల పట్ల చూపిన వివక్షపై పోరాటానికి కవిత నీవు సిద్దమా అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తున్న కవిత మీ నాయన కూడా కాంగ్రెస్‌లోనే రాజకీయాల ఓనమాలు దిద్ది రాజకీయాలు చేశారు ఆసంగతి ముందు తెలుసుకో అని వారు హితవు చెప్పారు. మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే. మహిళలకు రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదించిన ఘనత కాంగ్రెస్‌దే అని వారు అన్నారు. లిక్కర్ కుంభకోణంలో పరువు కోల్పోకుండా జంతర్‌మంత్ వద్ద భూటకపు ధర్నా చేశావ్ అని మహిళా నాయకురాళ్ళు ఆరోపించారు. ఎంపిగా ఏనాడైనా మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడావా అని వారు నిలదీశారు. మోడీతో అంటకాగడమే మీకు తెలిసిన విద్య అని అన్నారు. సిగ్గువుంటే మోడి కెసిఆర్‌పై పోరాటంకు రా లేదంటే మూసుకొని వుండు అని కవితకు హెచ్చరిక చేశారు. హైదరాబాద్‌లో బాలికలపై మహిళలపై తాగుబోతులు అత్యాచారాలు చేస్తూ వుంటే కవిత ఏం చేస్తుందని ప్రశ్నించారు. మహిళా స్వావలంభపై ఆసక్తి వుంటే కాంగ్రెస్‌పై కాదు బిఆర్ఎస్‌పై పోరాటం చేయాలని వారు కోరారు. బిఆర్ఎస్ మహిళలకు కేటాయించచిన ఏడు సీట్లపై నిరసన తెలపడానికి నిరసన వేదిక ఫామ్‌హౌజా, ప్రగతిభవనా ముందు తేల్చుకో. మహిళలకు అత్యున్నత పదవులు ఇచ్చింది కాంగ్రెస్ మాత్రమే. కాంగ్రెస్‌ను ప్రశ్నించే నైతికత బిఆర్ఎస్ కు కవితకు లేదని వారు

# కులవృత్తులను ప్రోత్సహిస్తున్న సిఎం కెసిఆర్

## ఎంపిపి గండ్రకోట శ్రీదేవి సుధీర్‌యాదవ్



**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసిఆర్ కులవృత్తులను ప్రోత్సహిస్తూ సామాన్యులను సైతం ఆదుకుంటున్నారని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో 14 కులాలకు చెందిన 59 మంది లబ్దిదారులకు బీసీ బంధు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా కులవృత్తుల వారు ఎన్నో ఇంబ్బందులు పడ్డారని, కులవృత్తులను ప్రోత్సహించకపోవడంతో అవి కనుమరుగయ్యాయని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం వచ్చాక కులవృత్తులను ప్రోత్సహించేందుకు ఒక్కో లబ్దిదారుడికి రూ. 1 లక్ష చొప్పున ఇస్తున్నారని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల కారణంగా ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారని అన్నారు. కేసిఆర్ కలలు కన్న బంగారు తెలంగాణ వచ్చినట్లేనని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు రూపొందించి పేద ప్రజలను ఆదుకుంటారని ఆమె తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వంలో కులవృత్తుల మీద ఆధారపడి జీవించే వివిధ కులాల వారికి ప్రోత్సహకంగా లక్ష రూపాయలు బ్యాంకు లింకేజీతో సంబంధం లేకుండా రుణాలు అందిస్తున్నారని వివరించారు. గౌడ కులస్తుల కోసం ఈత, తాటి వనాలు నాటి, చెట్టు పన్ను మాఫీ చేయడం, చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు పడి గాయపడిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా పెంచడం జరిగిందని ఆమె తెలిపారు. చేనేత కార్మికులను ఆదుకోవడానికి పెన్షన్ ఇవ్వడం, 50 శాతం సబ్సిడీపై నూలు అందజేయడం, బ్రతుకమ్మ పండుగ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికులకు చీరలు నేయడం వల్ల ఉపాధి కల్పించి ఆదుకోవడం జరుగుతుందని ఎంపీపీ తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని ఎంపీపీ అన్నారు.

**104 మంది దివ్యాంగులకు 177 ఉపకరణాలు**

దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసిఆర్ కృషిచేస్తున్నారని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాల యంలో విద్యాశాఖ తరపున 104 మంది దివ్యాంగులకు రూ. 9,25,000 లు ఖర్చుతో 177 ఉపకరణాలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. ఇదే వేదిక పైన ఎంపీపీ 107 మంది వంట కార్మికులకు తన స్వంత ఖర్చులతో ఏకరూప రంగు కలిగిన చీరలు ఇస్తానని ప్రకటించగా మహిళలందరు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బడి పథకంలో పాఠశాల భవనాలు, మరమ్మతులు, మరుగు దొడ్లు, వంటశాలలు నిర్మిస్తున్నారని తెలిపారు.

# బాలిక అత్యాచార ఘటనపై రోడ్డెక్కిన కాంగ్రెస్, బిజెపి

- రోడ్డుపై బైఠాయింపు.. పోలీసుల అరెస్టు




నందనవనం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** బాలికపై సామూహిక అత్యాచార సంఘటన నేపథ్యంలో మంగళవారం ప్రతిపక్షాల ఆందోళనలతో నందనవనం అట్టుడికింది. బాలిక కుటుంబానికి న్యాయం చేయాలనీ, డ్రగ్స్, గంజాయి అమ్మకాలు, బెల్టు షాపుల నిర్మూలన విషయంలో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డెక్కారు. ఈ మేరకు మహేశ్వరం, ఎల్‌బినగర్ నియోజక వర్గాల నుండి పెద్ద సంఖ్యలో ఆయా పార్టీల నాయకులు కార్యకర్త లతో కలిసి నందనవనం రోడ్డుపై బైఠాయించి ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం నుండి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్, ఎల్‌బినగర్ నియోజకవర్గం నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, రంగారెడ్డి బిజెపి అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డిలతో పాటు టిపిసిసి అధికార ప్రతినిధి బొజ్జ సంధ్యారెడ్డి నందనవనం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు సిఎం కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాలో వారు మాట్లాడుతూ బాధిత బాలికకు న్యాయం చేయాలనీ, రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే భారీ సంఖ్యలో ఉన్న పోలీసు బలగాలు వారిని బలవంతంగా అరెస్టు చేసి అబ్దుల్లాపూర్‌మెట్ పిఎస్‌కు తరలించారు. వారితో పాటు బడంగ్‌పేట్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమృతానాయుడు, పెద్దబావి మౌనిక సుదర్శన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా అరెస్టులను కాంగ్రెస్, బిజెపి నాయకులు ఖండించి బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.



గ్రామానికి చేరుకున్న వీరజవాన్ చంద్రశేఖర్ ముదిరాజ్ పార్థివదేహం

# అధికార లాంఛనాలతో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు

## హాజరైన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, నాయకులు

**కొందుర్గు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** జమ్ముకాశ్మీర్ సమీపంలోని లద్దాఖ్‌లో ట్రక్ బోల్తాపడిన ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీ జవాన్ నీరటి చంద్రశేఖర్ (30) అంత్యక్రియలు సోమ వారం రాత్రి అధికార లంచనాలతో తిర్మన్ దేవునిపల్లిలో నిర్వహించారు. సోమవారం రాత్రి 9 గంటలకు మండల కేంద్రానికి స్వర్గీయ చంద్రశేఖర్ పార్థివదేహాన్ని ప్రత్యేక ఆర్మీ వాహనంలో చేరుకున్నది. స్థానిక రైస్ మిల్ వద్దకు వాహనం రాగానే యువకులు, మండల ప్రజలు జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. ఆ వాహనంపై పూలు చల్లుచకుంటూ ఊరేగింపు తీశారు. దాంతో మండల కేంద్రంలో అమర్‌హై చంద్రశేఖర్, భారతమాతాకి జై అంటూ నినాదాలతో మారుమ్రోగిపోయింది. అనంతరం యువకులు ఆర్మీ వాహనం ముందు ర్యాలీగా తిర్మన్‌దేవునిపల్లి వరకు వెళ్లారు. చంద్రశేఖర్ భౌతికదేహం గ్రామానికి చేరుకోవడంతో కుటుంబసభ్యులతోపాటు బంధుమిత్రుల రోదనాలు మిన్నం టాయి. సంప్రదాయం ప్రకారం అన్ని కార్యక్రమాలు జరిపిన గ్రామస్థులు అనంతరం చంద్రశేఖర్ వ్యవసాయ పొలంలోనే ఆర్మీ సిబ్బంది స్థానిక అధికారులు కలిసి అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

**తండోపతండాలుగా జనం..**

చివరి సారిగా చంద్రశేఖర్ మృతదేహాన్నిచూడానికి చుట్టు పక్కల మండలాలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు, యువకులు సోమవారం ఉదయం నుంచే తిర్మన్‌దేవునిపల్లికి చేరుకొని రాత్రి అంత్యక్రియాలు పూర్తయ్యే వరేకు ఉన్నారు. ఎవ్వరిని చూసిన కంట తడి కన్పించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తహసీల్దార్ రమేష్‌కుమార్, పోలీస్ ఉన్నతాధికారులు, స్థానిక ఎస్సై కృష్ణయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, బీజేపీ నాయకులు మిథున్‌రెడ్డి, అందెబాబయ్య, శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, జడ్పీటీసీ ఎదిరా రాగమ్మతో పాటు వివిధ పార్టీల నాయకులు, స్నేహితులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 50 యేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో సిఎం కెసిఆర్‌కు తెలియదా?

## కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్న

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** 50 యేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో సిఎం కెసిఆర్‌కు తెలియదా అని భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. సూర్యాపేట సభలో సిఎం కెసిఆర్ చేసిన వ్యాఖ్యలతో పాటు భారస మొదటి విడుత అభ్యర్థుల జాబితా పై వెంకటరెడ్డి స్పందించారు. కెసిఆర్ రాజకీయ జీవితం మొదలైంది కాంగ్రెస్ పార్టీ నుంచేనని, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మించింది. కాంగ్రెస్ హయాంలోనే అని కెసిఆర్‌కు తెలియదా అని ఎద్దేవా చేశారు.కర్నాటకలో కూర్గ్ లో జరుగుతున్న బొగ్గగనుల ఉక్కు ఆధారిత పరిశోధన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ స్టడీ టూర్‌లో కోమటిరెడ్డి మాట్లాడినారు. గత 50 యేళ్లలో కాంగ్రెస్ చేసి అభివృద్ధిని వివరించారు. కెసిఆర్ ప్రకటించిన 115 మంది అభ్యర్థుల ఆస్తులు ఎమ్మెల్యేలు కాకముందు ఎంత? పదవి పొందాక ఎంత పెరిగింది వివరాలు సేకరించి సోషల్ మీడియాలో షేర్ చేయాలని కార్యకర్తలను ఉద్యమకారులను నిరుద్యోగులను కోరారు.

# అత్యాచార ఘటనపై పోలీసు శాఖ సీరియస్

## నిందితుల వేటలో పోలీసు బృందాలు



మీడియాతో మాట్లాడుతున్న ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** నందనవనంలో మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం ఘటనను పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకున్నదని ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ వెల్లడించారు. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ బాధిత బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగిందని అన్నారు. బాలిక ఫిర్యాదు మేరకు అత్యాచారానికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేశామనీ వారిని అరెస్టు చేయడానికి కమీషనర్ ఆదేశాల మేరకు ఏడు బృందాలతో గాలిస్తున్నట్లు తెలిపారు. అత్యాచార ఘటను అన్ని కోణాల నుండి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అత్యాచారానికి పాల్పడింది ముగ్గురని బాలిక పేర్కొన్నదనీ అయితే ఈ ఘటనలో ఎనిమిది ఉన్నారని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఎంక్వైరీ చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. నిషేధిత గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతుందని డిసిపి స్పష్టం చేశారు.



# నాగజ్యోతికి ఎన్నికల ఖర్చు కోసం రూ.1.50 లక్షలు

## నెల జీతాన్ని అందించిన రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి

**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిఎం కేసిఆర్ బడే నాగజ్యోతి పేరు ప్రకటించడంతో తెలంగాణ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పేదింటి బిడ్డ అయినందున ఆమె ఎన్నికల ఖర్చుకు తనవంతు సాయంగా నెల జీతం రూ. 1 లక్ష 50 వేల చెక్కును రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు ప్రజల ఆశీర్వాదంతో నాగజ్యోతి ఎమ్మెల్యే అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. నాగజ్యోతి నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగిందని, కటిక పేదరికాన్ని చూసిన ఆమె ప్రభుత్వ స్కూల్లో, హాస్టళ్లలో ఉండి ఉన్నతచదువులు చదివారని తెలిపారు. అమ్మ నాన్న కూడా లేని ఆమెకు నియోజకవర్గ ప్రజలే అమ్మానాన్నలై, అన్నాదమ్ములై, అక్కాచెల్లెళ్లయి అండగా నిలిచారని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఓ పేదింటి బిడ్డ, అందులోను మహిళ రాజకీయాల్లోకి రావడం చాలాఅరుదు. కానీ బడే నాగజ్యోతి సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశ్యంతో కష్టపడుతున్నారని అన్నారు. ప్రస్తుతం జడ్పీ చైర్మన్‌గా ప్రజలకు సేవచేస్తున్నారని సతీష్‌రెడ్డి వివరించారు. సిఎం ఆశీస్సులతో సర్పంచ్ నుండి జడ్పీ చైర్ పర్సన్‌గా ఎదిగిన నాగజ్యోతి ములుగు నియోజకవర్గ ప్రజలంతా అండగా ఉండి, తమ ఇంటి బిడ్డగా భావించి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు.



సమావేశమై చర్చిస్తున్న పలు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు

## మావోయిస్టుల కదలికలపై అంతర్రాష్ట్ర జిల్లా చీఫ్‌ల సమావేశం

**భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికను రూపొందించడానికి మంగళవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఐటీసీ గెస్ట్‌హౌస్ నందు మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా, ఎన్నికల సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా నిర్ణయాలు తీసుకున్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేకనిఘా ఏర్పాటు చేసి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సమావేశంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, సుకుమా జిల్లా కలెక్టర్ హారీష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్.జీ, ములుగు జిల్లా ఎస్పీ గౌస్ఆలం, జయశంకర్ భూపాలపల్లి ఎస్పి పీ.కరుణాకర్, ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిం సిన్హా భద్రాచలం ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు తొలిసారి ఎదురుదెబ్బ తలగడం ఖాయం

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ఎదురుదెబ్బ తగలడం ఖాయమని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌చుగ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ ప్రకటించిన 115 మంది బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా చూస్తే ఇది అర్థమవుతుందన్నారు. ఎమ్మెల్యేలపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వస్తున్నాయని, నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామంటూ గతంలో కెసిఆర్ అన్న వ్యాఖ్యలు చూస్తే ఈ సారి పెద్ద ఎత్తున మార్పులు ఉంటాయని అంతా అనుకున్నారని, తీరా అభ్యర్థులను చూస్తే ఏడు చోట్ల మినహా దాదాపు అందరూ ఎమ్మెల్యేలకు మళ్లీ టికెట్లు ఇచ్చారన్నారు. కెసిఆర్ పార్టీ సిగ్గు తప్పిన విదానాన్ని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. కొద్ది రోజుల క్రితం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సమావేశంలో మాట్లాడుతూ కనీసం 20 మంది ఎమ్మెల్యేలు దళితబంధు పథకంలో 30శాతం లంచం తీసుకుంటున్నారని, తన వద్ద సమాచారం ఉందని ప్రకటించారన్నారు.

## నేటి నుండి మూడు రోజులపాటు భారీ వర్షాలు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 23, 24, 25 తేదీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం ఉందని తెలిపింది. ద్రోణి ప్రభావంతో భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, సిరిసిల్లా, సంగారెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్‌లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే వీలుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో లో తట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మత్స్యకారులు జలాశయాల్లోకి చేపల వేటకు వెల్లరాదని హెచ్చరించింది.

# ఢిల్లీలో మహిళా రిజర్వేషన్‌లంటూ ఎమ్మెల్సీ కవిత దొంగదీక్ష

### ● బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** చట్టసభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్ కావాలని ఢిల్లీలో ఎమ్మెల్సీ కవిత దొంగ దీక్ష చేశారంటూ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. లిక్కర్ కేసులో దారి మళ్లించేందుకు కవిత దీక్ష చేశారన్నారు. తెలంగాణలో 33శాతం సీట్లు మహిళలకు ఇవ్వలేదని మీ నాన్నను ఎందుకు అడగలేదన్నారు. మహిళా బిల్లును చించేసిన పార్టీలతో కలిసి వెళ్లిన కవి, కెసిఆర్ బిడ్డ తప్ప ఇంకే మహిళా కనిపించదన్నారు. రక్షణ శాఖ, విదేశీ వ్యవహారాల శాఖను మహిళలకు ఇచ్చిన ఘనత మోడి అన్నారు. కీలకమైన ఆర్థిక శాఖ మహిళలకు కేటాయించారన్నారు.

ఆదివాసి మహిళను రాష్ట్రపతిగా పెడితే బిఆర్ఎస్ ఆమెకు వ్యతిరేకంగా ఓటుకు పాల్పడిందన్నారు. మహిళల మీద నగరం నడిబొడ్డున అనేక ఆకృత్యాలు జరిగినా సిఎం క్యాంప్ ఆఫీసులో పనిచేసే ఏ అధికారి మాట్లాడలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలోఉన్న అధికారులందరికి రాజకీయ పిచి పట్లుకుందన్నారు. సిఎం కాళ్లు మొక్కి ఐఎఎస్‌ల గౌరవం తీస్తున్న ఆఫీసర్లు అన్నారు. రాజకీయాల మీద ఆసక్తి ఉన్న వారు ఎవరైనా రాజనా చేసి రాజకీయాల్లో రావాలన్నారు. ఏ పథకం ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ కార్యాకర్తలకు, నేతలకు ఇవ్వాలని ఆదేశాలు ఇస్తున్నారన్నారు. ఎకరం రూ.100కోట్లు పలికిందని అంటున్నారు సామాన్యుడు దాని కొనలగడా అంటూ ప్రశ్నించారు. కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై భూములు వారికే కట్టబెట్టి దోచుకుంటున్నారన్నారు. ఖరీదైన భూములను పార్టీ ఆఫీసుల పేరుతో తక్కువకు కొట్టేశారన్నారు. మద్యం మీద ఉన్న శ్రద్ధ విద్యమీద ఎందుకు లేదన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వడం లేదన్నారు. ఇచ్చిన వాటిలో పేపర్ లీకేజీ చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రకటించిన వారిలో చాలా మందిపై అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్‌కు చెందిన ఐదు సీట్లు మాత్రమే మార్చి మిగిలిన వారిని కంటిన్యూ చేశారన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి మత కల్లోలాలు రేపే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రజల విశ్వాసం కోల్పోయిందని, అన్ని వర్గాలు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు



మంగళవారం బిజెపి రాష్ట్రష కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

ఎన్నికుట్రలు చేసి బిజెపి విజయాన్ని అడ్డుకోలేరని, అభద్రతాభావంతోనే కామారెడ్డిని నుంచి పోటీ చేస్తున్నారని, బిసి అయిన గంప గోవర్ధన్‌ను పక్కకు పెట్టి సిఎం కెసిఆర్ పోటీ చేస్తున్నారన్నారు. దమ్ముంటే అక్బరుద్దిన్ ఓవైసి మీదగానీ, ఈటల మీదగానీ పోటీ చేస్తారా అంటూ సవాల్ విసిరారు.

## గిరిజన మహిళపై పోలీసుల దాష్టీకం కేసు

**సుమోటోగా విచారణకు స్వీకరించిన హైకోర్టు**

**డిజిపి, హోంశాఖ ముఖ్యకార్యదర్శికి నోటీసులు జారీ**

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** పంద్రాగస్టు రోజున నగర శివార్లలోని ఎల్‌బి నగర్‌లో అర్ధరాత్రి వేళ లక్ష్మి అనే గిరిజన మహిళను పోలీసులు అకారణంగా పోలీసు స్టేషన్‌కు తరలించి ఆమెను లాఠీలతో చిత్ర హింసలకు గురిచేసిన ఘటనపై హైకోర్టు మంగళ వారంనాడు సుమోటో గా విచారణకు స్వీకరించింది. దీనిపై జడ్జి సూరేపల్లి నంద రాసిన లేఖను విచారణకు స్వీకరించిన హైకోర్టు ధర్మాసనం ఈ ఘటనపై వెంటనే వివరాలు అందజేయాలని డిజిపి అంజనీ కుమార్ సహా హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, రాచకొండ పోలీసు కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్, ఎల్‌బి నగర్ డిసిపి సాయిశ్రీ, ఎల్‌బి నగర్ ఎసిపి, ఇన్‌స్పెక్టర్లకు నోటీసులు జారీ చేసింది.

గిరిజన మహిళ పట్ల జరిగిన అమానవీయ ఘటనపై పోలీసు స్టేషన్‌లో వున్న సిసి కెమెరాలలోని ఫుటేజిలను సమర్పించాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఈ ఘట న నాలుగు రోజులు ఆలస్యంగా వెలుగు చూడడం తెలిసిందే. దీనిపైనా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తాను అమాయకురాలినని, దేవర కొండ నుంచి మీర్‌పేట్‌లో గ ల తన ఇంటికి వెళుతు న్నానని, ఆగస్టు నెల 30వ తేదీన తన కూతురు వివాహం వుందని, దీనికి సంబంధించిన శుభలేఖ చూపించినా పోలీసులు లాఠీలతో కొట్టడం ఏ మిటనీ హైకోర్టు ప్రశ్నించింది. గిరిజన మహిళ విషయంలో హైదరాబాద్ నగరంలోనే ఇలా ప్రవర్తిసే ఎలా అని హైకోర్టు పేర్కొంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కోరింది. ఈ కేసు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## మైనంపల్లి స్థానంలో మరో అభ్యర్థి కోసం అన్వేషణ

### కీలక అనుచరులను బిఆర్ఎస్ వైపు తిప్పుకున్నాకే చర్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 22:** మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావుపై బిఆర్ఎస్ అధిష్ఠానం ఆగ్రహంతో ఉంది. ఏ క్షణమైనా మైనంపల్లిపై సస్పెన్షన్ వేటు పడే అవకాశం ఉంది. మంత్రి హరీశ్‌రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో మైనంపల్లి వ్యాఖల్యపై సిఎం కెసిఆర్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు,బిఆర్ఎస్ ముఖ్యనేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మైనంపల్లి వ్యాఖ్యలను సహించని కెసిఆర్ అభ్యర్థుల జాబితా ప్రకటించినప్పుడే పోటీ చేయాలా వద్దా అనేది... మీ ఇష్టం' అని క్లీయర్ కట్‌గా చెప్పేశారు. పనిలో పనిగా చివరి నిమిషంలో అయినా సరే కొందరు అభ్యర్థులను మార్చే చాన్స్ ఉందని కూడా చెప్పేశారు. ఈ క్రమంలో బరిలో ఇద్దరు కీలక వ్యక్తులను పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదే సమయంలో మైనంపల్లి కీలక అనుచరులనంతా బిఆర్ఎస్‌లోకి పూర్తిగా లాగేసిన తర్వాతే ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అధిష్ఠానం వ్యూహ రచన చేసింది. ఆయన వద్ద కీలక అనుచర వర్గం లేకుండా చేసిన తర్వాతే సస్పెన్షన్ వేటు వేయనుంది. అదీగాక మైనంపల్లికి ప్రత్యామ్నాయంగా అభ్యర్థిని ఎంపిక చేసిన తర్వాతే వేటు వేసేందుకు రంగం సిద్దమవుతోందని సమాచారం. మల్కాజిగిరి అభ్యర్థి మార్పు కోసం ప్రత్యేక కసరత్తు చేస్తున్నారు. అల్వాల్ కార్పొరేటర్ చింతల విజయశాంతిరెడ్డి, కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజేశఖర్‌రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలియివచ్చింది. ఈ ఇద్దరి అభ్యర్థిత్వానికి సంబంధించి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత,ఇతర సీనియర్ నేతలు చర్చించినట్లు సమాచారం.



కాన్పూర్‌లో కొఠారీ గ్రూప్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో కొఠారీ ఇండస్ట్రియల్ గ్రూప్ పౌండర్ చైర్మన్ మన్‌సుఖ్‌బాయి జీవితంపై 'శూన్య సే గగన్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న యుపి విధానసభ స్పీకర్ సతీశ్ మాహనా, సిఎండి దీపక్ కొఠారీ, శ్రీమతి ఆర్తికొఠారీ తదితరులు

## సిపిజిఇటి-2023లో 93.42 శాతం అర్హత

### రాష్ట్రంలో 44,756 పిజి సీట్లు

### ఫలితాలు విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్‌పీజీఎంట్రన్స్ ఎగ్జామ్(సీపీజీఈటీ)-2023లో 93.42 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. రాష్ట్రంలో 44.756 పీజీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. సీపీజీఈటీ-2023 ఫలితాలను మంగళవార హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్లు ప్రొఫెసర్ వెంటకరమణ, ప్రొఫెసర్ మహమ్మద్, కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి పాల్గొంటారు. రాష్ట్ర యూనివర్సిటీలైన ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, జేఎన్‌టీయూ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాల్లో మొత్తం 45 కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించారు. పరీక్షలకు 68,422 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 59,665 మంది హాజరయ్యారు. కామన్ పీజీ ఎంట్రన్స్ పరీక్షలను జూన్ 30 నుంచి జులై 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు సెషన్‌లలో నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో బాలురు 22,468 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 19,435 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 18,172 మంది అంటే 93.50 శాతం అర్హత సాధించారు. ఇక బాలికలకు సంబంధించి 45,954 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో40,230 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 37,567 మంది అర్హత సాధించారు.93.38 శాతం మంది అర్హత సాధించారు. మొత్తంగా పరీక్షకు 68,422 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 59,665 మంది పరీక్షకు హాజరయ్యారు. అందులో 55,739 మంది(93.42 శాతం) అర్హత సాధించారు. ఇందుకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను త్వరలో ప్రకటించనున్నట్టు వారు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలు మొత్తం 287 కాలేజీల్లో 44,756 పీజీ సీట్లు అందుబాటులో ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఈ ఏడాది కొత్తగా ఎంఎస్సీ డాటా సైన్స్ కోర్సును ప్రవేశ పెడుతున్నట్టు అధికారులు తెలిపారు. ఎంఎస్సీ డాటా సైన్స్‌లో కూడా సీట్లు తీసుకోనున్నట్టు ప్రకటించారు.

# కాంగ్రెస్ గెలుస్తుంది.. రూ. 4వేల పెన్షన్ ఇస్తుంది

**అధికారంలోకి రాగానే రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ**

**చేవెళ్ల బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక: టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** కాంగ్రెస్ గెలుస్తుంది తెలంగాణలో ఇందిరమ్మరాజ్యం వస్తుంది నెలకు రూ.4వేల పెన్షన్ ఇచ్చి తీరుతుంది అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లిహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో మంగళవారం చేవెళ్ళ నియోజకవర్గం శంకర్‌పల్లి కి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ శ్రీకాంత్, బిజెపి మాజీ జడ్పీటిసి రవీందర్, పలువురు సర్పంచ్‌లు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా ఆయన ఆ నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మరింత పకడ్బందిగా అమలు చేస్తామని వృద్దులు, వితంతువులు, వికలాంగులు,బీడికార్మికులు, ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికులు, ఎడయిడ్స్ బాధి తులు, ఫైలేరియా, దయా లసిస్ రోగులకు నెలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామన్నారు.తెలంగాణ వస్తే బతుకులు బాగుపడుతాయన్న కెసిఆర్ పేదల సంక్షేమాన్ని మరిచారని ఆయన విమర్శించారు. దళితులకు మూడెకరాలు భూమి, డబుల్‌బెడ్ రూమ్‌ఇళ్ళు అని ఇచ్చిన హామి నెరవేర్చలేదన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా చెల్లించడంలేదని ఆవేదన చెందారు. వరి వేస్తే ఉరే అని చెప్పిన రైతు వ్యతిరేకి మన ముఖ్యమంత్రి అని ఆయన అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక 88వేల మంది రైతులు చనిపోయారని చెప్పారు. దళితులకు భూమి పంపిణీ చేసింది కాంగ్రెస్ మాత్రమేనని ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చింది కాంగ్రెస్‌హయాంలోనే అని ఆయన గుర్తు చేశారు, రాష్ట్ర సంపదను కెసిఆర్ తన కుటుంబ సభ్యులకు దోచి పెడుతున్నారు. కెసిఆర్ కుటుంబం లక్షకోట్లు సంపాదించుకున్నారు.



హైదరాబాద్ చుట్టు పదివేల ఎకరాల భూమిని కెసిఆర్ కుటుంబం ఆక్రమించింది. ప్రశ్నించిన వారిని పోలీసులతో వేధిస్తున్నారు. పావలా వడ్డీ, బంగారుతల్లి పథకం కెసిఆర్ ప్రభుత్వం అటుకెక్కించింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రెండులక్షల రూపాయల రుణం మాఫీ చేస్తుంది. రెండులక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తుంది. రూ.500కు గ్యాస్ సిలెండర్ అందిస్తాం, ఇల్లు కట్టుకునేవారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తాం అని ఆయన అన్నారు.

## బిఆర్ఎస్ అంటేనే భారత రైతు సమితి

### రాష్ట్ర పథకాలు కాపీ కొడుతున్న కేంద్రం

### నేడు మెదక్ శంఖారావ సభలో మరో రెండు కొత్త పథకాలు: మంత్రి హరీశ్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 22, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ అంటేనే భారత రైతు సమితి అని, రైతుల సంక్షేమానికి పనిచేసే ప్రభుత్వం అని మంత్రి హరీష్‌రావు అన్నారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో నూతన సమీకృత కలెక్టరేట్, ఎస్పీ భవనం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నూతన సమీకృత కలెక్టరేట్ భవనం, ఎస్పీ భవనం, శంఖారావ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అంటే కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు అని, నిత్యం రైతు సంక్షేమం కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలనే కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతుందన్నారు. రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.

## టిక్కెట్ ఆశించి భంగపడిన ఎమ్మెల్యే రాజయ్య!

### అందరూ సంయమనంతో పనిచేయాలని సూచన

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య టికెట్ తనకే వస్తుందని ఆశించి చివరకు సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ జాబితాలో తనకు చోటు దక్కకుండా కడియం శ్రీహరికి ఇస్తూ పార్టీ అధినేత తీసుకున్న నిర్ణయంతీసుకోవడంతో టికెట్ ఆశించిన రాజయ్యకు నిరాశే ఎదురుకావడంతో భంగపాటుతప్పలేదు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మంగళవారం తన మద్దతు దారులతో సమావేశమై తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. మనోవేదనతో కన్నీటిపర్యంతమయ్యారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహం దగ్గర వర్షంలోనే తడుసూనత కాసేపు మౌనదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహం ముందు పడుకుని విలపించారు. కార్యకర్తలు ఎవరూకూడా సంయమనం కోల్పోకుండా పనిచేయాలని ఆయన సూచించారు. అందరం కలిసికట్టుగా బీఆర్ఎస్‌పార్టీలో పనిచేయాలని, అధినేత సీఎం కేసీఆర్ చెప్పిన విధంగా ఉంటూ కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని, ఆయన మాటను ప్రతీ ఒక్కరూ తూచ తప్పకుండా పాటించాలని రాజయ్య కార్యకర్తలకు సూచించారు.

## 60 యేళ్లు అధికారంలో ఉండి కాంగ్రెస్ మహిళలకు చేసేందేమిటి?

### ఎమ్మెల్సీ కవిత ఫైర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 22:** వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రకటించిన టిక్కెట్లపై తెలంగాణ బిజెపి అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కౌంటర్ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి 2సార్లు మోసం చేసిందని తప్పుపట్టారు. సంఖ్యాబలం ఉన్నా బిజెపి మహిళా బిల్లును ఎందుకు ఆమోదించట్లేదని ప్రశ్నించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల బిల్లును బిజెపి తీసుకురావాలని డిమాండ్ చేశారు. చట్టం ఉన్నందునే స్థానిక సంస్థల్లో 14లక్షల మంది మహిళలకు ప్రాతినిధ్యం దక్కిందని పేర్కొన్నారు. మీ రాజకీయ అభద్రతను మహిళా ప్రాతినిధ్యానికి ముడి పెట్టొదని కవిత మండిపడ్డారు. 60 ఏండ్ల తమ పాలనలో అసెంబ్లీ, పార్లమెంట్‌లో మహిళలకు రిజర్వేషన్లు దాటుతున్నాయని ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ నేతలపై ఫైర్ అయ్యారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు మహిళా బిల్లుపై వారి అధిష్ఠానాన్ని ఏ ఒక్కరోజైనా నిలదీశారా? అని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని గత పదేండ్లలో సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, గాంధీభవన్ గాడ్సే అయిన రేవంత్‌రెడ్డి, ప్రధాని మోడీని ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు.

# పారిశ్రామిక అభివృద్ధితోనే రాష్ట్ర పురోగతి



### రాష్ట్రంలో 109 ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** పారిశ్రామిక అభివృద్ధితో రాష్ట్ర ఆర్థికంగా పరిపుష్టి చెందుతుందనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెద్ద పీట వేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2015 సంవత్సరంలో కొత్త పాలసీని రూపొందించి ప్రణాళిక బద్ధంగా రాష్ట్రం ముందుకు సాగుతుంది. కొత్త పాలసీ రూపకల్పన ద్వారా తెలంగాణలో పరిశ్రమలు స్థాపించడం సులభతరమైంది. పరిశ్రమల స్థాపనకు అవసరమైన స్థలాలు మంజూరు ఉంచి మౌళిక వసతుల కల్పన, అనుమతుల మంజూరి అన్ని ఆన్‌లైన్ చేసింది. నూతన పారిశ్రామిక విధానం పారదర్శకంగా ఉంటంతో ఎన్నో బహుళ జాతి సంస్థలు తెలంగాణలో తమ పెట్టుబడులు పెట్టాయి.


ఇంకా చాలా సంస్థలు తెలంగాణ కేంద్రంగా తమ వ్యాపారా కార్యకలాపాలు కొనసాగించేందుకు ఉత్సాహం చూపుతున్నాయి. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎంతో మంది తెలంగాణ యువకులు పారిశ్రామికవేత్తలు కావడమే కాకుండా లక్షల మంది ఉపాధి కల్పించారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు ద్వారా స్థానిక ప్రజలకు కాలుష్య సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో 1.5లక్షల ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, రహదారుల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాలను సమకూరుస్తూ ఇండస్ట్రియల్ పార్కులను రూపొందించింది. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పోరేషన్ ఆద్వర్యంలో పరిశ్రమలకు అవసరమైన అన్ని వసతులను సమకూరుస్తూ రాష్ట్రంలో ఇప్పటి వరకు 109 పార్కులు ఏర్పడ్డాయి. మరో ఐదు సంవత్సరాలలో 70 పార్కుల రూపకల్పనకు ప్రణాళిక సిద్ధమైంది.

తెలంగాణ ప్రభుత్వ 2014వ సంవత్సరం నుంచి 2023వ సంవత్సరం వరకు ఈపార్కుల ఏర్పాటుకు కోట్ల రూపాయలు వెచ్చించింది. అన్ని మౌలిక వసతులతో తీర్చిదిద్దిన 7806 ఎకరాల స్థలాన్ని 3680 సంస్థలకు కేటాయించింది. ఇక్కడ ప్రారంభమైన పరిశ్రమల ద్వారా 2,63,222 మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. చిన్ని, మద్య తరహా పారిశ్రామిక వేత్తల కోసం రాష్ట్ర ప్రభుత్వం దండు మల్కాపూర్ గ్రామం వద్ద ఎమ్ఎస్ఎమ్ఈ పథకం ద్వారా 570 ఎకరాలలో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కును రూపొందిస్తోంది. ఇక్కడ నాలుగు వేల మంది చిన్న తరహా పారిశ్రామిక వేత్తలు రూ.1200 కోట్ల పెట్టుబడులతో తమ వ్యాపారాలు ప్రారంభించనున్నారు. ఈ పరిశ్రమలు ద్వారా మరో 15 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

రైతుకు మద్దతు ధర వచ్చే వరకు పండిన పంటను దాచుకునేందుకు గిడ్డంగులు సదుపాయం కల్పించింది. ఇలాంటి పంటలను ప్రాసెసింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేసే సంస్థలు తెలంగాణలోనే తమ ఫ్యాక్టరీలు స్థాపించడం ద్వారా తెలంగాణ రైతులకు మద్దతు ధరలు లభిస్తాయనే సదుద్దేశ్యంతో రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలల్లో ఈ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్‌లను అభివృద్ధి చేసింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఐటి పరిశ్రమలు తమ సత్తాచాటుతున్నాయి. ఇలాంటి తరుణంలో ఐటి పరిశ్రమలు తెలంగాణలో ఏర్పాటు అయితే ప్రపంచ దేశాలలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందనే సంకల్పంతో టి హబ్‌ను ఏర్పాటు చేశారు. ప్రపంచ ప్రఖ్యాత గాంచిన అమెజాన్ వెబ్ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్ ఆధానితో పాటు పలు సంస్థలు రూ.33881 కోట్ల రూపాయల పెట్టుబడులను పెట్టారు.

తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ రోజులు తరబడి తిరగాల్సిన అవసరం లేకుండా పారిశ్రామిక వేత్తలు తమ కార్యాలయాల వద్ద కూర్చుని అనుమతులు తీసుకునే విధంగా టిఎస్ ఐ పాస్‌ను ప్రవేశపెట్టారు. ఈవి ధానం ద్వారా 11 మే 2023 నుంచి 23065 యూనిట్‌లు అనుమతులు పొంది రూ.2,61,732కోట్ల కార్యకలాపాలను కోనసాగించారు. దీని ద్వారా 15,74,798 మందికి ఉపాధి అవకాశాలు పొందారు. మరో 18,587 యూనిట్లు ఒక లక్ష 54వేల 690 కోట్ల రూపాయల పెట్టుబడులతో తమ వ్యాపారాలను ప్రారంభించేందుకు అనుమతులు పొంది త్వరలోనే త్వరలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్దంగా ఉన్నాయి. వీటి ద్వారా 9,13,386 మందికి ఉపాధి లభించనుంది. నూతన పరిశ్రమల ఏర్పాటుతో పాటు నష్టాలతో నడుస్తున్న వారికి ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసింది. 550 పరిశ్రమలకు ఒక్కో సంస్థకు రూ.10కోట్ల సాయం అందించింది. రామగుండం ఫర్టిలైజర్స్ రూ.154 కోట్లు వెచ్చింది. అక్కడ మౌళిక వసతుల కల్పనకు మరో రూ.105 కోట్ల కేటాయిచింది. నష్టాలతో ఉన్న సిర్పూర్ కాగజ్‌మిల్‌ను పునరుద్ధించి, ఆ పరిశ్రమ ఉద్యోగులను ఆదుకునేందుకు రూ.87.07కోట్లను మంజూరు చేసింది. పరిశ్రమల నిర్వహణకు దేశంలోనే అత్యంత అనుకూలమైన ప్రదేశం తెలంగాణ రాష్ట్రం అనే విధంగా ప్రభుత్వం పరిశ్రమలను ప్రొత్సహిస్తుంది.

# మెగా 156 అనౌన్స్‌మెంట్




మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజుని పురస్కరించుకుని స్వచ్ఛంద సేవా, రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు చేస్తూ మెగా బర్త్‌డేని జరుపుకునే అభిమానులకు ఇది ఒక పండగలాంటి రోజు.. మెగా అభిమానులను మరింత ఆనందపరిచే విధంగా చిరంజీవి తదుపరి చిత్రం మెగా 156ను మంగళవారం అనౌన్స్ చేశారు.. ఈచిత్రాన్ని చిరంజీవి ఖైదీ నెంబర్ 150 వ చిత్రం నుంచి స్టైలిస్ట్‌గా వ్యవహరిస్తున్న సుస్మిత కొణిదెల భారీ స్థాయిలో నిర్మించనున్నారు. గోల్డ్ బాక్స్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై మెగా 156 రూపొందనుంది.. త్వర లోనే చిత్ర దర్శకుడి పేరు ప్రకటించ నున్నారు. నాలుగు దశాబ్దాలుగా వెండితెరను ఏలు తున్న లెగసీ,భావోద్వేగాలను కల్గించే అపారమైన వ్యక్తిత్వం తెరపైన, బయట పండగ లాంటి వ్యక్తి 155 చిత్రాల తర్వాత ఇపుడు మెగా 156 మెగారాకింగ్ ఎంటర్‌టైనర్ అవుతుంది.. మెగా స్టార్‌కు జన్మదిన శుభాకాంక్షలు అంటూ ప్రొడక్షన్ హౌస్ ట్వీట్ చేసింది. మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని పేర్కొంది.

# అభిమానుల సమక్షంలో 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ట్రైలర్

నవీన్ పోలిశెట్టి, అనుష్కశెట్టి జంటగా నటించిన రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. ఈచిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్‌బాబు.పి.దర్శకత్వం వహిస్తున్నారు. వంశీ, ప్రమోద్ నిర్మించారు.. శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా ఈచిత్రాన్ని సెప్టెంబర్ 7న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయన్నూరు. సోమవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. అభిమానులు,ప్రేక్షకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.. ప్రేక్షకుల నుంచి సుబ్బు, చరణ్, తులసి, శృతి, మీడియా మిత్రుల నుంచి ఐడియల్ బ్రెయిన్ జీవి చేతులమీదుగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. నవీన్ పోలిశెట్టి మాట్లాడుతూ,కొత్త తరహా సినిమాలు ఇష్టపడే అభిమా



నులకు ది బెస్ట్ మూవీ ఇవ్వాలని చాలా కథలు విన్నానని, ఆ క్రమంలో మహేష్ చెప్పిన ఈ స్టోరీ చాలా ఎగ్జయిట్ చేసిందన్నారు. తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తే తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం కల్గిందన్నారు. అనుష్క హీరోయిన్ అనగానే హ్యాపీగా ఫీలయ్యాయని చెప్పారు. ఆమెతో నా కాంబినేషన్ చాలా బాగుందన్నారు. చాలా ఎంజాయ్‌చేస్తూ సినిమాలో నటించామన్నారు.. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మహేష్‌బాబు.పి,నటుడు మహేష్ ఆచంట తదితరులు మాట్లాడారు.

# యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రాంబో'



ఎన్నో విజయవంతమైన చిత్రాలోల కీలకపాత్రల్లో నటించిన శ్రీతేజ్ హీరోగా పరిచయం అవు తున్నారు. శ్రీతేజ్ హీరోగా హిడింబ వంటి బ్లాక్‌బస్టర్‌ను అందించిన శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై రత్నాకరం అనిల్‌రాజు దర్శకత్వంలో నిర్మాత శ్రీధర్ గంగపట్నం ఓ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు.. శ్రీతేజ్ బర్త్‌డే సందర్భంగా ఈచిత్రం టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశ్యారు. ఈచిత్రానికి రాంబో అనే టైటిల్‌ను పెట్టారు. ఫస్ట్‌లుక్‌లో శ్రీతేజ్ రగ్గడ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో ఫెరోషియస్‌గా కన్పించారు.. ఇటీవల వైజాగ్ షెడ్యూల్ పూర్తిచేయ టంతో ఈసినిమా టాకీ పార్ట్ పూర్తయింది.. బ్యాలెన్స్ పాటలను చిత్రీకరించటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# ఆర్య-గౌతమ్ కార్తీక్ 'మిస్టర్.ఎక్స్'



స్టార్ హీరోలు ఆర్య, గౌతమ్ కార్తీక్ హీరోలుగా మను ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా మూవీ మిస్టర్.ఎక్స్. స్టార్ యాక్టర్ శరత్ కుమార్, నటి మంజు వారియర్ ఈచిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.లక్ష్మణ్‌కుమార్ ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ ప్రారంభమైంది.. ఈ షెడ్యూల్‌లో హీరోలు, ప్రముఖ తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ మేరకు షూటింగ్ స్టిల్స్‌ను విడుదల చేశారు. యాక్షన్ సన్నివేశాలను ఇండియా, ఉగాండా, అజర్‌బైజాన్, జార్జియా దేశాల్లో చిత్రీకరిస్తామని తెలిపారు. తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.




లేటెస్ట్ ఫొటోషూట్: అనుష్కశర్మ

**కార్తికేయ గుమ్మకొండ, నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదురులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.యువరాజ్ సమర్పణలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించారు.. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆగస్టు 25న ఈచిత్రం విడుదలకానున్న నేపథ్యంలో హీరో కార్తికేయ గుమ్మకొండ మీడియాతో మాట్లాడారు.**

## అనుకోకుండా అలా కుదిరింది:



**కార్తికేయకు 2012 అంటే ఏం గుర్తుకొస్తుంది?**

యుగాంతమే.. అప్పట్లో నేను కాలేజీలో ఉన్నాను. వార్తల్లో చర్చల్లో యుగాంతం అని ఎక్కువ విన్పించింది.. హాలీవుడ్ సినిమాలు కూడ రెండుమూడు వచ్చాయి. అవిచూశా...

**2012లో కార్తికేయకు, ఇపుడు 2023లో కార్తికేయకు మీరు గమనించిన మార్పు ఏంటి?**

మెచ్యూరిటీ పెరిగింది.. అపుడు జీవితం అంతా తెలుసు అనుకునేవాళ్లం.. ఇపుడు ఏమీ తెలియదని అర్థమైంది.. అప్పట్లో చేష్టలు పిల్లల తరహాలో ఉండేవి. ఇపుడు కాస్త పద్ధతిగా ఉంటున్నాను.

**బెదురులంక 2012 కథ మీ దగ్గరకు ఎలా వచ్చింది ఆ కథ ఏంటి?**

అజయ్ భూపతి ద్వారా దర్శకుడు క్లాక్స్ నాకు పరిచయం అయ్యారు. రామ్‌గోపాల్ వర్మ దగ్గర వాళ్లిద్దరూ కొలీగ్స్.కరోనా సమయంలో నాకు క్లాక్స్ కథ చెప్పారు.. ఆ సమయంలో ప్రపంచం అంతం అయిపోతుందని అన్నట్టు ప్రచారం జరిగింది కదా.. కథకు బాగా కనెక్ట్ అయ్యాను.ప్రేక్షకుల్లో మార్పు వచ్చింది.. కథలో కొత్తదనం, వినోదం ఉండటంతో ఓకే చేశా.

**శివ శంకర వరప్రసాద్ పేరు మీరే సజెస్ట్ చేశారట?**

సినిమాలో క్యారెక్టర్ పేరు శివ.. ఆ సన్నివేశం దగ్గర శివ షో బిగిన్స్..శివ ఆట మొదలు.. అన్నట్టు చెప్పాలి... ఇంపాక్ట్ సరిపోవటం లేదని, శివ పేరు చిన్నగా ఉందని అనుకుంటున్నాం.. సెట్‌లో ఎవరో శివశంకర్ అయితే బాగుంటుందేమో అన్నారు. అపుడు శివ శంకర వరప్రసాద్ పేరు స్ట్రైక్ అయ్యింది.. అప్పటికపుడు వచ్చిన ఐడియాకు ఆ షాట్‌లో అలా చెప్పాం.

**మీకు నేహాశెట్టి మధ్య సన్నివేశాలు ఎలా ఉంటాయి? ప్రేమకథ ఎలా ఉండబోతోంది?**

సిటీ నుంచి ఊరికి వచ్చిన యువకుడిగా నా క్యారెక్టర్ ఉంటే.. బెదురులంక ప్రపంచం మాత్రమే తెలిసిన ప్రెసిడెంట్‌గారి అమ్మాయిగా నేహాశెట్టి కనపడుతుంది.. శివతో ప్రేమలో ఉంటుంది. శివ స్ట్రాంగ్ క్యారెక్టర్.. అందరిముందు ఐలవ్యూ చెబుతాడు.. ప్రేమించిన అబ్బాయికి లవ్యూ చెప్పటానికి అమ్మాయి భయపడుతుంది.. వాళ్లిద్దరి మధ్య సన్నివేశాలు ఎలా ఉండాలో. ఆ పరిధి మేరకు ఉంటాయి.. సీన్స్ అన్నీ క్యూట్‌గా ఉంటాయి.. సాంగ్స్,సీన్స్ షూట్ చేసేటపుడు మా మధ్య కెమిస్ట్రీ వర్కవుట్ అయ్యిందని అర్థమైంది.

**ఈచిత్రం తర్వాత మరోసినిమా ప్రకటించలేదు. కారణాలు ఏంటి?**

కథల ఎంపికలో మరింత జాగ్రత్తగా ఉంటున్నాను. సినిమాలు ప్రకటించలేదు.. గానీ చర్చలు జరుగుతున్నాయి. యూవీ క్రియేషన్స్ సంస్థలో ఓ సినిమా చేస్తున్నా.. యాక్షన్ అండ్ క్రైమ్ కామెడీ జానర్ ఫిల్మ్ అది.. ప్రశాంత్ అనే కొత్త దర్శకుడితో ఆ సినిమా చేస్తున్నాను.. మరో రెండు సినిమాలు చర్చల దశలో ఉనానయి.

**మీ జర్నీలో జయాపజయాలు ఉన్నాయి.. సక్సెస్, ఫెయిల్యూర్స్ నుంచి ఏం నేర్చుకున్నారు?**


ఒక్కో సినిమా నుంచి ఒక్కో విషయం నేర్చుకుంటాం.. ప్రతి సినిమా హిట్‌అవ్వాలని చేస్తాం. మనం ఓ రిజల్ట్ ఆశిస్తాం.. అది రానపుడు తప్పు, ఎక్కడ జరిగింది? అని ఆలోచిస్తాం.. ఉదాహరణకు ఓ సీన్ బాగుండాలని, పాయింట్ కొత్తగా ఉందనిసినిమా చేయకూడదని అర్థం చేసుకున్నా. కథ,ప్రతిసీన్ ఎగ్జయిట్ అయినపుడు మాత్రమే చేయాలి.

# 'శివోహం'



రాక్షసుడు వంటి క్రైమ్ థ్రిల్లర్‌తో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు రమేష్ వర్మ పెన్మత్స.. ఎప్పటికపుడు విలక్షణమైన సినిమాలను తెరకెక్కిస్తూ తనదైన ప్రత్యేకను ఆయన సొంతం చేసుకున్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న తదుపరి చిత్రం శివోహం... ప్రేక్షకులను ఆశ్చర్యపరచటానికి సిద్ధమవుతున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించటానికి స్క్రిప్టును సిద్ధంచేశారు.. మంగళవారం మీడియా సమావేశంలో యూనిట్ పలు విషయాలను వెల్లడించింది. మిస్టీరియస్ సాగా గురించి మీకు తెలియజేస్తున్నామని, ఎవరికీ అంతుచిక్కని నిధి.. ఓ డెవిల్‌కు మధ్య నడిచే యుద్ధం అని మేకర్స్ ప్రకటించటమే కాకుండా అందరిలోనూ క్యూరియాసిటీని కల్గించే పోస్టర్‌ను విడుదల చేశారు.. శివోహం.. పోస్టర్‌ను గమనిస్తే గుడి ద్వారం మూసివేసి, దానికి ముందు ఓ త్రిశూలం కన్పిస్తోంది.. అంతాగే పూజా సామాగ్రతి అంతా కూడ ఉంది.. ఇది ఆడియెన్స్‌లో తెలియని ఓ ఆసక్తిని కల్గిస్తోంది. రమేష్ వర్మ స్టూడియోగ్రీన్ సంస్థతో కలిసి ఈసినిమాను తెరకెక్కిస్తున్నారు. స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ మంచి క్వాలిటీ మూవీస్‌ను చేయటం స్టూడియో గ్రీన్ ఎపుడూ ముందుంటుందనే సంగతి తెలిసిందే. కెఇ జ్ఞానవేల్ రాజా సమర్పణలో ఈచిత్రం రాబోతోంది. మరిన్ని వివరాలను అతిత్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# లండన్‌లో 'ఈగల్' కొత్త షెడ్యూల్



మాస్‌మహారాజా రవితేజ ధమాకా బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రెండోసారి ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో యూనిక్ ఎంటర్ టైనర్ 'ఈగల్' చిత్రాన్ని చేస్తున్నారు.. ఇప్పటికే మేకర్స్ విడుదల చేసిన సినిమా టైటిల్ గ్లింప్స్ మంచి అంచనాలను నెలకొల్పింది... ఈగల్ కొత్త షెడ్యూల్ మంగళవారం నుంచి లండన్‌లో ప్రారంభం కానుంది.. ఈ షెడ్యూల్‌లో రవితేజ, ఇతర ప్రముఖ తారాగణంపై కొన్ని కీలక సన్ని వేశాలను చిత్రీకరించనున్నారు. ఈసినిమాలో రవితేజ మల్టీషేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కావ్య థాపర్ మరో హీరోయిన్.. నవదీప్, మధు బాల ఇతర పాత్రల్లో నటిస్తు న్నారు. కార్తీక్ ఘట్టమనేని రచన, దర్శకత్వం వహిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 2024 సంక్రాంతికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# సమాజంపై మంచి ఆలోచన రావాలనే...

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా నటించిన యాక్షన్ మూవీ గాండీవధారి అర్జున.. ఈసినిమాలో సాక్షివైద్య హీరోయిన్‌గా నటించింది. ప్రవీణ్‌సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్‌నిర్మిస్తున్న ఈచిత్రం ఈనెల 25న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ, నాకు హాలిడే అన్నా. పండుగ అన్నా మా పెదనాన్న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజే అన్నారు. నన్ను నటుడిగా తీర్చిదిద్దిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు. సినిమా హిట్టయినా, ఫ్లాపయినా నా ప్రయత్నం ఆగదు



అన్నారు. ఆడియెన్స్ సపోర్ట్‌తో ఇంకా ఇలాంటి కొత్త కథలు చేస్తూనే ఉంటానని అన్నారు. సోషల్ మెసేజ్‌లు ఉన్న సినిమాలు అలాంటి కథలు అరుదుగా వస్తాయన్నారు. ఈసినిమాలోని కోర్ పాయింట్ వల్లే ఒప్పుకున్నానని అన్నారు. ఇలాంటి సినిమాలు చూసినపుడు సమాజం గురించి ఆలోచిస్తుంటామన్నారు.అలాంటి ఆలోచనలు రావాలనే ఈసినిమాను తీశామన్నారు. అవగాహన కల్పించాలనే ఈచిత్రాన్నిచేశామని తెలిపారు. ప్రవీణ్ సత్తారు మాట్లాడుతూ, గ్లోబల్ ఇష్యూపై ఈచిత్రానిన తెరకెక్కించామన్నారు. ఎమోషన్‌ను జోడించి ఎంటర్‌టైనింగ్ యాక్షన్ జోనర్‌లో తీశానని చెప్పారు. ఇది హీరో బేస్డ్ కథ కాదని, కథలో ఓ భాగంగా హీరో ఉంటాడని అన్నారు. అందుకే ఈకథను వరుణ్‌కు చెప్పానన్నారు. 72 రోజుల షూటింగ్‌ను టీంఅంతా కలిసి కష్టపడి 54 రోజుల్లో సినిమాను పూర్తిచేశామన్నారు. హీరో డెడికేషన్ వల్లే అది సాధ్యమైందన్నారు. ఈసినిమాను మనసుతో చేశానని, మనసుకు నచ్చిన సినిమా అన్నారు. కార్యక్రమంలో నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్,శ్రీకాంత్ అడ్డాల, దిల్‌రాజు, అనిల్ రావిపూడి, హీరోయిన్ సాక్షివైద్య మాట్లాడారు.

**టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి కన్నడ హిట్‌చిత్రాన్ని తెలుగులో బాయ్స్ హాస్టల్ పేరుతోవిడుదల చేశారు. నితిన్ కృష్ణమూర్తి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రజల్వాల్ బిపి, మంజునాథ్ నాయక, రాకేష్ రాజ్‌కుమార్, శ్రీవత్స తేజస్ జయన్న ఉర్స్ నటిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 26న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు నితిన్ కృష్ణమూర్తి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**


పుట్టింది పెరిగింది కర్ణాటక, ఇంజనీరింగ్ చేస్తున్నపుడు సినిమాలోకి రావాలని నిర్ణయించుకున్నాను.. లూసియా చిత్రానికి పవన్‌కుమార్‌గారి వద్ద సహాయ దర్శకుడిగా పనిచేశాను.. తర్వాత జీ టివిలో కొన్ని యాడ్స్, ప్రోమోస్‌ను డైరెక్టు చేశాను. అక్కడ ఏడేళ్లు పనిచేశాను.. తర్వాత హాస్టల్ హుడుగారు బేకగిద్దరే కథని రాసి సినిమాగా చేశా. కన్నడలో ఈచిత్రం పెద్ద విజయం సాధించింది. ఇపుడు బాయ్స్ హాస్టల్‌గా తెలుగులో విడుదల కానుంది. ఈ కథకు యూనివర్సల్ అప్పీల్ ఉంది.. హాస్టల్స్ ప్రపంచంలో అన్ని చోట్ల ఉన్నాయి.

## యూనివర్సల్ అప్పీల్ కంటెంట్



ఇందులో ఉన్న పాత్రలు కూడ అందరూ రిలేట్ చేసుకునేలా ఉంటాయి.. ఈసినిమా తెలుగులో చాలా వర్కవుట్ అవుతుందనే నమ్మకం ఉంది.. ఎందుకంటే తెలుగు కర్ణాటక ఒకేరకమైన కల్చర్‌ని పంచుకుంటాయి.. లాగే డబ్బింగ్ కూడ తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా చాలా సహజంగా డబ్ చేశాం.. ఈచిత్రంలో దాదాపు 500కు పైగా నటీనటులు కన్పిస్తారు. 120 పాత్రలకు డైలాగులు ఉంటాయి. అందరూ చాలా చక్కగా నటించారు. నాకు చాలా మంచి టీం ఉంది. మంచి టీంవర్క్‌తో అందరినీ బ్యాలెన్స్‌చేశాం. తరుణ్‌భాస్కర్‌గారి క్యారెక్టర్‌కూడ ఆసక్తికరంగా ఉంటుంది.. చాలా ఫన్ ఉంటుంది.. అలాంటి పాత్ర ఆయన ఇప్పటిదాకా చేయలేదు. ఇందులో ఆయన పాత్ర కీలకం.. ఈసినిమా కచ్చితంగా తెలుగు ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం ఉంది.. కొన్ని రోజుల క్రితం కొంతమంది ఆడియెన్స్‌కు చూపించాం. చూసినవారంతా చాలా ఎంజాయ్ చేశారు. నేను బెంగళూరులో తెలుగుప్రజలు ఎక్కువగా నివాసం ఉండే చోటే ఉంటాను.. దాదాపు నా ఫ్రెండ్స్ ఎక్కువ మంది తెలుగువారే.. కల్చర్, ఆహారపు అలవాట్లు దాదాపు ఒకేలా ఉంటాయి.ఇక్కడి ప్రేక్షకులకు సినిమా అంటే చాలా ఇష్టం.. అది నాకు చాలా నచ్చుతుంది. అన్నపూర్ణ స్టూడియోస్ లెజెండరీ ప్రొడక్షన్ హౌస్.. వారితో అసోసియేట్ అవుతున్నామని శరత్‌గారు చెప్పినపుడు చాలా ఆనందంగా అన్పించింది. సుప్రియ గారు చాలా సపోర్ట్‌చేశారు.

# కళ్లజోడుతో మచ్చలు పడుతున్నాయా?



ఇష్టమున్నా లేకున్నా కొంతమందికి కళ్లద్దాలు వాడక తప్పదు. అయితే అదే పనిగా కళ్లజోడు పెట్టుకోవడం వల్ల కొంతమందికి ముక్కుమీద మచ్చలు పడుతుంటాయి. మరి వీటిని ఎలా తగ్గించుకోవాలి? తెలుసుకుందాం..

**కలబందతో...** అందరికీ ఎక్కువగా అందుబాటులో ఉండే



సహజమైన పదార్థాల్లో కలబంద కూడా ఒకటి. కళ్లద్దాల వల్ల ముక్కుమీద ఏర్పడే మచ్చలను తగ్గించడానికి కూడా ఇది బాగాఉపయోగపడుతుంది. కలబంద రసం లేదా అందులో ఉండే జిగురు లాంటి పదార్థాన్ని (జెల్) తీసుకుని మచ్చలు ఉన్న చోట అప్లై చేయాలి. ఇది సమస్య నుంచి తొందరగా ఉపశమనాన్ని ఇస్తుంది.

**కీరాదోసతో..** ఫేషియల్స్ వేసుకున్నప్పుడు కళ్లు విశ్రాంతి పొందడానికి, చల్లగా ఉండటానికి కళ్లపైన కీరాదోస ముక్కలు పెడతాం. అయితే ఇదే కీరా వల్ల ముక్కు, మీద ఏర్పడే మచ్చలు కూడా తగ్గుతాయి. ఎలాగంటే, కీరాదోస ముక్కతో మచ్చలు ఉన్న చోట రుద్దుకోవచ్చు లేదా కీరా రసానికి బంగాళాదుపం, టమాటా రసం కలిపి ఈ మిశ్రమాన్ని మచ్చలు ఉన్న చోట రాయాలి. బాగా ఆరనిచ్చి తర్వాత చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

**ఇవి కూడా...**

- నారింజ తొక్కల పొడి, పాలు, పెరుగు బంగాళాదుంప, టమాటా.. ఇలాంటి పదార్థాలను ఉపయోగించి మచ్చలు తగ్గించుకోవడానికి ప్రయత్నించవచ్చు.
- అలాగే సబ్బు, గోరు వెచ్చటినీరు ఉపయోగించి కళ్ళద్దాలను శుభ్రపరచాలి. లేదంటే కళ్లద్దాలపై ఏర్పడే బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రగా అయిపోవడం, కంటి చుట్టూ చర్మం నల్లగా మారిపోవడం, మచ్చలు ఏర్పడటం జరుగుతుంది.



- అలాగే రోజూ తగినన్ని నీళ్లుతాగుతుంటే రక్తప్రసరణ ఉంటుంది.
- కల్లద్దాలతో ఎక్కువగా అవసరం లేనప్పుడు వాటిని తీసేస్తూ ఉండాలి.



# ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి రక్త దానం..

**మూడు దశాబ్దాల కిందటే ఎండి చదివారామె. కానీ వైద్యాన్ని ఆదాయ మార్గంలా చూడలేదు. ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి రక్తం అందించడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారు విశాఖపట్నానికి చెందిన డా.ఎ.సుగంధి. ఆ లక్ష్యానికి కట్టుబడి ఇంత వరకూ వేలమందికి ప్రాణదానం చేశారామె. ఆ మహాయజ్ఞం అంత సులభంగా సాగలేదు అంటూ ఈ క్రమంలో ఎదురైన సవాళ్లను తెలుసుకుందాం..**



నేను ఎంబిబిఎస్ చదవా. మావారు శివప్రసాద్ ఉదరకోశ నిపుణులు. ఢిల్లీ ఎయిమ్స్‌లో చదివారు. ఇద్దరూ డాక్టర్లే కదాని ఇంట్లో పెద్దవాళ్లు విశాఖలో ఓ పెద్ద ఆసుపత్రి నిర్మించి ఇచ్చారు. కానీ మా లక్ష్యం సేవ. దానికి మా మామగారు ఎఎస్ రాజా మంచి మనసు కూడా తోడయ్యింది. ఆయనకు వ్యాపారవేత్తగా మంచి పేరుంది. ఈ నేపథ్యంలోనే విశాఖ ప్రజలకు మేలు చేయాలని కుటుంబం నుంచి ఒకరు పూర్తిగా ప్రజాసేవకే అంకితమవ్వాలని ఆయన కోరుకున్నారు. ఆ ఆశయం కోసం నేను ముందు కొచ్చాను. సమయానికి రక్తం అందక అప్పట్లో ఎంతోమంది మృతి చెందే వారు. అందుకే బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలనుకున్నా.

ఇందుకోసం ఆంధ్ర వైద్య కళాశాల నుంచి ఎండి పాథాలజీ చదివా. రక్తనిధి కేంద్రం నిర్వహణకు ఆ కోర్సు పెద్దగా ఉపయోగపడలేదు. అందుకే ఏడాది పాటు వెల్లూరులోని ఓ కేంద్రంలో శిక్షణ తీసుకున్నా. ఆ అనుభవంతో 1995లో ఎఎస్ రాజా స్వచ్ఛంద రక్త నిధి కేంద్రాన్ని ప్రారంభించాం. అప్పట్నుంచీ దాని నిర్వహణ నేనే చూసుకుంటున్నా.

**మొదటి రోజే నిరాశ....**

బ్లడ్ బ్యాంక్ ప్రారంభించాం సరే.. మరి దానికి రక్తదానం చేసేవాళ్లు ఉండాలిగా! కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులని అడిగితే ఆ రోజు ముందుకొచ్చింది 15 మంది మాత్రమే. అప్పట్లో రక్తదానంపై అనేక అపోహలు ఉండేవి. దీంతో దాతలు దొరికేవారు కాదు. మాకు రోటరీ, రెడ్‌క్రాస్, లయన్స్, ఎన్‌జీవోలు, ఇతర సంస్థలతో స్నేహ సంబంధాలు ఉన్నాయి కదా ఈ పని తేలిక అనుకున్నా. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. మూడు నెలలు గడిచాక. ఇక నడపలేం అనే స్థాయికి వచ్చేశా. 50 మందికి రక్త కావాల్సొస్తే.. రక్తం ఇచ్చేవారు పదిమందే ఉండేవారు. నా స్నేహితురాలి 1 ఏళ్ల పాప సమయానికి రక్తం అందక చనిపోయింది. ఆ సంఘటన నన్ను చాలా బాధపెట్టింది. మా దృష్టికి రానివి ఇంకెన్నో. అప్పటి నుంచి దీన్ని ఒక సవాలుగా తీసుకున్నా. రక్తదానం అవగాహన కోసం ప్రత్యేక బృందాలు నియమించా. పదేళ్లు నిర్విరామంగా పనిచేశా. కావాల్సిన వాళ్ల ఇళ్లల్లో పెళ్లిళ్లకూ వెళ్లలేని పరిస్థితి. అంతలా శ్రమించాల్సి వచ్చింది. మొదటి ఏడాది 7వేల యూనిట్లు మాత్రమే సేకరించాం. ఆ తర్వాత ఏడాది పది వేల యూనిట్లు 2011లో గరిష్ఠంగా 21 వేల యూనిట్లు.. ప్రస్తుతం ఏటా 15 వేల యూనిట్లు సేకరిస్తున్నాం.



**ఖర్చుకు వెనకాడలేదు....** ఈ బ్లడ్ బ్యాంకు నిర్వహణ కోసం ఎప్పుడూ వెనకాడలేదు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా రూ.కోట్ల విలువైన పరికరాలు కొనుగోలు చేశాం. ముఖ్యంగా కొవిడ్ సమయంలో టెస్టింగ్ పరికరాలను విదేశాల నుంచి తెప్పించాం. డెంగీ వస్తే రోజుల తరబడి ప్లేట్‌లెట్స్ కోసం క్యూలు కట్టేవారు. కొవిడ్‌లోనూ ఇదే పరిస్థితి. అందుకే ప్లాస్మా వేరు చేసే ఆధునిక పరికరాలూ కొనుగోలు చేశాం. రక్తం డోనర్ దగ్గర నుంచి సేకరించినప్పటి నుంచీ బ్లడ్ గ్రూపింగ్, టెస్టింగ్, నిల్వ వరకు అత్యున్నత ప్రమాణాలు పాటిస్తాం. ఓపెన్ హార్ట్, కాలేయం, ఇతర అవయవాల మార్పిడి శస్త్ర చికిత్సల్లో ఎక్కువమంది మా వద్ద నుంచే రక్తం తీసుకెళ్తారు. ఇప్పటివరకు 500 ఓపెన్‌హార్ట్ శస్త్రచికిత్సలకు రక్తం అందించాం.

**వినియోగం పెరిగినా...** గతంతో పోలిస్తే వినియోగం పది రెట్లు పెరిగింది. కానీ రక్తదానం చేసేవారు మాత్రం పెరగలేదు. గతంలో విద్యాలయాలు, పరిశ్రమలు, సంస్థలు ఏటా శిబిరాలు నిర్వహించి రక్తం అందించేవి. ఇప్పుడా పరిస్థితి లేదు. విద్యార్థులకు సమయం లేదు. పరీక్షలున్నాయి. ల్యాబ్ అంటూ దాటవేస్తున్నారు. ఇదే కొనసాగితే మళ్లీ రక్తం కొరత ఏర్పడే పరిస్థితులున్నాయి. దీనికి ప్రాంతీయ రక్త నిధి కేంద్రం ఏర్పాటు చక్కని పరిష్కారం. రీజనల్ బ్లడ్ బ్యాంకుని ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నాం. ❑

# పోషకాలు పడేస్తున్నారా ?

మట్టి పేరుకొని ఉంటుంది. నమలడానికి ఇబ్బంది..ఇలా రకరకాల కారణాలు చెప్పి కొన్ని రకాల పండ్లు, కూరగాయల తొక్క తీసేస్తుంటాం. దాని ద్వారా బోలెడు పోషకాలను వృథా చేస్తున్నామని తెలుసా?



**దుంపలు..** ఉడికించాక బంగాళదుంప, చిలగడ దుంపల పొట్టు తీసేస్తుంటాం. కానీ వాటిల్లో ఫైబర్, బి,సి విటమిన్లు, పొటాషియం, క్యాల్షియం, ఐరన్ మెండుగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునేవారికి రక్తహీనత ఉన్నవారికి ఇవి చాలా మంచిది. క్యారెట్‌పై మట్టి త్వరగా వదలదని పీల్ చేస్తుంటాం. నిజానికి లోపలి గుజ్జులో కంటే పొట్టులోనే రెట్టింపు పోషకాలుంటాయట. దీని నుంచి సి, బి3 విటమిన్లతోపాటు ఫైటో న్యూట్రియంట్లు అందుతాయి. బ్రష్‌తో శుభ్రం చేసి వాడుకుంటే మట్టివదలిపోతుంది. పోషకాలు పోతాయన్న భయం ఉండదు.

**యాపిల్...** ఏ రుచీ ఉండదు. ఈ కారణంతో యాపిల్‌పై పొట్టు తీసేస్తుంటారు చాలామంది. కానీ లోపలి గుజ్జులో కంటే దీని తొక్కలోనే విటమిన్లు ఫైబర్ ఎక్కువ మోతాదులో ఉంటాయి. ఈ గుణాలు రక్తనాళల్లో కొవ్వు పేరుకోకుండా కాపాడతాయి. దీనిలో ఉండే క్వెర్‌సెటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ మెదడు, ఊపిరితిత్తులు మెరుగ్గా పనిచేయడంలో సాయపడతాయి.

**కీర...** గట్టిగా ఉంటుంది. రుచిగా ఉండదన్న కారణాలతో కీర చెక్కు తీసేస్తుంటారు చాలామంది. కొందరికి మైనపు పూత వేస్తారన్న భయం ఉంటుంది. అలాంటప్పుడు మందపాటి వస్త్రం లేదా టిష్యూతో రుద్ది, ఆపై ముక్కలుగా కోసుకొని తినడం మేలు. ఈ చెక్కు ద్వారా గాయాలను త్వరగా మాన్చే విటమిన్ కె లభిస్తుంది. తల్లయ్యాక క్యాల్షియం తగ్గడం మనకు మామూలే. దీనిలోని పోషకాలు ఎముకల బలానికీ సాయపడతాయి.

**నారింజ...** నారింజ తొక్కలో బి విటమిన్‌తోపాటు క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉంటాయి. అందుకే సన్నగా తురిమి, స్వీట్లు, సలాడ్లలో చేర్చుకోండి. కొత్త రుచికి ఆరోగ్యం అదనం. ❑

## చెలి చిట్కా

పావు కప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑



# తప్పుల లెక్క ఎప్పటిదప్పుడే ..

దాంపత్య జీవితం సజావుగా సాగిపోవాలంటే.. ఆడవాళ్లు కొన్ని విషయాల్ని చూసిచూడనట్లు వదిలేయాలంటూ సలహాలు చాలానే అందుతాయి. ఎంత సర్దుకుపోయే మనస్తత్వం ఉన్నవారికైనా కొన్నిసార్లు కోపం కట్టలు తెంచుకుంటుంది. అప్పుడు ఒకేసారి చిట్టా మొత్తం చదివేస్తుంటారు. దాంతో మరిన్ని వాదనలకూ, అసంతృప్తులకూ ఆజ్యం పోసిన వారవుతారు. అలా కాకూడదంటే..



- రోజంతా ఆఫీసులో మగాళ్లకి సరిసమానంగా కష్టపడుతుంటారు కొందరు ఆడవాళ్లు. అదనంగా ఇంటి బాధ్యతలు మోస్తుంటారు. ఇంటా, బయటా సమన్వయం చేసుకుంటూ రోజులు గడుపు తున్న వారికి ఇంట్లో ఏ చిన్న పని అస్తవ్యస్తంగా జరిగినా చిర్రు బుర్రులాడుతుంటారు. ఉదాహరణకు తడితువాళ్లు, సాక్సులు, షూలు, వస్తువులు లాంటివి మగవారు ఎక్కడ పడితే అక్కడ పడేస్తుంటారు. ఓపికతో ఇవన్నీ సరిద్దినా.. ఏదో కోపంలో ఉన్న రోజు మాత్రం అరిచేస్తుంటారు. అలా కాకుండా వారికి ముందే అర్థమయ్యేట్టు చెబితే సరి. ముందంతా చెప్పకుండా గొడవల్లోనో, వాదన జరిగేటప్పుడో దీన్ని ప్రస్తావించడం వల్ల అవతలి వాళ్ల ఆత్మన్యూనతకు లోనవుతారని గుర్తుంచుకోండి.
- ఎంత కలిసిపోయినా అత్త, తోడికోడళ్లు, ఆడపడుచులు ఏదో మాట అంటూనే ఉంటారు. దాన్ని మొదటి నుంచి భరించి గొడవ రాగానే మీరూ మీ ఫిర్యాదులు మొదలు పెడతారు. మీ అమ్మ ఇలా, మీ అక్క ఇలా అంటూ, అవి భాగస్వామిని నొచ్చుకునేలా చేస్తాయి సమస్య ఉంటే పరిష్కరించుకోవడానికి అతడి సాయం తీసుకోండి. లేదంటే సర్దుకుపోవడానికి ప్రయత్నించండి. దీనివల్ల భవిష్యత్తులో ఏమైనా ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే అతడు మీ తరఫున మాట్లాడే అవకాశం ఉంటుంది.
- కోపం, పని ఒత్తిడి లాంటి భావోద్వేగాలను కొంతమంది ఆడవాళ్లు నియంత్రించుకోగలరు. మగాళ్లు అలా కాదు. ఆఫీసులో ఏదైనా జరిగితే ఇంట్లోవాళ్ల మీద ప్రతాపం చూపిస్తుంటారు. మొదట్లో అవన్నీ అర్థం చేసుకున్నా.. అన్ని సార్లు అది సాధ్యం కాదు. కోపం తగ్గాక వాళ్లచేసిన తప్పును చెబితే సరి.

ఇలా నచ్చని వాటిని ఎప్పటికప్పుడు చెప్పడం వల్ల మీ భావాలు ఎదుటివారికి అర్థమవుతాయి. చెప్పకుండా భరించి, ఒకేసారి తప్పుల చిట్టా విప్పడం వల్ల మీ బంధానికే ప్రమాదం వాటిల్లుతుందని మరచి పోకండి. ❑

# టొమాటో రింగ్స్

కావల్సినవి : .... టొమాటోలు- 5 (గుండ్రంగా కట్ చేసుకుని మధ్యలో గుజ్జు తీసేసి చక్రాల్లా చేసుకోవాలి), ఓట్స్ పౌడర్-అర కప్పు, శనగపిండి-1 కప్పు, బియ్యప్పిండి, కారం-1 టేబుల్ స్పూన్ చొప్పున, బేకింగ్ సోడా-పావు టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, నీళ్లు-సరిపడా, బ్రెడ్ పౌడర్-పావుకప్పు (అభిరుచిని బట్టి ), నూనె-డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ విధానమిలా...**

ముందుగా ఒక బౌల్ తీసుకుని.. అందులో శనగపిండి, ఓట్స్, పౌడర్, బియ్యప్పిండి, కారం, తగినంత ఉప్పు.. బేకింగ్ సోడా.. వేసుకుని బాగా కలిపి.. కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ పలచగా చేసుకోవాలి. అందులో టొమాటో ముక్కల్ని బాగా ముంచి.. బ్రెడ్ పౌడర్ పట్టించి, కాగుతున్న నూనెలో దొరగా వేయించుకోవాలి. ఇంకాస్త లావుగా కావాలంటే వెంటనే మళ్లీ ఓట్స్ మిశ్రమంలో ముంచి, బ్రెడ్ పౌడర్ పట్టించి వేయించు కోవచ్చు. వేడివేడిగా ఉన్నప్పుడే సర్వ్ చేసుకుంటే.. ఈ రింగ్స్ భలే రుచిగా ఉంటాయి. ❑




# భయపడితే ఎలా?

మనలో కొందరు చిన్న నిర్ణయం తీసుకోవడానికీ తడబడుతుంటారు. ఈ తీరే మంచిది కాదు. కఠిన పరిస్థితుల్లోనూ సానుకూల నిర్ణయాలు తసుకునే తత్వం అలవరచుకుంటేనే నిలదొక్కుకోవడం సాధ్యం అందుకు సాయపడే అంశాలను నిపుణులు సూచిస్తున్నారిలా..

**ఒత్తిడికి గురికావొద్దు..** కఠినమైన పరిస్థితుల్లో ఆతృత, ఆందోళన మామూలే. తొందరపడో, ఆలోచించకుండానో, ఒత్తిడితోనో నిర్ణయాలు తీసుకుంటే వాటి పర్యవసానాలు మరిన్ని సమస్యలను తెచ్చిపెడతాయి. వీటన్నిటికీ అతీతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకుని కష్టనష్టాలను బేరీజు వేసుకుని మీ అభిప్రాయాం చెప్పండి.

**సమయం తీసుకోండి...** ఇష్టమైనా, కష్టమైనా నిర్ణయం చెప్పడానికి ముందు సమయం తీసుకోండి. దీర్ఘకాలిక లాభనష్టాలను ఆలోచించండి. ప్రస్తుతాన్ని చూసి భయపడి మంచి అవకాశాలను వదులుకోవద్దు.

**లక్ష్యాలు, విలువలు..** కొన్ని నిర్ణయాలు మన లక్ష్యాల్ని, విలువల్ని దెబ్బతీసేలా ఉంటాయి. అలాంటి వాటికి వీలైనంత మరకు నో చెప్పడానికి ప్రయత్నించండి. ఒత్తిడితోనో, ఎవరో చెప్పారనో మీరు వేసే ఒక్క అడుగు, మీ వ్యక్తిగత, వృత్తి జీవితాల్ని తారుమారు చేస్తుందని మరచిపోవద్దు. ❑




# త్యాగజీవనమే అమృతయోగం

లోకంలో సంతృప్తిగా జీవించాలంటే మనం సుఖంగా, సౌఖ్యంగా ఉంటే సరిపోదు. నలుగురికీ సాయం చేయాలి. త్యాగబుద్ధితోనే అమృతసిద్ధి కలుగుతుంది. సత్యానికి హరిశ్చంద్రుడు, ధర్మానికి ధర్మరాజు, తపోబలానికి మహర్షి విశ్వామిత్రుడు, దానానికి కర్ణుడు ప్రతీకలు. త్యాగజీవుల కోసం అమృతయోగం ఎదురు చూస్తుంటుంది. అది సిద్ధిస్తే భూలోకం స్వర్గమవుతుంది. శివుడు విషం తాను సేవించి దేవతలకు అమృతమిచ్చాడు. బలిచక్రవర్తి వామనమూర్తికి సర్వస్వం దానం చేశాడు. శిబి తన మాంసాన్ని డేగకు సమర్పించి పావురాన్ని రక్షించాడు. దేవ, దానవ, మానవ గణాలకు వాళ్లు ఆదర్శ ప్రాయులు, అమృత మూర్తులు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ దేని మీదా అనురక్తి, అయిష్టత లేకుండా తామరాకు మీద నీటి బిందువులా జీవించడమే జీవన్ముక్తి. అదే జీవిత పరమార్థం. నిష్కామకర్మ మార్గమే గమ్యానికి గమకం. భోగ జీవితం నుంచి యోగ జీవితం వైపు దృష్టి సారించమని రుగ్వేదంలోని ప్రథమ మండలం 164వది. అయిన 'సుపర్ణ సూక్తం' సూచిస్తోంది. సృష్టి రహస్యాలు అందులో ఉన్నాయి. సుపర్ణుడంటే గరుత్మంతుడు. సూక్తం అంటే మంచి మాట. శబ్దం నుంచి వాక్కు, వాక్కు ద్వారా కాంతి వచ్చాయన్నారు పెద్దలు. కాంతి జ్ఞానానికి సంకేతం కదా. ❑



ఆధ్యాత్మికం

# కూరలో ఉప్పెక్కువైందా?




టైం అయిపోతోందనే కంగారు వల్లో లేక మతిమరుపు వల్లో కొందరు కూరల్లో ఉప్పు ఎక్కువగా వేసేస్తూ ఉంటారు. సాధారణంగా కూరలో ఉప్పు తక్కువైతే వేసుకోవచ్చు. కానీ ఎక్కువైన ఉప్పుని తగ్గించడం ఎలాగో మీకు తెలుసా? అదెలాగో చూద్దాం రండి..

- కూరలో ఉప్పు ఎక్కువైనప్పుడు దానికి కొద్దిగా కొబ్బరిపాలు జత చేయాలి. ఇలా చేయడం వల్ల కూరలో ఉప్పదనం తగ్గి రుచిగా ఉంటుంది.
- ఒక బంగాళాదుంప తీసుకుని ఒవెన్‌ల 5 నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. తర్వాత తొక్క తీసేసి, నాలుగు ముక్కలుగా కోసికూరలో వేయాలి. 4 నుంచి 5 నిమిషాల పాటు వాటిని అందులో ఉంచడం వల్ల ఎక్కువైన ఉప్పుని ఇవి గ్రహించేస్తాయి.
- ఒకవేళ ఒవెన్ లేకపోతే పచ్చి బంగాళదుపనే తొక్క చెక్కేసి, నాలుగు ముక్కలుగా కోసి కూరలో వేయాలి. వీటిని దాదాపు 10 నిమిషాల పాటు అందులో ఉడకనిస్తే సరి. అయితే వడ్డించే ముందు మాత్రం వీటిని కూరలోంచి బయటకు తీసేయడం మరచిపోవద్దు.





- 2 లేదా 3 చెంచా పెరుగు కూరలో కలపడం వల్ల ఉప్పు తగ్గడమే కాదు.. రుచి కూడా పెరుగుతుంది.
- పెరుగు వేయడం ఇష్టం లేనివారు దానికి బదులుగా కొద్దిగా మీగడని కూడా ఉపయోగించవచ్చు.
- మీరు వండుతున్న కూరలో ఉల్లిపాయ, టొమాటో.. రెండూకలిపి ముద్దగా చేసి ఆ కూరకు జత చేయచ్చు. ఇలా చేయడం వల్ల కూరలో ఉన్న ఉప్పు తగ్గడమే కాకుండా రుచికరంగా ఉంటుంది. అలాగే గ్రేవీ కూడా ఎక్కువగా వస్తుంది. ❑



# ఉప్పల్ మ్యాచ్‌ల రీషెడ్యూలుకు బిసిసిఐ తిరస్కృతి

**హైదరాబాద్:** ఉప్పల్ వేదికగా ఐదురోజుల్లో మూడు వన్డే వరల్డ్‌క్యాప్‌మ్యాచ్‌లనిర్వహణ కష్టం అని మార్చాలని కోరిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు బిసిసిఐ వీలు కాదని స్పష్టంచేసింది. అక్టోబరు ఆరున పాకిస్థాన్‌నెదర్లాండ్స్, అక్టోబరు తొమ్మిదిన న్యూజిలాండ్ నెదర్లాండ్స్, అక్టోబరు పదిన పాకిస్థాన్ శ్రీలంక జట్లమధ్య మ్యాచ్‌లు ఉప్పల్ వేదికగా జరుగనున్నాయి. దీనితో వరుస రోజుల్లో మ్యాచ్‌లు నిర్వహించాలంటే సెక్యూరిటీ సమస్యలు వస్తాయని హైదరాబాద్ పోలీసులు హెచ్‌సిఎకు తెలపడంతో అదే బిసిసిఐకి పంపించింది. అయితే హెచ్‌సిఎ విజ్ఞప్తిని బిసిసిఐ తిరస్కరించింది. ఎట్టిపరిస్థితుల్లోను వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లు షెడ్యూలు మార్చే ప్రసక్తిలేదని వివరించింది. మెగా టోర్నీ ఆరంభానికి సమయం దగ్గరపడుతున్న ప్రస్తుతపరిస్థితుల్లో షెడ్యూలు మార్చడం కుదరదని తేల్చిచెప్పింది. ఎలాంటి మార్పులుచేయలేమని బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లా తెలిపారు. నిజానికిముందు షెడ్యూలును మార్చాలని పలు రాష్ట్రాలుకోరాయి. తొమ్మిది మ్యాచ్‌ల షెడ్యూలును మార్చి కొత్త షెడ్యూలును ఐసిసి విడుదలచేసింది. మళ్లీ హెచ్‌సిఎ షెడ్యూలు మార్పుకోరడంతో వీలుకాదని బిసిసిఐ వెల్లడించింది. దీనితో హెచ్‌సిఎకు ఇపుడు మ్యాచ్‌ల నిర్వహణ కష్టతరంగా భావిస్తోంది. హెచ్‌సిఎ అధికారులు భద్రతా ఏర్పాట్లపై దృష్టిపెట్టారు. నగరపోలీసు కమిషనర్‌తోమాట్లాడారు. భద్రత పరంగా కమిషనర్ హామీ ఇచ్చినట్లు హెచ్‌సిఎ వర్గాలుతెలిపాయి.

## ఆ ఇద్దరినీ అలా ఎలా ఎంపిక చేస్తారు?

### రాహుల్, అయ్యర్ల ఎంపికపై మదన్‌లాల్ చురకలు



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ టోర్నీకోసం పూర్తిగా ఫిట్‌నెస్‌లేని ఆటగాళ్లను ఎంపికచేయడంపై మాజీ ప్రపంచకప్ హీరోమదన్‌లాల్ మండిపడ్డాడు. ఈ ప్లేయర్ల ఫిట్‌నెస్‌పూఇ పూర్తి అవగాహన లేకుండా వాళ్లను టీమ్‌లోకి ఎలా తీసుకున్నారని ఈ ఎంపిక ఎంతమాత్రం సరైనది కాదని నిలదీశాడు. ఆసియాకప్ వంటి టోర్నీలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ఏంటన్నాడు. అసలు రాహుల్‌కు ఏమైందో అయినాఅగార్కర్‌ప్రకటించి ఉండాల్సిందన్నాడు. కెఎల్‌రాహుల్ ఫిట్‌గా ఉన్నాడా లేదా అని సెలక్టర్లు, మేనేజ్‌మెంట్ కచ్చితంగాచెప్పలేనిస్థితి ఉందన్నాడు. నెట్స్‌లో బ్యాటింగ్ చేయడానికి, గ్రౌండ్‌లోకి దిగి ఆడటానికి చాలా తేడా ఉందన్నాడు. కనీసం మ్యాచ్‌ఫిట్‌నెస్‌ప్రూవ్‌చేసుకున్న తర్వాత వాళ్లను టీమ్‌కు సెలక్ట్‌చేయాల్సింది అని మదన్‌లాల్ అన్నాడు. శ్రేయస్ అయ్యర్‌ణు కూడా తీసుకున్నారని, ఆతడి ఫిట్‌నెస్‌గురించి కూడా కచ్చితంగా ఏమీ తెలియదని అన్నాడు. వాళ్లిద్దరూ కూడా ఎలాంటి పోటీ క్రికెట్ ఆడలేదు. అలాంటి వాళ్లను ఎలా తీసుకుంటారని మదన్‌లాల్ ప్రశ్నలతో సెలక్షన్‌టీమ్‌ను ఏకిపారేశాడు.

## గిల్‌పేరును మిస్‌చేసిన స్టార్‌స్పోర్ట్స్

### క్రీడాఛానల్‌పై ఫ్యాన్స్ ఫైర్



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ జట్టులో గిల్‌పేరులేకుండా అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్‌స్పోర్ట్స్ జట్టును ప్రసారంచేయడంపై ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. 17 మందితో ఆసియా కప్‌టోర్నీకి బిసిసిఐ జట్టునుప్రకటించిన సంగతి తెలిసిందే. పాల్గొనబోయే జట్టు ఇదే అంటూ తొలుత ఛానల్ విడుదలచేసిన జాబితాలో టీమిండియా యువ బ్యాటర్‌శుభ్‌మన్‌గిల్ పేరు కనిపించలేదు.

దీనితో ఫ్యాన్స్ అంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆసియా కప్‌లో చోటులేకపోతే వన్డే వరల్డ్‌కప్‌కు సైతం గిల్ లేనట్లేనా అలాంటప్పుడు ఏసియన్‌గేమ్స్‌కోసంఎ ంపికచేసిన జట్టులోనైనా చోటు ఇవ్వాలి కదా అని ప్రశ్నలు లేవనెత్తారు. అభిమానులంతా షాక్‌లో ఉండగానే చీఫ్‌సెలక్టర్ అజిత్ అగార్కర్‌మాత్రం శుభ్‌మన్‌గిల్‌జట్టులో ఉన్నాడనిప్రకటించాడు. టీమిండియా ప్రధాన ఓపెనర్ గిల్ అని అగార్కర్ స్పష్టంచేసాడు. రోహిత్‌శర్మతో కలిసి ఓపెనింగ్‌చేస్తాడని వెల్లడించాడు. దీనితో ఫ్యాన్స్‌లో నెలకొన్న అయోమయానికి తెరపడింది. ఇక స్టార్‌స్పోర్ట్స్‌పై నెట్టింట మీమ్స్ పేలాయి. శుభ్‌మన్‌గిల్‌పేరుప్రకటించకపోవడంమళ్లీ ఎందుకు ఎంపికచేసారన్న విషయమై నెట్టింట కుప్పలు తెప్పలుగా మీమ్స్ పేల్చారు.

## బెన్‌స్టోక్స్‌ను వదిలేస్తున్న సీఎస్కే



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2024 సీజన్ కోసం చెన్నై సూపర్‌కింగ్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. మినివేలంలో 16.25 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేసిన ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌ను వదులుకునేందుకు సిఎస్కే సిద్ధం అయింది. కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడిన స్టోక్స్ ఘోరంగా విఫలం అయ్యాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో 15పరుగులే చేసాడు. బౌలింగ్‌లోనూ ఒకే ఒక్క ఓవర్ బౌలింగ్‌వేసాడు. తర్వాత గాయంతో జట్టుకు దూరం కాగా ఆతనిస్థానంలో బరిలోకి దిగిన అజింక్యారహానే అద్భుతప్రదర్శన చేసాడు. దాంతోస్టోక్స్‌కు మళ్లీ ఛాన్స్‌రాలేదు. గాయం కారణంగా ఆతడు చాలారోజులుగా బ్యాటింగ్‌కు మాత్రమేపరిమితం అయ్యాడు. ఆల్‌రౌండర్‌గా జట్టుకు కీలకసేవలందించడంతోపాటు ధోనీ అనంతరం జట్టును నడిపించగలడనే నమ్మకంతోసిఎస్కే కోట్లు కుమ్మరించింది. ఆతడు మాత్రం దారుణంగా విఫలం అయ్యాడు. వన్డే ప్రపంచకప్‌కోసం తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్న బెన్‌స్టోక్స్ వచ్చే ఏడాది భారత్‌పర్యటించే ఇంగ్లండ్‌జట్టులోకూడా ఉంటుంది. ఆతర్వాత మూడు టెస్ట్‌ల సిరీస్ ఉండటంతో ఐపిఎల్ 2024కు దూరంగా ఉండాలని స్టోక్స్‌కూడా నిర్ణయించుకున్నాడని సమాచారం. అయితే ఆతడి స్థానంలో ప్యాట్‌కమిన్స్‌ను తీసుకునేందుకు వ్యూహాలువేస్తోంది. తీరికలేని షెడ్యూలుకారణంగా ఆతడు గత ఏడాది ఐపిఎల్ ఆడలేదు. గతంలో కెకెఆర్‌కు ఆడిన ఆతడు అసాధారణ బౌలింగ్, బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు.



## ముగ్గురు లెఫ్టాండర్లన్నది చెత్త ఆలోచన!

### రవిశాస్త్రికి గౌతమ్ గంభీర్ కౌంటర్

**న్యూఢిల్లీ:** మెగా టోర్నీల్లో భారత్ తుదిజట్టులోముగ్గురు లెఫ్టాండర్లు ఉండాలన్న ఆలోచనను టీమిండియా మాజీ ఓపెనర్ గౌతం గంభీర్ కొట్టిపారేసాడు. ఇంతకంటే చెత్తసలహా మరోటి లేదంటూ ఘాటు వ్యాఖ్యలుచేసాడు. భ్యాటర్‌ది ఏడమచేతి వాటమా, కుడిచేతి వాటమా అన్న తీరుతో సంబంధంలేదని, మంచి ఫామ్‌లో ఉన్న వారినే ఎంపికచేస్తే బాగుంటుందని సూచించాడు. టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి జట్టుకూర్పు గురించి తమ అభిప్రాయాలు పంచుకున్నాడు. తుదిజట్టులోకనీసం ముగ్గురు లెఫ్టాండర్లు ఉంటే బావుంటుందన్నాడు.గత ఎనిమిది నెలలుగా ఇషాన్ ఆటతీరు గమనించండి బ్యాటింగ్‌తోఓపాటు ఆతడు వికెట్‌కీపింగ్‌కూడా చేస్తున్నాడని చెప్పాడు. ఆతడితోపాటు మరో ఇద్దరు జడ్డాను కూడా కలిపితే టాప్-7లో మొత్తం ముగ్గురు ఎడమచేతి వాటం బ్యాటర్లు అవుతారన్నాడు. జట్టుకు ఇది ఎంతో ఉపయోగమని అన్నాడు. అయితే రవిశాస్త్రి ఐడియాపై గంభీర్ స్పందించాడు. ఆటగాడు లెఫ్టాండరా, రైట్ హ్యాండరా అన్నది పనిలేదని జట్టులోముగ్గురు ఎడమచేతివాటం బ్యాటర్లు ఉండాలన్నది చెత్త ఆలోచన అన్నాడు.ప్లేయర్లు ఫామ్ లో ఉన్నారా లేదా అన్నదే ముఖ్యమని అంతేకానీ సరిగ్గా ఆడకపోయినాసరే లెఫ్టాండర్లకు చోటివ్వాలి కాబట్టి సెలక్ట్‌చేయాలనడం తప్పు అన్నాడు. దీనితో రవిశాస్త్రికి దిమ్మతిరిగేలా గంభీర్ కౌంటర్ ఇచ్చినట్లయింది.

## ప్రపంచనంబర్‌వన్‌తో ప్రజ్ఞానంద ఢీ



**బాకు(అజర్‌బైజాన్):** ప్రపంచ చెస్‌టోర్నీ ఓపెన్ విభాగంలో 18 ఏళ్ల పిన్నవయస్కుడు ప్రజ్ఞానంద ఫైనల్‌కు చేరుకున్నాడు. ప్రపంచ నంబర్3నిఓడించి ఫైనల్‌పోరులో ప్రపంచ నంబర్‌వన్‌గా ఉన్న మాగ్నస్ కార్ల్‌సన్‌మధ్య పోటీ జరుగుతోంది. అంతకుముందు ప్రపంచ మూడోర్యాంకర్ ఫాబియానో కరువానాతో జరిగిన సెమీఫైనల్‌లో ప్రజ్ఞానంద 3.5-2.5తో విజయం సాధించాడు. దీనితో ఫైనల్‌చేరి వచ్చే ఏడాదిజరిగే క్యాండిడేట్ టోర్నీకి అధికారికంగా అర్హత సాధించాడు. ఇక భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌తర్వాతప్రపంచకప్‌టోర్నీలో ఫైనల్‌చేరిన రెండో భారతీయ ప్లేయర్‌గా 18 ఏళ్లప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. క్యాండిడేట్‌టోర్నీలో చోటు దక్కించుకున్న బాబి ఫిషర్, కార్ల్‌సన్‌తర్వాత మూడో పిన్న వయసు ఆటగాడిగా నిలిచాడు. అంతేకాకుండా 2005లో ప్రపంచకప్‌లో నాకౌట్‌ఫార్మాట్‌ప్రవేశపెట్టిన తర్వాత ఫైనల్‌చేరిన భారత తొలిఆటగాడు ఆతడే. అంతకుముందు లీగ్‌కమ్ నాకౌట్ పద్ధతిలో జరిగిన ప్రపంచకప్‌లో ఆనంద్ 2000, 2002లో టైటిల్‌నెగ్గాడు. ప్రజ్ఞానంద ఫైనల్‌చేరి ఇపుడు చెస్ క్రీడాభిమానులకు ఉత్సాహం రేకెత్తించాడు. చెస్‌ఛాంపియన్ ఆనంద్‌విశ్వనాథన్‌కూడా ప్రజ్ఞానంద ప్రతిభను కొనియాడాడు.

## జిఎస్‌టిపై కస్టమర్లకు లాటరీ.. రూ.కోటి ప్రైజ్ మనీ

వాణిజ్యం




**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** వస్తు, సేవల పన్ను ఎగవేతను నిరోధించేందుకు కేంద్రం వ్యాపారులకు పలు నిబంధనలను అమలు చేస్తోంది. ఈ ప్రక్రియలో ఇప్పుడు కస్టమర్లను కూడా భాగస్వాములను చేస్తోంది. త్వరలోనే 'మేరా బిల్ మేరా అధికార్' పేరుతో సరికొత్త ఇన్‌వాయిస్ ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించనుంది. ఈ రివార్డు స్కీమ్‌తో కస్టమర్లు రూ.10వేల నుంచి రూ.కోటి వరకు నగదు బహుమతి పొందొచ్చు. కస్టమర్లు తాము కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు విక్రయ దారుల నుంచి బిల్లు అడిగేలా వారిని ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త పథకాన్ని ప్రవేశపెడుతోంది. సెప్టెంబరు 1 నుంచి మూడు రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ స్కీమ్‌ను ప్రారంభించనున్నట్లు కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సిబిఐసి) మంగళవారం వెల్లడిం చింది. కస్టమర్లు తాము కొనుగోలు చేసిన వస్తువుల జిఎస్‌టి ఇన్‌వాయిస్‌లను చూపించి రివార్డులు గెలుచుకోవచ్చని తెలిపింది. ఇందుకోసం 'మేరా బిల్ మేరా అధికార్' పేరుతో మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. కస్టమర్లు తాము కొనుగోలుచేసిన వస్తువులకు సంబంధించిన ఇన్‌వాయిస్‌లను ఇందులో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఇన్ వాయిస్‌లపై విక్రేతల జిఎస్‌టిఐఎన్ నంబరు, ఇన్‌వాయిస్ నంబరు, చెల్లించిన మొత్తం, టాక్స్ అమౌంట్ కచ్చితంగా ఉండాలి. కేవలం జిఎస్‌టి నమోదిత సప్లయర్లు విక్రయించిన వస్తువులు, సేవలకు సంబంధించినబిల్లులకు మాత్రమే ఈరివార్డు వర్తిస్తుంది. ఈ స్కీమ్ కింద నెలా వారీ, లేదా మూడు నెలలకోసారి లక్కీడ్రా తీసి విక్రేత లను ప్రకటిస్తారు. డ్రాలో గెలిచిన వారు రూ.10వేల నుంచి రూ.కోటి వరకు నగదు బహుమతి గెలుచుకునే అవకాశముంటుంద ని సిబిఐసి ఎక్స్(ట్విట్టర్)లో వెల్లడించింది. కనీసం రూ. 200 అంతకంటే ఎక్కువ మొత్తం వెచ్చించిన ఇన్ వాయిస్‌లను లక్కీ డ్రాకు పరిగణిస్తారు. ఒక కస్టమర్ నెలకు గరిష్టంగా 25 ఇన్‌వాయిస్ లను అప్‌లోడ్ చేసుకునే వీలుంటుంది. ఈ మొబైల్ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ వెర్షన్ల లో అందుబాటులో ఉండనుంది. సెప్టెంబర్ 1న అస్సోం, గుజరాత్, హర్యానా, పుదుచ్చేరీ, దమన్ దయ్యూ, దాద్రా నగర్ హావేలీ ప్రాంతాల్లో ఈ స్కీమ్‌ను ప్రారంభించనున్నారు. త్వరలోనే దేశవ్యాప్తంగా దీన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. వినియోగదారులు తాము కొన్ని వస్తువులకు విక్రేతల నుంచి వాస్తవమైన ఇన్‌వాయిస్‌లను అడిగే విధంగా వారిని ప్రోత్సహించేలా ఈ రివార్డు స్కీమ్‌ను తీసుకొస్తున్నట్లు అధికారులు తెలిపారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.